Pubilshed from Kadapa
PRGI NO : APTEL/25/A1220

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




కడప KADAPA | సంపుటి : 02 | సంచిక : 281 | గురువారం | ఆగస్టు 27, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ
Vol.No : 02 | Issue No : 281 | Thursday | 27 AUGUST 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-
Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## అన్నవరం కల్యాణకట్టలో
# 'కృత్రిమ' లూటీ

- దేవుడికి రూ. 40 టికెట్
- అదనంగా వందిస్తేనే గుండు!
- కాగితాలకే పరిమితమైన సిబ్బంది సంఖ్య
- డ్యూటీలో కొద్దిమందే ఉండటం వెనుక అంతరార్థం ఏంటి?



ప్రజాభూమి ప్రతినిధి, కాకినాడ : ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో భక్తుల ఇబ్బందులు నానాటికీ హెచ్చుమీరుతున్నాయి. స్వామివారి దర్శనార్థం కొండపైకి వచ్చే భక్తులు తమ మొక్కుబడులు చెల్లించుకునే క్రమంలో ఎదురవుతున్న అవినీతి పర్వంపై సర్వత్రా నిరసనలు వ్యక్తమవు తున్నాయి. ముఖ్యంగా సత్య దేవుని సన్నిధిలో తలనీలాలు సమర్పించుకునే కేశఖండన శాల (కల్యాణకట్ట) అక్రమాలకు, బలవంతపు వసూళ్లకు నిలయంగా మారిందనే ఆరోపణలు వెల్లువెత్తుతు న్నాయి.

**రూ. 100 ఇస్తేనే మర్యాద.. లేదంటే ఇష్టం వచ్చినట్టు! :** దేవస్థానశీ నిబంధనల ప్రకారం భక్తులు తలనీలాలు సమర్పించుకోవడానికి ముందుగా కౌంటర్ వద్ద రూ. 40 చెల్లించి అధికారికంగా దేవస్థానానికి చెల్లించి టికెట్ కొనుగోలు చేసి కళ్యాణ కట్ట లోకి వెళ్ళాలి.కానీ ఈ టికెట్ కేవలం లోపలికి ప్రవేశించడానికే పరిమితమవుతోంది. టికెట్ పట్టుకుని కేశఖండన శాలలోకి వెళ్లిన భక్తులకు అక్కడి నాయి బ్రాహ్మణుల నుండి విచిత్రమైన డిమాండ్లు ఎదురవుతున్నాయని భక్తుల నుండి ఆరోపణలు ఉన్నాయి. చేతిలో బ్లేడు పట్టిన సిబ్బంది, భక్తుల నుండి అదనంగా వంద రూపాయలు (రూ. 100) డిమాండ్ చేస్తున్నారని అడిగినంత ఇస్తేనే గుండు సరిగ్గా గీస్తున్నారని, లేనిపక్షంలో అరకొరగా, తమకు ఇష్టం వచ్చినట్లు గీసి భక్తులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని డబ్బులు ఇవ్వని వారి పట్ల అత్యంత దురుసుగా ప్రవర్తిస్తూ, పవిత్రమైన క్షేత్రంలో కనీస మర్యాద లేకుండా మాట్లాడుతున్నారని భక్తులు వాపోతున్నారు.

2 లో




## ఇస్లామాబాద్ ఆసుపత్రిలో 15 మంది నవజాత శిశువులు
# మృతి

### ఘోర అగ్నిప్రమాదం

ఇస్లామాబాద్: పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లోని ప్రభుత్వ ఆధ్వర్యంలోని పాకిస్థాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (పిమ్స్) ఆసుపత్రిలో బుధవారం ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో కనీసం 15 మంది నవజాత శిశువులు మృతి చెందినట్లు స్థానిక మీడియా నివేదించింది. ఆసుపత్రిలోని గైనకాలజీ వార్డులో ఉన్న నవజాత శిశువుల విభాగంలో మంటలు చెలరేగినట్లు సమాచారం. ప్రమాదం జరిగిన సమయంలో ఆ విభాగంలో మొత్తం 16 మంది శిశువులు ఉన్నారు. వారిలో ఒకరిని మాత్రమే సురక్షితంగా రక్షించగలిగినట్లు నివేదికలు వెల్లడించాయి. ప్రాథమిక సమాచారం ప్రకారం, ఎయిర్ కండిషనింగ్ వ్యవస్థలో తలెత్తిన లోపం కారణంగా మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. అయితే ప్రమాదానికి అసలు కారణం

వివరాలు 2లో..



## జనవరి 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా
# సంజీవని

### కుప్పం, చిత్తూరు ఫలితాలతో పక్కాగా కార్యాచరణ

- ఏఐ ఆధారిత ఆరోగ్య సేవలకు అత్యధిక ప్రాధాన్యం
- వైద్యారోగ్యం, సంజీవని ప్రాజెక్టులపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: వైద్యారోగ్య సేవలు మరింత మెరుగ్గా అందించేందుకు చేపట్టిన 'సంజీవని ప్రాజెక్టు'ను జనవరి 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. డిజిటల్ హెల్త్ రికార్డులతో సంజీవని ప్రాజెక్టు పూర్తి స్థాయిలో అమలైతే వైద్య సేవల్లో అనూహ్య మార్పులు సాధించవచ్చున్నారు. వైద్య సేవల్లో ఏపీని ఇతర రాష్ట్రాలు అనుసరించేలా 'సంజీవని ప్రాజెక్టు'ను విజయవంతం చేయాలని సీఎం సూచించారు. క్యాంపు కార్యాలయంలో బుధవారం 'సంజీవని ప్రాజెక్ట్'పై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్షించారు. కుప్పం నియోజకవర్గం, చిత్తూరు జిల్లాల్లో ఇప్పటికే సంజీవని ప్రాజెక్ట్ అమలుతో ఉత్తమ ఫలితాలు వస్తున్నాయని, వీటిని రాష్ట్రమంతటా అమలు చేసేలా చూడాలన్నారు.

2 — పేజీలో..



## ఏడుగురు మత్స్యకారులు
# క్షేమం

- పశ్చిమ బెంగాల్‌లో ఏడుగురూ సురక్షితంగా ఉన్నట్లు నిర్ధారణ
- బోటు ఎలా తప్పిపోయింది? ఏ మార్గంలో వెళ్లింది? అన్ని కోణాల్లో పరిశీలన
- మత్స్యకారులు క్షేమంగా ఉన్నారన్న శుభవార్తతో కుటుంబాల్లో ఊరట
- మత్స్యకారుల భద్రతకు ముఖ్యమంత్రి చంద్రబాబు అత్యంత ప్రాధాన్యత
- మత్స్యకారుల కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది : మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఓడలరేవు నుంచి సముద్రంలో చేపల వేటకు వెళ్లి ఆచూకీ లేకుండా పోయిన ఏడుగురు మత్స్యకారులు పశ్చిమ బెంగాల్‌లో సురక్షితంగా ఉన్నట్లు నిర్ధారణ కావడం పట్ల వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హర్షం వ్యక్తం చేశారు.

- మిగతా 2లో..

## ఆధ్యాత్మిక పిఠాపురానికి
# అభివృద్ధి వెలుగులు

- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవతో రూ.30.66 కోట్లు నిధులు కేటాయింపు
- 24 దేవాలయాల పునరుద్ధరణకు రూ.17.06 కోట్లు
- టీటీడీ కల్యాణ మండపానికి రూ.2 కోట్లు
- 48 భజన మందిరాలకు రూ.11.60 కోట్లు
- లక్షలాది భక్తులకు మెరుగైన వసతులు కల్పించేలా అభివృద్ధి పనులు





ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : "ఆధ్యాత్మికత కొలువైన క్షేత్రంలో అభివృద్ధి ఉండాలి.. చరిత్ర ఉన్న చోట పరిరక్షణ ఉండాలి.. సంస్కృతి ఉన్న చోట అది మరింత శోభిల్లాలి" అనేది ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృఢ సంకల్పం. పిఠాపురం నియోజకవర్గ చారిత్రక, ఆధ్యాత్మిక వారసత్వాన్ని కాపాడుతూ, ఆ వైభవాన్ని భవిష్యత్ తరాలకు మరింత ఘనంగా అందించాలనే ఆయన కార్యాచరణ ఇప్పుడు క్షేత్రస్థాయిలో రూపుదాలుస్తోంది. పవన్ కళ్యాణ్ స్వయంగా ప్రత్యేక చొరవ తీసుకొని, నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధి , భజన మందిరాల నిర్మాణం, కళ్యాణ మండపాల ఏర్పాటు కోసం ఏకంగా రూ. 30.66 కోట్ల నిధులను మంజూరు చేయించారు. ఆయన నిరంతర పర్యవేక్షణలో ఈ అభివృద్ధి పనులు ప్రస్తుతం నియోజకవర్గవ్యాప్తంగా శరవేగంగా జరుగుతున్నాయి.

2 లో

## ఆధునిక హంగులతో మోడల్
# రైతు బజార్ ఏర్పాటులి

- నేడే మోడల్ రైతు బజార్ నిర్మాణ పనులకు మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన
- రూ.18 కోట్లతో 5.90 ఎకరాల్లో రిటైల్‌డహోల్ సేల్ వెజిటబుల్ మార్కెట్ నిర్మాణం



ప్రజాభూమి ప్రతినిధి,మంగళగిరి: విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో మంగళగిరి నియోజకవర్గ రూపురేఖలు శరవేగంగా మారుతున్నాయి. పారిశ్రామిక పురోగతికి, మౌలిక వసతుల కల్పనకు ఈ ప్రాంతం కేరాఫ్ అడ్రస్ గా మారుతోంది.

ప్రజాదరణతో పాటు పరిపాలనా దక్షత తోడవడంతో మంగళగిరి నియోజకవర్గం సంక్షేమం, అభివృద్ధిలో దూసుకుపోతోంది. ఇప్పటికే మంగళగిరి నియోజకవర్గంలో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో మంగళగిరి ప్రజలు, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మంగళగిరి పట్టణంలోని నిడమర్రు రైల్వే గేట్ వద్ద మోడల్ రైతు బజార్ నిర్మాణానికి మంత్రి నారా లోకేష్ శ్రీకారం చుట్టారు. ఆధునిక హంగులతో చేపట్టే రిటైల్ అండ్ హోల్ సేల్ వెజిటబుల్ మార్కెట్ నిర్మాణ పనులకు గురువారం మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేయనున్నారు.

వివరాలు 2లో..

## ప్రపంచస్థాయి రాజధానిగా అమరావతి నిర్మాణమే సీఎం
# చంద్రబాబు లక్ష్యం

- అసెంబ్లీ భవన రూపకల్పనపై నార్మన్ ఫోస్టర్ అండ్ పార్ట్‌నర్స్‌తో కీలక చర్చలు
- మంత్రి నాదెండ్ల మనోహర్



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: ప్రపంచంలోనే అద్భుతమైన రాజధానిగా అమరావతిని నిర్మించాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని మంత్రి మనోహర్ తెలిపారు. ఈ లక్ష్యానికి అనుగు ణంగా రాజధానిలోని శాసనసభ భవనాన్ని, అత్యున్నత ప్రమాణాలతో, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్మించేందుకు రూపకల్పనపై కీలక చర్చలు జరిపినట్లు వెల్లడించారు.అంతర్జాతీయ ఆర్కిటెక్చర్ సంస్థ నార్మన్ ఫోస్టర్స్ అండ్ పార్ట్‌నర్స్ (ఛీశీతీఝఅ ఖీశీరవతీ ూఖీతీఅవతీం) ప్రతినిధుల బృందంతో రాష్ట్ర సచివాలయంలో బుధవారం ఉన్నతస్థాయి సమావేశం జరిగిన తదుపరి మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ

2 లో..

## చంద్రబాబు, నిర్వాసితుల వల్లే
# 3 దశాబ్దాల కల నెరవేరుతుంది

- నిర్వాసితులకు పేరు, పేరునా పాదాభివందనం చేస్తున్నా
- నిర్వాసితులకు అన్ని సదుపాయాలు కల్పించాలి
- 31న సీఎం చేతుల మీదుగా వెలిగొండ ప్రారంభం
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు



ప్రజాభూమి ప్రతినిధి, మార్కాపురం : ఈ నెల 31న మూడు దశాబ్దాల వెలిగొండ కల సాకారం కాబోతోందని రాష్ట్ర జల వనరులశాఖ మంత్రి రామానాయుడు చెప్పారు.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 31న ఈ ప్రాజెక్టు ప్రారంభించనున్నట్లు ఆయన తెలియజేశారు.

- మిగతా 2లో..

ప్రజాభూమి
గురువారం, ఆగస్టు 27, 2026


# అన్నవరం కల్యాణకట్టలో 'కృత్రిమ' లూటీ

**ఎంతమంది డ్యూటీ చేయాలి? అక్కడ ఉన్నది ఎంతమంది?**
కేశఖండన శాల రికార్డుల ప్రకారం అసలు ఎంతమంది నాయి బ్రాహ్మణులు డ్యూటీలో ఉండాలి? ఎంతమందికి జీతాలు చెల్లిస్తున్నారన్న ప్రశ్నలు ఉత్పన్నం మవుతున్నాయి.క్షేత్రస్థాయిలో చూస్తే కేవలం కొంతమంది సిబ్బంది మాత్రమే అక్కడ డ్యూటీ చేస్తూ కనిపిస్తున్నారు. భక్తుల రద్దీ విపరీతంగా ఉన్నా.. మిగిలిన సిబ్బంది ఎటు పోయారు? కాగితాల్లో ఎక్కువ మందిని చూపిస్తూ, లోపల మాత్రం కొద్దిమందితోనే ఎందుకు నడిపిస్తున్నారు? ఈ విషయం అధికారులకు తెలిసే జరుగుతోందా అని భక్తులు మండిపడుతున్నారు. భక్తులు గంటల తరబడి లైన్లలో వేచి ఉండేలా చేసి, ఆ ఒత్తిడిని ఆసరాగా చేసుకుని అడిగినంత వసూలు చేయడానికి ఈ 'కృత్రిమ కొరత'ను సృష్టిస్తున్నారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**అధికారులకు వాటాలు అందుతున్నాయా?**
కేశఖండన శాలలో నిత్యం ఇంత బహిరంగంగా లూటీ జరుగుతున్నా, అక్కడ విధుల్లో ఉండే సూపరింటెండెంట్లు, గుమస్తాలు (ఆలయ సిబ్బంది) ఏమాత్రం పట్టించుకోకపోవడంపై భక్తులు మండిపడుతున్నారు. భక్తుల నుండి నాయి బ్రాహ్మణులు ఇంత దోపిడీ చేస్తున్నా అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారు? హాజరు పట్టికలను సరిగ్గా ఎందుకు తనిఖీ చేయడం లేదు? ఈ వసూళ్లలో అక్కడి అధికారులకు కూడా వాటాలు అందుతున్నాయా? అందుకే వీరు ఈ లూటీని చూస్తూ చూడనట్లు నటిస్తున్నారా? అని భక్తులు బహిరంగంగానే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





**ఈవో నల్లం సూర్యచక్రధర్ రావు స్పందించాలి** : దేవస్థానశీ ప్రతిష్టను మసకబారుస్తున్న ఈ వ్యవహారంపై దేవస్థానం ఈవో నల్లం సూర్యచక్రధర్ రావు తక్షణమే స్పందించాలని భక్తులు, స్థానికులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. కేశఖండన శాలలోని బయోమెట్రిక్ హాజరు, డ్యూటీ రిజిస్టర్లు మరియు సీసీటీవీ (జజ) ఫుటేజీలను స్వయంగా పరిశీలిస్తే అక్కడ సిబ్బంది కొరత వెనుక ఉన్న అసలు భాగోతం, అక్రమ వసూళ్ల వ్యవహారం బయటపడుతుందని, తద్వారా సామాన్య భక్తులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

**భక్తుల ప్రధాన డిమాండ్లు** :హాజరు, సీసీ ఫుటేజ్ పరిశీలన చేసి కల్యాణకట్ట రికార్డులను, సీసీ ఫుటేజీలను తనిఖీ చేసి, డ్యూటీకి రాకుండా జీతాలు పొందుతున్న వారిని, అక్రమాలకు పాల్పడుతున్న వారిని గుర్తించాలి.

**సిబ్బంది పూర్తిస్థాయి లభ్యత** : షిఫ్టుల ప్రకారం కేటాయించిన నాయి బ్రాహ్మణులందరూ విధుల్లో ఉండేలా చర్యలు తీసుకుని, భక్తుల వేచి ఉండే సమయాన్ని తగ్గించాలి.

**బాధ్యులపై కఠిన చర్యలు** : భక్తులను వేధిస్తూ అదనపు డబ్బులు వసూలు చేసే సిబ్బందితో పాటు, పర్యవేక్షణలో విఫలమై, వాటాల ఆరోపణలు ఎదుర్కొంటున్న సూపరింటెండెంట్లు, గుమస్తాలపై కఠిన చర్యలు తీసుకోవాలి అని భక్తులు దేవస్థానం అధికారులను కోరుకుంటున్నారు.

# ఇస్లామాబాద్ ఆసుపత్రిలో 15 మంది నవజాత శిశువులు మృతి

ఏమిటన్నది అధికారిక దర్యాప్తు పూర్తయిన తర్వాతే స్పష్టమయ్యే అవకాశం ఉంది. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక, సహాయక సిబ్బంది ఆసుపత్రికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ప్రస్తుతం ఘటనాస్థలంలో కూలింగ్, సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, ఆసుపత్రిలోని భద్రతా ప్రమాణాలపై కూడా విచారణ జరిపే అవకాశం ఉంది.

# ఆధునిక హంగులతో మోడల్ రైతు బజార్ ఏర్పాటు

**రూ.18 కోట్లతో 5.90 ఎకరాల్లో మోడల్ రైతు బజార్ నిర్మాణం**
మంగళగిరిలో ఏర్పాటుచేయనున్న మోడల్ రైతు బజార్ ను 5.90 ఎకరాల విస్తీర్ణంలో రూ.18 కోట్ల అరబిందో ఫార్మా ట్రస్ట్ సీఎస్ఆర్ నిధులతో నిర్మించనున్నారు. ఆధునిక సౌకర్యాలతో పరిశుభ్రంగా, వినియోగదారులకు అనుకూలంగా, పర్యావరణహితంగా ఉండేలా ఈ రిటైల్, హోల్ సేల్ కూరగాయల మార్కెట్ ను నిర్మించనున్నారు. మొత్తం నిర్మాణ విస్తీర్ణం 71,925 చదరపు అడుగులుగా ఉండనుంది. రిటైల్ మార్కెట్ లో కూరగాయల విక్రయాల కోసం 102 స్టాళ్లు, పండ్లు, పూల విక్రయాల కోసం 54 ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటుచేయనున్నారు. ఇతర రకాల వస్తువుల కోసం మొత్తం 60షాపులు ఏర్పాటుచేస్తారు. అదేవిధంగా హోల్ సేల్ మార్కెట్ లో అన్ లోడింగ్ ప్లాట్ ఫామ్స్ 18, కూరగాయల షాపులు 23 ఉండనున్నాయి. 61.4 చ.మీల విస్తీర్ణంలో కోల్డ్ స్టోరేజీ, వెజిటబుల్ వాష్ ఏరియాస్, 144.6 చ.మీ విస్తీర్ణంలో అడ్మిన్, మెయింటెనెన్స్ ఏరియాస్, 190 చదరపు మీటర్ల విస్తీర్ణంలో క్యాంటీన్, ప్రజల కోసం 130 చ.మీల విస్తీర్ణంలో మరుగుదొడ్లు నిర్మించనున్నారు. సరుకులు తరలించే వాహనాలు, టూ వీలర్స్, ఫోర్ వీలర్స్ కోసం పార్కింగ్ సౌకర్యం ఏర్పాటుచేయనున్నారు. వాటర్ సంప్, ఓవర్ హెడ్ ట్యాంక్, సెప్టిక్ ట్యాంక్, ట్రాన్స్ ఫార్మర్, జనరేటర్, గార్బేజ్ కలెక్షన్, ఆర్గానిక్ కన్వర్టర్, టెర్రస్ సోలార్ ఎనర్జీ ప్యానల్స్ వంటి సదుపాయాల కోసం ప్రత్యేక స్థలం కేటాయించడం జరిగింది.

# చంద్రబాబు, నిర్వాసితుల వల్లే 3 దశాబ్దాల కల నెరవేరుతుంది

ప్రాజెక్టు ప్రారంభ సన్నాహక ఏర్పాట్లలో భాగంగా ఆయన మంగళవారం రాత్రి ఫీడర్ కెనాల్ లో ముఖ్యమంత్రి ప్రారంభించే రెగ్యులేటర్ గేట్లు అమర్చే పనులను పరిశీలించారు. వెలిగొండ వద్ద ముఖ్యమంత్రి జలహారతి ఇచ్చే, ఘాట్, స్థూపం, సభా స్థలం ఏర్పాట్ల పై అధికారులకు దిశా, నిర్దేశం చేశారు.నిర్వాసితుల కాలనీలను సందర్శించి, మౌలిక వసతుల కల్పనపై కలెక్టర్ కు, అధికారులకు పలు సూచనలు చేశారు. వెలిగొండ ప్రారంభోత్సవ వేళ చంద్రబాబుకి, నిర్వాసితులకు ఇక్కడి ప్రజలంతా రుణపడి ఉండాలన్నారు. వెలుగొండ కోసం భూములు, ఆస్తులు త్యాగం చేసిన నిర్వాసితులందరికీ, పేరు పేరునా పాదాభివందనాలు చేస్తున్నామన్నారు. 7వేల నిర్వాసితుల కుటుంబాల త్యాగఫలితమే నేడు, లక్షలాది ఎకరాలకు సాగు, లక్షలాది ప్రజలకు త్రాగునీరు అందబోతుందన్నారు. నిర్వాసితుల త్యాగం వెలకట్టలేనిది. భవిష్యత్ లో వాళ్ళకి అన్ని రకాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. గత ప్రభుత్వం 5ఏళ్ళలో నిర్వాసితులను పచ్చి మోసం, దగా చేసిందన్నారు. నిర్వాసితులకు 900 కోట్లు ఇవ్వాల్సి ఉన్నా, గత 5ఏళ్ళలో ఒక్క రూపాయి కూడా విదల్చలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం నిర్వాసితులకు 40 రోజుల్లోనే 768 కోట్లు ఇచ్చా మన్నారు. ప్రతి గ్రీవెన్స్‌ని పరిశీలించి,అర్హులైన ప్రతి ఒక్కరికీ కూడా న్యాయం చేయమని చంద్రబాబు నాయుడు ఆదేశాలు ఇచ్చారని ఆయన చెప్పారు. ?వెలిగొండ నుండి నీళ్లు వస్తున్నందుకు రైతులకు కళ్లల్లో ఆనందం ఎట్లానో, నిర్వాసితుల్లో కూడా అంతే ఆనందంగా ఉండాలనేది కూటమి ప్రభుత్వ తాపత్రయమని పేర్కొన్నారు.బడులు, గుడులు, మసీదులు, కమ్యూనిటీ హాల్స్, పంచాయితీ ఆఫీసులు, సిమెంట్ రోడ్లు, డ్రైన్స్ తో నిర్వాసితుల కాలనీలు రాత్రిళ్ళు సైతం విద్యుత్ దీపాలతో దేదీప్యమానంగా ఉన్నాయంటే గత టిడిపి ప్రభుత్వంలో చేసిన నిర్మాణాలే కారణమని ఆయన చెప్పారు.ముంపు గ్రామాల నిర్వాసితులు ఎక్కడ నివసి స్తున్నారో గుర్తించి రేషన్, పెన్షన్ వంటి వాటికి, ఎటువంటి ఆటంకం లేకుండా అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను ఆదేశించారు. గత వైసిపి ప్రభుత్వం నిర్వాసిత కాలనీల్లో పెరిగిన తుప్పలను కూడా తొలగించలేదన్నారు. నాడు, నేడు నిర్వాసితులకు అండగా ఉంది చంద్రబాబు మాత్రమే ఆయన స్పష్టం చేశారు. నిర్వాసిత కుటంబాలు సొంత ఇళ్ళుకట్టుకుని, గృహప్రవేశాలు చేసే వరకూ అధికారులు, నాయకులు అండగా ఉంటారని మంత్రి రామానాయుడు వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత, జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, ఇరిగేషన్ సలహాదారులు ఎం.వెంకటేశ్వరరావు, యర్రగొండ పాలెం టిడిపి ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు, వెలిగొండ ప్రాజెక్ట్ సిఈ రమేష్ , ఎస్ఈ అబూతలేం మరియు ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



# జనవరి 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 'సంజీవని'

మొదటి పేజీ తరువాయి
రాష్ట్రంలో ప్రతీ కుటుంబం విద్యకు, వైద్యానికే అత్యధికంగా ఖర్చు పెట్టాల్సి వస్తోందని... ఈ వ్యయాన్ని తగ్గించేలా చూసేందుకు సంజీవని వంటి కార్యక్రమాలను తీసుకువస్తున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. సంజీవని ప్రాజెక్టులో అధికారిక భాగస్వామిగా ఉన్న టాటా ఎండీ సంస్థ వైద్యారోగ్య రంగంలో సరికొత్త ఆవిష్కరణలకు కృషి చేయాలని నిర్దేశించారు. సంజీవని కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు 90 రోజుల ప్రణాళిక సిద్ధం చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. బేస్‌లైన్ అధ్యయనం, డిజిటల్ మౌలిక వసతుల ఏర్పాటు, శిక్షణ, సర్టిఫికేషన్, జాతీయ, రాష్ట్ర పోర్టల్స్‌తో ఇంటిగ్రేషన్ వంటి చర్యలు 90 రోజుల ప్రణాళికలో ఉన్నాయని వెల్లడించారు. 28 జిల్లాల్లో వైద్య సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నట్టు వివరించారు.

**డేటా గోప్యత, భద్రతకు ప్రాధాన్యం** : సమీక్షలో సీఎం మాట్లాడుతూ...'ప్రిడెక్టివ్, ప్రివెంటివ్, క్యూరేటివ్, కాస్ట్ ఎఫెక్టివ్‌గా వైద్యసేవలు అందించాలి. వైద్య సేవలు అందించడంతో పాటు ఆహారపు అలవాట్లు, ఆలోచనా విధానం మారేలా చూడాలి. హోమియోపతి, ఆయుర్వేద, యోగా, ప్రాణాయామం, ఇంకా అత్యాధునిక వైద్య విజ్ఞానాన్ని వినియోగించుకోవాలి. ఏఐ డాక్టర్ కూడా విస్తృతంగా వినియోగంలోకి తీసుకురావాలి. డేటాను భద్రపరచడం, గోప్యంగా ఉంచడంతో పాటు... డ్యాష్ బోర్డు సిద్ధం చేయాలి. ఆస్పత్రుల్లో శానిటేషన్ సహా వివిధ ఔట్ సోర్సింగ్ సేవల విషయంలో దృష్టి పెట్టాలి. సమర్ధవంతంగా వైద్య సేవలు అందించని ఔట్ సోర్సింగ్ సర్వీస్ ప్రొవైడర్లను తొలిగించేలా ఒక విధానం తీసుకురావాలి. విశ్వాసం పెంచేలా వైద్య సేవలు ఉండాలి. ప్రజల మొబైళ్లకు నేరుగా హెల్త్ అప్డేట్స్ పంపించేలా వ్యవస్థను తీర్చిదిద్దాలి.' అని చెప్పారు.

**వ్యాధుల నియంత్రణకు దోహదం** : కుప్పం, చిత్తూరు ప్రాంతాల్లో సంజీవని కార్యక్రమం అమలుతో వచ్చిన ఫలితాలను సమీక్షలో ముఖ్యమంత్రి పరిశీలించారు. ప్రాజెక్టు అమలుతో మెరుగైన ఫలితాలు సాధిస్తున్నట్టు అధికారులు వివరించారు. చిత్తూరులో నమోదైన ఫలితాల ప్రకారం... హైపర్‌టెన్షన్ కేసుల్లో 56 శాతం కేసులు నియంత్రణలోకి వచ్చినట్టు తేలిందన్నారు. డయాబెటిస్ కేసుల్లో 16 శాతం కేసుల తీవ్రత తగ్గిందన్నారు. అలాగే, ప్రైమరీ హెల్త్‌కేర్ సేవల వినియోగంలోనూ గణనీయమైన పెరుగుదల నమోదైనట్టు వెల్లడించారు. సంజీవని సేవలపై పౌరుల అభిప్రాయాలను తెలుసుకునేందుకు నిర్వహించిన సర్వేలో 91 శాతం మంది సంజీవని సేవల అనంతరం తమ ఆరోగ్యంపై అవగాహన పెరిగిందని చెప్పారు. స్క్రీనింగ్ నుంచి చికిత్స, ఫాలోఅప్ వరకు ఏఐ ఆధారిత ఆరోగ్య వ్యవస్థను తీర్చిదిద్దుతున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. సమీక్షలో మంత్రి సత్యకుమార్ యాదవ్, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి వీరపాండియన్, సంయుక్త కార్యదర్శి రోణంకి గోపాలకృష్ణ, టాటా ఎండీ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



## ప్రపంచస్థాయి రాజధానిగా అమరావతి నిర్మాణమే సీఎం చంద్రబాబు లక్ష్యం

అమరావతిలో ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న శాసనసభ భవనానికి సంబంధించి అంతర్జాతీయ స్థాయి ఆర్కిటెక్చర్ సంస్థ నార్మన్ ఫోస్టర్ అండ్ పార్ట్‌నర్స్ ప్రతినిధులతో జరిగిన చర్చల్లో పలు అంశాలపై సమగ్రంగా చర్చించినట్లు తెలిపారు.శాసనసభ భవనం పైన ప్రత్యేక టవర్‌ను ఏర్పాటు చేసి, అక్కడి నుంచి అమరావతి రాజధాని మొత్తాన్ని వీక్షించేలా నిర్మాణ రూపకల్పన చేస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్‌లో నియోజకవర్గాల డీలిమిటేషన్ వల్ల ఏర్పడే మార్పులను దృష్టిలో ఉంచుకుని, దీర్ఘకాలిక అవసరాలకు అనుగుణంగా భవన డిజైన్లను రూపొందిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని 265 శాసనసభ స్థానాలు, 110 శాసనమండలి స్థానాలకు అనుగుణంగా శాసనసభ భవనాన్ని డిజైన్ చేస్తున్నట్లు మంత్రి వివరించారు. ప్రజలు శాసనసభను సందర్శించినప్పుడు రాష్ట్ర ప్రజాస్వామ్య వ్యవస్థ, శాసన ప్రక్రియపై అవగాహన కలిగేలా, వారికి మంచి అనుభూతిని అందించే విధంగా ప్రత్యేకంగా ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. గవర్నర్ ప్రసంగించే సందర్భాల్లో శాసనసభ, శాసనమండలి ఉభయ సభల సభ్యులందరూ ఒకే చోట కూర్చునేలా సెంట్రల్ హాల్ ఏర్పాటు చేసే విధంగా డిజైన్ రూపొందిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. శాసనసభ ప్రాంగణం పూర్తిగా ఆధునిక సౌకర్యాలతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కలిగి ఉండాలని ముఖ్యమంత్రి సూచించారని తెలిపారు. అండర్‌గ్రౌండ్ పార్కింగ్ సదుపాయాన్ని ఏర్పాటు చేసి, పైభాగంలో పచ్చదనంతో కూడిన గార్డెన్ తరహా ప్రాంగణంగా అభివృద్ధి చేయాలన్నది సీఎం ఆలోచనగా మంత్రి వెల్లడించారు. అలాగే మంత్రులు, విప్‌లు, కమిటీ చైర్మన్లు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులకు అవసరమైన మెరుగైన సదుపాయాలు కల్పించేలా శాసనసభ భవన రూపకల్పన చేస్తున్నట్లు మంత్రి మనోహర్ తెలిపారు.అత్యాధునిక సాంకేతికత, సమర్థవంతమైన కార్యనిర్వహణ, ప్రజలకు అందుబాటులో ఉండే విధానం, భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన మౌలిక సదుపాయాలు, పచ్చదనం -- ఈ అంశాల సమన్వయంతో అమరావతి శాసనసభ భవనాన్ని ప్రపంచస్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

# ఆధ్యాత్మిక పిఠాపురానికి అభివృద్ధి వెలుగులు

**భక్తుల రద్దీకి తగ్గట్టు ఆలయాల ఆధునీకరణ**
నియోజకవర్గంలోని 24 ప్రముఖ దేవాలయాల అభివృద్ధి కోసం రూ.17.06 కోట్ల నిధులను కేటాయించారు. ఈ నిధులతో ఆలయాల నిర్మాణం, పునరుద్ధరణ, మరమ్మతులతో పాటు భక్తులకు అవసరమైన మౌలిక వసతుల కల్పన పనులు ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నాయి. గొల్లప్రోలు సీతారామస్వామి ఆలయంలో ప్రాకార మండపం నిర్మాణం తుది దశకు చేరింది. కొత్తపల్లిలోని జగన్నాథ, సత్యనారాయణ స్వామి ఆలయాల్లో ధ్వజస్తంభాల ప్రతిష్ఠాపన పనులు పూర్తయ్యాయి. పిఠాపురం కొత్తపల్లి వీధిలోని వేణుగోపాలస్వామి ఆలయంలో అర్చకుల క్వార్టర్ల స్లాబ్ పనులు పూర్తయ్యాయి. శ్రీ కుంతీ మాధవస్వామి ఆలయంలో కాలక్షేప మండపం, రామకృష్ణాపూర్ సూర్యనారాయణ స్వామి ఆలయంలో రాజగోపురం నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. కుక్కుటేశ్వర స్వామి ఆలయానికి రూ.5 కోట్లు, శ్రీ పాద శ్రీవల్లభ దేవస్థానానికి రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు మొదలు కానున్నాయి. పునరుద్ధరణ జరుగుతున్న ఆలయాల్లో శతాబ్దాల ఘన చరిత్ర కలిగిన పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. ముఖ్యంగా పిఠాపురంలోని పంచ మాధవ క్షేత్రాల్లో ఒకటిగా ప్రసిద్ధి చెందిన 10వ శతాబ్దం నాటి శ్రీ కుంతీమాధవ స్వామి ఆలయంతోపాటు, పిఠాపురం మహారాజుల కాలం నాటి అనేక పురాతన దేవాలయాలు ఈ ప్రాజెక్టు ద్వారా సరికొత్త రూపును సంతరించుకుంటున్నాయి. పిఠాపురం నియోజకవర్గంలోని పుణ్యక్షేత్రాలకు ఏటా సుమారు 13.76 లక్షల నుంచి 18.07 లక్షల మంది భక్తులు వస్తుంటారు. సాధారణ రోజుల్లోనే కాకుండా పండుగలు, ప్రత్యేక పూజలు, కల్యాణోత్సవాల సమయంలో భక్తుల రద్దీ మరింత పెరుగుతుంది. ఆయా పర్వదినాల్లో రోజుకు 20 వేల నుంచి ఏకంగా 50 వేల మంది వరకు భక్తులు తరలివస్తుంటారు. ఈ భారీ రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయాల ఆధునీకరణ పనులు చేపడుతున్నారు.


**అత్యాధునిక వసతులతో టీటీడీ కల్యాణ మండపం** : పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవతో గతంలో పాడా ఆధ్వర్యంలో పిఠాపురం పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపాన్ని అన్ని ఆధునిక వసతులతో పునర్నిర్మించారు. అలాగే, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ మాడ వీధుల విస్తరణ పనులను విజయవంతంగా పూర్తి చేశారు. ఇదే స్ఫూర్తితో ప్రస్తుతం యు.కొత్తపల్లి మండలంలోని తిరుమల తిరుపతి దేవస్థానం కల్యాణ మండపం నిర్మాణానికి రూ.2 కోట్లను ప్రత్యేకంగా కేటాయించారు. వివాహాలు, ధార్మిక కార్యక్రమాలు, ఇతర సామాజిక అవసరాలకు అనువుగా అత్యాధునిక వసతులతో ఈ కల్యాణ మండపాన్ని నిర్మించనున్నారు.

**భజన మందిరాలతో పల్లెల్లో ఆధ్యాత్మిక శోభ**
కాకినాడ జిల్లావ్యాప్తంగా ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత పెంపొందించడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహించే లక్ష్యంతో 419 భజన మందిరాలను పునర్నిర్మించేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా పిఠాపురం నియోజకవర్గంలో తొలి దశలో 48 భజన మందిరాల నిర్మాణానికి రూ.11.60 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ భజన మందిరాలు కేవలం భక్తి కార్యక్రమాలకే పరిమితం కాకుండా.. భజనలు, ఆధ్యాత్మిక సమావేశాలు, స్థానిక సాంస్కృతిక వేడుకలు, గ్రామస్థాయి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఉపయోగపడేలా అభివృద్ధి చేయనున్నారు. మొత్తంగా రూ.30.66 కోట్లతో చేపడుతున్న ఈ అభివృద్ధి కార్యక్రమాలు పిఠాపురం ఆధ్యాత్మిక వారసత్వ పరిరక్షణతోపాటు ఆలయాల ఆధునికీకరణ, భక్తులకు మెరుగైన సౌకర్యాలు, గ్రామీణ సామాజిక వేదికల బలోపేతానికి దోహదపడనున్నాయి.

# ఏడుగురు మత్స్యకారులు క్షేమం

మత్స్యకారులు క్షేమంగా ఉన్నారన్న శుభవార్తతో వారి కుటుంబ సభ్యులు ఊపిరిపీల్చుకున్నారని, వారిని త్వరగా స్వస్థలాలకు తీసుకువచ్చేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందని తెలిపారు.

ఈ నెల 3న ఓడలరేవు ఫిష్ ల్యాండింగ్ సెంటర్ నుంచి ఏడుగురు మత్స్యకారులు బోటులో సముద్ర వేటకు వెళ్లారని మంత్రి తెలిపారు. నిర్ణీత సమయంలో బోటు తిరిగి రాకపోవడంతో సమాచారం అందిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా స్పందించి, మత్స్యకారుల ఆచూకీ కోసం ఎలాంటి ఆలస్యం చేయకుండా అన్ని విధాలుగా గాలింపు చర్యలు చేపట్టాలని ఆదేశించారని చెప్పారు. మత్స్యకారుల భద్రత విషయంలో ముఖ్యమంత్రి చూపిన ప్రత్యేక చొరవ, శ్రద్ధ అభినందనీయమని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు పరిస్థితిని తెలుసుకుంటూ, కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలని, నేవీ, కోస్ట్‌గార్డ్ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరపాలని ఆదేశించారని తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు తాను కూడా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ కేంద్ర అధికారులు, నేవీ, కోస్ట్‌గార్డ్ ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడినట్లు మంత్రి వెల్లడించారు. మత్స్యకారుల ఆచూకీ కోసం సముద్రం, గగనతలం నుంచి విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టడంతో పాటు, బోటు ఎలా తప్పిపోయింది, ఏ మార్గంలో ప్రయాణించి ఉండవచ్చు, ప్రస్తుతం ఏ ప్రాంతంలో ఉండే అవకాశం ఉందన్న అంశాలపై అన్ని కోణాల్లో పరిశీలన జరిపామని మంత్రి తెలిపారు. బోటులో సాంకేతిక సమస్య తలెత్తి ఉండే అవకాశం సహా ప్రతి అంశాన్ని నేవీ, కోస్ట్‌గార్డ్ అధికారులతో సమన్వయంతో పరిశీలించామని చెప్పారు. గాలి దిశ, వేగం, సముద్ర ప్రవాహాలు, బోటు డ్రిఫ్ట్ అయ్యే అవకాశం వంటి అంశాలను కూడా శాస్త్రీయంగా విశ్లేషించి, బోటు పశ్చిమ బెంగాల్ తీరం వైపు వెళ్లి ఉండవచ్చన్న అంచనాతో ఆ ప్రాంతంలోని కోస్ట్‌గార్డ్ యూనిట్లు, స్థానిక మత్స్యకారులను అప్రమత్తం చేశామని మంత్రి తెలిపారు. ఈ సమన్వయ కృషి ఫలితంగానే శంకర్‌పూర్ ఫిషింగ్ హార్బర్ సమీపంలో బోటును గుర్తించి, అందులోని ఏడుగురు మత్స్యకారులను



సురక్షితంగా రక్షించగలిగామని చెప్పారు. బోటు యజమాని సోదరుడు భవానీ ప్రసాద్‌తో మాట్లాడి ఏడుగురు మత్స్యకారులు పశ్చిమ బెంగాల్‌లో క్షేమంగా ఉన్న విషయాన్ని నిర్ధారించుకున్నామని మంత్రి తెలిపారు. ప్రస్తుతం వారంతా ఆరోగ్యంగా ఉన్నారని, వారి కుటుంబ సభ్యులతో కూడా మాట్లాడించామని చెప్పారు. మత్స్యకారులను సురక్షితంగా స్వస్థలాలకు తీసుకువచ్చేందుకు మత్స్యశాఖ అధికారులు చర్యలు చేపడుతున్నారని తెలిపారు.

ఈ గాలింపు చర్యల్లో రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వ యంత్రాంగం, ఇండియన్ నేవీ, కోస్ట్‌గార్డ్, ~~~ ~~~, మత్స్యశాఖ, జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేశాయని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్, మత్స్యశాఖ కమిషనర్, జాయింట్ డైరెక్టర్, అల్లవరం ఖీణాతో పాటు క్షేత్రస్థాయి సిబ్బంది చేసిన కృషిని మంత్రి అభినందించారు. మత్స్యకారుల భద్రత విషయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చూపిన ప్రత్యేక శ్రద్ధకు ధన్యవాదాలు. మత్స్యకారుల ఆచూకీ కోసం మొదటి నుంచి చివరి వరకు ప్రభుత్వం అందుబాటులో ఉన్న అన్ని వనరులను వినియోగించింది. ఏడుగురు మత్స్యకారులు సురక్షితంగా ఉన్నారనే శుభవార్త రావడం ఎంతో సంతోషంగా ఉంది అని మంత్రి అన్నారు. మత్స్యకారుల భద్రత, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. మత్స్యకారులకు, వారి కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. వారి సమస్యల పరిష్కారానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం అని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.



## అమ్మవారి సేవలో ఎలక్షన్ డిప్యూటీ కమిషనర్

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ:
భారత ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ డాక్టర్ పవన్ కుమార్ శర్మ విజయవాడలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఇంద్రకీలాద్రిని దర్శించుకున్నారు.ఈ పర్యటనలో ఆయనతో పాటు విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర కూడా పాల్గొన్నారు. ఆలయ మర్యాదల ప్రకారంఇంద్రకీలాద్రి దుర్గమ్మను దర్శించుకున్న కేంద్ర సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ డా. పవన్ కుమార్ శర్మ విజయవాడ ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్లను దర్శించుకున్నారు. నగర పర్యటనలో భాగంగా ఆయన విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ధ్యానచంద్ర, తో కలిసి కొండపైకి చేరుకున్నారు.ఆలయ ప్రాంగణానికి చేరుకున్న డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్‌కు దేవస్థాన అధికారులు, అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం డా. పవన్ కుమార్ శర్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆయనకు ఆశీర్వచనాలు అందించి, అమ్మవారి శేషవస్త్రం, తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర ఆలయ విశిష్టతను, ఇంద్రకీలాద్రి కొండపై భక్తుల కోసం కల్పిస్తున్న మౌలిక వసతులను డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కిషోర్ కుమార్, రెవెన్యూ అధికారులు మరియు నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## టీడీపీ నేత వసంత కుమార్ కుటుంబానికి సీఎం భరోసా

**వసంత కుమార్ కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడిన ముఖ్యమంత్రి చంద్రబాబు**

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:
చిత్తూరు జిల్లా టీడీపీ నాయకుడు చెరుకూరి వసంతకుమార్ కుటుంబానికి అండగా ఉంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. 53 ఏళ్ల వసంత్ కుమార్ ఆగస్టు 24న గుండెపోటుతో మృతి చెందారు. ఆయనకు భార్య శిల్పతో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారు. పార్టీకి 25 ఏళ్లుగా సేవలందించిన వసంతకుమార్ కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడిన సీఎం వారికి ధైర్యం చెప్పారు. వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ పూర్తి అండగా ఉంటుందని సీఎం భరోసా ఇచ్చారు.

తెలుగుదేశం పార్టీలో వివిధ హోదాల్లో సేవలందించిన వసంత్ కుమార్ మృతి బాధాకరమని అన్నారు. కుటుంబానికి తెలుగుదేశం పార్టీ, ప్రభుత్వం అండగా ఉంటాయని, ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని చంద్రబాబు కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. చిత్తూరు నియోజకవర్గంలో పార్టీకి వసంత్ కుమార్ చేసిన సేవలను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. పార్టీ పట్టణ తెలుగు యువత అధ్యక్షుడిగా, జిల్లా అధికార ప్రతినిధిగా, కార్పొరేటర్‌గా ఆయన పనిచేసిన విషయాన్ని ప్రస్తావించారు. ఈ కష్ట సమయంలో కుటుంబానికి బాసటగా నిలుస్తామని సీఎం భరోసా ఇచ్చారు.



## రుచికరం క్యాంటీన్ భోజనం

**పరిశుభ్రత, నిర్వహణ అద్భుతంగా ఉందిఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ పవన్ కుమార్ శర్మ**

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ:
నగర పర్యటనలో భాగంగా భారత ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ డాక్టర్ పవన్ కుమార్ శర్మ, ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వివేక్ యాదవ్, డిప్యూటీ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ ఆఫీసర్ మరియు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్రతో కలిసి బుధవారం మధ్యాహ్నం పటమటలోని అన్న క్యాంటీన్లో భోజనం చేశారు.ఈ సందర్భంగా అన్న క్యాంటీన్లో అందిస్తున్న భోజనం రుచి, నాణ్యత, పరిశుభ్రత, నిర్వహణతో పాటు ప్రజలకు అందుతున్న సేవలను ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ డాక్టర్ పవన్ కుమార్ శర్మ అభినందించారు. అన్న క్యాంటీన్లో భోజనం చేసిన అనంతరం ఆయన తన సంతృప్తిని వ్యక్తం చేస్తూ ఫీడ్‌బ్యాక్ నమోదు చేశారు. "భోజనం చాలా రుచికరంగా ఉంది. ప్రజలు కూడా సంతృప్తిగా ఉన్నారు. నేను అన్నం, సాంబార్ మరియు కూరను ఆస్వాదించాను. అన్న క్యాంటీన్లో పరిశుభ్రత అద్భుతంగా ఉంది. ఆల్ ది బెస్ట్" అని ఆయన తన ఫీడ్‌బ్యాక్‌లో పేర్కొన్నారు.అన్న క్యాంటీన్లో ప్రజలకు అందిస్తున్న భోజనం రుచికరంగా, నాణ్యంగా ఉండటంతో పాటు క్యాంటీన్‌లో పరిశుభ్రతను చక్కగా నిర్వహిస్తున్న తీరును డాక్టర్ పవన్ కుమార్ శర్మ అభినందించారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా తక్కువ ధరకే నాణ్యమైన భోజనం అందిస్తున్న అన్న క్యాంటీన్ల నిర్వహణ అభినందనీయమని పేర్కొన్నారు.ఈ పర్యటనలో ఆర్డీవో వెన్నెల శ్రీను, సిబ్బంది పాల్గొన్నారు.

## సీపీఎం సీనియర్ నేత మధు సతీమణి మృతి పట్ల ముఖ్యమంత్రి సంతాపం

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:-
సీపీఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి, మాజీ ఎంపీ పి. మధు సతీమణి, ఐద్వా నాయకురాలు సుమతి అకాల మరణం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. మహిళా హక్కుల సాధనకు, సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఐద్వా నాయకురాలిగా సుమతి సేవలందించారని సీఎం చంద్రబాబు అన్నారు. మరణానంతరం కూడా ఆమె పార్థివ దేహాన్ని వైద్య విద్యార్థుల పరిశోధనల కోసం ప్రభుత్వ వైద్య కళాశాలకు అప్పగించాలని కుటుంబ సభ్యులు తీసుకున్న నిర్ణయం ఆదర్శనీయమన్నారు. సుమతి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



## అన్నప్రసాదం పంపిణీ ప్రైవేటీకరణ అవాస్తవం

**భక్తులకు పరిశుభ్ర, ఆరోగ్యకరమైన, రుచికరమైన అన్నప్రసాదం అందించేందుకు అత్యాధునిక వంటశాల ఏర్పాటు**
**నిర్వహణ అంతా దేవస్థానానిదే**
**ఆధునిక యంత్రాల ఏర్పాటు ద్వారా రూ. 36.82 లక్షల నిధుల ఆదా**

ప్రజాభూమి ప్రతినిధి,ఇంద్రకీలాద్రి:
కొన్ని ప్రసార మాధ్యమాల్లో ప్రచారం జరుగుతున్న రీతిలో 'ప్రైవేటుకు ప్రసాదం' అనే అంశం అవాస్తవం, నిరాధారమైనదని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం కార్యనిర్వహణాధికారి స్పష్టం చేశారు.భక్తులకు అందించే పవిత్ర అన్నప్రసాద వితరణను ఏ ప్రైవేట్ సంస్థకూ అప్పగించడం లేదని, భక్తులకు అత్యంత పరిశుభ్రమైన వాతావరణంలో ఆరోగ్యకరమైన, నాణ్యమైన మరియు రుచి క రమైన అన్నప్రసాదం అందించేందుకు దేవస్థానం ముందుచూపుతో ఆలోచన చేసి అత్యాధునిక స్టీమ్ ఆధారిత వంటశాల (Modern Mechanized Kitchen) పరికరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుందని వివరించారు. కొందరు ప్రచారం చేస్తున్నట్లు దేవస్థానం అన్నదానం తయారీ, పంపిణీ బాధ్యతలను ఏ ప్రైవేట్ సంస్థకూ కట్టబెట్టలేదు.నిత్యాన్నదాన నిర్వహణ, పర్యవేక్షణ, మెనూ, నాణ్యతా ప్రమాణాలు మరియు భక్తులకు వడ్డించే ప్రక్రియ అంతా ఎప్పటిలాగే పూర్తిగా శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఆధ్వర్యంలోనే కొనసాగుతుందన్నారు.ఇంద్రకీలాద్రికి వచ్చే లక్షలాది మంది భక్తులకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన, రుచికరమైన అన్నప్రసాదాన్ని వేగంగా అందించడమే దేవస్థాన ప్రాథమిక లక్ష్యం.పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా ఆహార తయారీలో అత్యున్నత పరిశుభ్రత (GMP & FSSAI నిబంధనల ప్రకారం) పాటించేందుకు, ఆహార వృథాను అరికట్టేందుకు, మానవ ప్రమేయాన్ని తగ్గించి అత్యాధునిక స్టీమ్ ఆధారిత సాంకేతిక పరిజ్ఞానాన్ని దేవస్థానం వినియోగిస్తోందన్నారు .రూతిరుమల తిరుపతి దేవస్థానంలో (TTD) మెకనైజ్డ్ కిచెన్ ఏర్పాటు చేసిన 'టెక్నోలాజిక్ ఇంజనీర్స్ ఇండియా ప్రై.లి.' సంస్థ ఈ పరికరాల సరఫరా మరియు ఇన్‌స్టాలేషన్ కొరకు రూ. 2,31,82,668/- (జీఎస్టీ, రవాణా ఖర్చులు అదనం) కోట్ చేసిందన్నారు. దేశవ్యాప్తంగా లక్షలాది మందికి పరిశుభ్రమైన వంటశాలలను విజయవంతంగా నిర్వహిస్తున్న అను భవం కలిగిన హరేకృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ / అక్షయపాత్ర ఫౌండేషన్ (HK M CF APCR) వారు అదే ఆధునిక పరికరాలను కేవలం రూ. 1.95 కోట్లకు (రూ. 1,95,00,000/-) ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది.దీని ద్వారా దేవస్థానానికి ఏకంగా రూ. 36,82,668/- నిధులు ఆదా అవుతున్నాయి. ఈ ప్రతిపాదనను ఆలయ ధర్మకర్తల మండలి క్షుణ్ణంగా పరిశీలించి ఆమోదించగా, ప్రభుత్వం (Memo No. REV01-ENDW/982/2026-VIG-VII, Dt: 20-08-2026) అనుమతి మంజూరు చేసిందన్నారు  కేవలం మెషినరీ ఏర్పాటు, సాంకేతిక సహకారం మాత్రమే:అక్షయపాత్ర ఫౌండేషన్ బాధ్యత కేవలం రోజుకు 10,000 మందికి సరిపడా ఆహారాన్ని తయారుచేసే అధునాతన స్టీమ్ కుకింగ్ పరికరాలు, స్టెయిన్‌లెస్ స్టీల్ ఇన్సులేటెడ్ పాత్రలు, యుటిలిటీ సిస్టమ్‌లను ఏర్పాటు చేయడం, కమిషనింగ్ మరియు సిబ్బందికి నిర్వహణలో సాంకేతిక శిక్షణ ఇవ్వడం వరకే పరిమితం.ఈ పనులన్నీ దేవస్థాన ఇంజనీరింగ్ విభాగం సాంకేతిక పర్యవేక్షణలోనే పారదర్శకంగా జరుగుతాయన్నారు.ప్లేట్‌కు ఇంత మొత్తం చొప్పు న చెల్లిస్తూ దేవస్థానంపై ఏటా రూ. 6 కోట్ల భారం పడుతుందన్న కథనం పూర్తిగా ఊహా జనితం, అవాస్తవం.ప్రతిపాదనలో సూచించిన అంశాలు సంస్థలు తమ ప్రామాణిక సమాచారం కోసం తెలిపిన సాంకేతిక అంచనాలు మాత్రమే తప్ప, దేవస్థానం ఎలాంటి నిర్వహణ లేదా పంపిణీ కాంట్రాక్టు ఎవరికి ఇవ్వలేదని తెలియజేసారు.ఇంద్రకీలాద్రికి విచ్చేసే భక్తజన కోటికి అత్యున్నత నాణ్యతతో, ఆరోగ్యకరమైన ప్రసాదాన్ని అందించేందుకు దేవస్థానం చేపడుతున్న అభివృద్ధి చర్యలపై కొందరు ఉద్దేశపూర్వకంగా చేస్తున్న అసత్య ప్రచారాలను, నిరాధారమైన కథనాలను భక్తులు ఎవరూ నమ్మవద్దని దేవస్థానం విజ్ఞప్తి చేస్తోందని ఈవో తెలిపారు.

## ఉదయం 8:00 గంటల తర్వాతే భక్తులకు అమ్మవారి దర్శనం

ప్రజాభూమి ప్రతినిధి,ఇంద్రకీలాద్రి:
ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో శ్రీ పరాభవ నామ సంవత్సర 'వార్షిక పవిత్రోత్సవాలు' నేటి నుండి అత్యంత శాస్త్రోక్తంగా, వైభవంగా ప్రారంభం కానున్నాయని ఆలయ కార్యనిర్వహణాధికారి వి.కె. శీనా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయంలో నిత్య కైంకర్యాలు, అర్చనలు, పూజలు జరిగే సమయంలో తెలిసి లేదా తెలియక జరిగే దోషాలు, స్పర్శ దోషాలు,లోపాలు,అశుచులు తొలగిపోయి ఆలయ పవిత్రత పరిపూర్ణంగా నిలిచేందుకు ఆగమ శాస్త్రోక్తంగా ప్రతి ఏటా నిర్వహించే విశేష మహోత్సవమే ఈ 'పవిత్రోత్సవం'. రంగు రంగుల పట్టు దారాలతో ప్రత్యేకంగా రూపొందించిన పవిత్ర మాలలను ప్రధాన దేవతలకు,పరివార దేవతలకు ధరింపజేసి, హోమ క్రతువులు నిర్వహించడం ద్వారా ఇంద్రకీలాద్రి క్షేత్రానికి విశేషమైన ఆధ్యాత్మిక తేజస్సు సమకూరుతుందని పురాణోక్తి.ఉత్సవాల మొదటి రోజైన ఆగస్టు 27 (గురువారం) తెల్లవారుజామున 3:00 గంటలకు శ్రీ కనకదుర్గ అమ్మవారి ప్రధాన ఆలయంలో శాస్త్రోక్తంగా సుప్రభాత సేవ నిర్వహిస్తారు. అనంతరం శ్రీ అమ్మవారి మూలవిరాట్‌కు అర్చక పండితులు వేద మంత్రోచ్ఛారణల మధ్య దివ్యమైన స్నపనాభిషేకం, పవిత్ర మాలాధారణ మహోత్సవాన్ని జరిపిస్తారు. ప్రధాన ఆలయంలో సుప్రభాత సేవ, స్నపనాభిషేకం, పవిత్రాలంకరణ క్రతువులు పూర్తయ్యేంత వరకు  దర్శనాలు నిలిపివేయబడతాయని, ఉదయం 8:00 గంటల తర్వాతే భక్తులకు శ్రీ అమ్మవారి సర్వదర్శనం కల్పించడం జరుగుతుందని తెలియజేసారు.భక్తులు ఉదయం 8:00 గంటల తర్వాత మాత్రమే ఆలయ ప్రవేశం ఉంటుందనే విషయాన్ని గమనించి, దేవస్థాన ఏర్పాట్లకు అనుగుణంగా తమ దర్శన సమయాలను ప్రణాళిక చేసుకోవాలని ఈవో శీనా నాయక్ కోరారు.పవిత్రోత్సవాల సందర్భంగా నిర్వహించే వివిధ వైదిక హోమాలు, జపాలు,మూల మంత్ర హవనములు తదితర కార్యక్రమాలకు దేవస్థానం సర్వసన్నద్ధమైంది.



## జగన్ మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లే

**గతంలో ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నిర్వహించిన స్థానిక ఎన్నికల ఒక ప్రహసనంగా, చట్టవ్యతిరేకంగా నిర్వహించబడ్డాయి**
**ఎన్నికల సమయంలో అనేక చోట్ల టీడీపీ అభ్యర్థులపై దౌర్జన్యకాండ, హింసాకాండ జరిపి అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేసిన అరాచక పాలన జగన్ ది**
**రాబోయే స్థానిక ఎన్నికల్లో ఒక్క పంచాయతీ కూడా ఏకగ్రీవం అవడానికి వీల్లేదు, ఏకగ్రీవం అయితే మీకు సీట్లు ఇవ్వనని నాయకులను బెదిరించడం జగన్ దివాలా కోరు రాజకీయాలకు నిదర్శనం**
**ఎమ్మెల్సీ వర్ల రామయ్య**

ప్రజాభూమి ప్రతినిధి, మంగళగిరి:
మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన మాటలు వింటుంటే ఆశ్చర్యం కలుగుతోందని ఎమ్మెల్సీ వర్ల రామయ్య ఎద్దేవా చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ ఒక్క పంచాయతీని కూడా ఏకగ్రీవం చేయకూడదని, ఎవరైనా ఏకగ్రీవం చేస్తే భవిష్యత్తులో అసెంబ్లీ టికెట్ ఇవ్వనని సొంత పార్టీ నాయకులను జగన్ బహిరంగంగానే బెదిరించడం విడ్డూరంగా ఉందన్నారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఎవరు గెలవాలి, ఎవరు ఓడాలి అనేది ప్రజలు నిర్ణయించాలి తప్ప.. పార్టీ అధినేతలు బెదిరింపులతో నిర్ణయించే విషయం కాదని అన్నారు. ఏకగ్రీవం చేస్తే టికెట్ ఇవ్వనని చెప్పడం ద్వారా జగన్ తన పార్టీ నాయకుల స్వేచ్ఛను, గ్రామ ప్రజల నిర్ణయాధికారాన్ని ప్రశ్నార్థకం చేస్తున్నారని విమర్శించారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో స్థానిక సంస్థల ఎన్నికలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా, చట్టవ్యతిరేక పరిస్థితుల్లో జరిగిన ఘటనలను ప్రజలు ఇంకా మర్చిపోలేదని రామయ్య అన్నారు. ఇప్పుడు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్న జగన్ ముందుగా తన గత పాలనలో జరిగిన స్థానిక ఎన్నికల తీరును ఒకసారి గుర్తు చేసుకోవాలని సూచించారు. జగన్మోహన్ రెడ్డిని సూటిగా ప్రశ్నిస్తున్నాం... మీరు ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నాలుగు విడతల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించారు. ఆనాడు ఎన్నికలు స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా జరిగాయా? ప్రతిపక్షాల నామినేషన్ పత్రాలను లాక్కొని, అభ్యర్థులను బెదిరించి, బలవంతపు ఏకగ్రీవాలు చేసుకున్న చరిత్ర మీది కాదా? పోలీసులను, అధికార యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకుని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన మీరు... ఇవాళ 'ఫ్రీ అండ్ ఫెయిర్' ఎన్నికల గురించి మాట్లాడటం హాస్యాస్పదం. గతంలో ప్రజాస్వామ్యాన్ని కాలరాసిన జగన్ రెడ్డి, ఇవాళ నీతులు మాట్లాడటం ప్రజలను మరోసారి మోసం చేయడానికేనని వర్ల రామయ్య స్పష్టం చేశారు.



గతంలో అధికారాన్ని అడ్డం పెట్టుకుని పంచాయతీ ఎన్నికల్లో దౌర్జన్యాలు, కిడ్నాపులు, బలవంతపు ఏకగ్రీవాలు చేసిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి... నేడు "ఎన్నికలు సజావుగా జరిగితే అన్నీ మనవే" అంటూ తమ కార్యకర్తలను పచ్చిగా మభ్యపెడుతున్నారని ఎమ్మెల్సీ వర్ల రామయ్య తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జగన్ సీఎంగా ఉన్నప్పుడు జరిగిన పంచాయతీ ఎన్నికల్లో నమోదైన అధికారిక కేసుల లెక్కలు చూస్తేనే ఒళ్లు గగుర్పొడుస్తుంది. 1,045 బలవంతపు నామినేషన్ల ఉపసంహరణలు, 182 ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు, కిడ్నాప్‌లు 48 భౌతిక దాడులు 160, బెదిరింపులు 241, 241 ఆస్తుల విధ్వంసాలు, 3 హత్యాయత్నాలు ఇలాంటి రక్తచరిత్రను సృష్టించిన జగన్ రెడ్డి నోటి వెంట 'ఫ్రీ అండ్ ఫెయిర్' అనే మాట రావడం హాస్యాస్పదం. రాష్ట్రంలో టీడీపీకి కోటీ 30 లక్షల మంది సభ్యులున్నారు. అలాంటి బలమైన పార్టీ అభ్యర్థులు నామినేషన్ వేయడానికి వస్తే ఇళ్లకు తాళాలు వేసి, కర్రలతో దాడులు చేసి అడ్డుకున్నారు. పుంగనూరులో 85 పంచాయతీలకు గాను 85 ఏకగ్రీవం పెద్దిరెడ్డి మనుషులు కర్రలతో పహారా కాసి చేసిన దౌర్జన్యం చేసి ఏకగ్రీవాలు చేశారు. మాచర్లలో 77 పంచాయతీల్లో 74 ఏకగ్రీవం, పులివెందుల (జగన్ సొంత నియోజకవర్గం)లో 108 గ్రామాల్లో 90 ఏకగ్రీవం, శ్రీకాళహస్తిలో 121లో 71 ఏకగ్రీవం, చంద్రగిరిలో 72లో 34 ఏకగ్రీవం, బనగా నపల్లె ప్రాంతాలలో భారీగా దౌర్జన్యపు ఏకగ్రీవాలు. కేవలం ఎనిమిది నియోజకవర్గాల్లోనే ఏకంగా 476 పంచాయతీలను బలవంతంగా ఏకగ్రీవం చేసుకున్న ఘనత జగన్‌ది. ఆనాడు నామినేషన్ పత్రాలను లాక్కొని చించేస్తుంటే, ప్రతిపక్ష నేతలను నిర్బంధిస్తుంటే అప్పటి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ 8 పేజీల సుదీర్ఘ లేఖ రాశారు. "ఇదేం ప్రభుత్వ పాలన? ఇదేం ఎన్నికల నిర్వహణ?" అని రాష్ట్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించింది వాస్తవం కాదా? నాడు ముఖ్యమంత్రిగా ఉండి ఇంతటి దారుణాలకు పాల్పడిన వ్యక్తి, నేడు "ఒక్క ఏకగ్రీవం జరిగినా టికెట్ ఇవ్వను" అంటూ మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించడమేనని వర్ల రామయ్య మండిపడ్డారు.

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో స్థానిక సంస్థల ఎన్నికలను రక్తసిక్తం చేసి, హత్యలు, కిడ్నాపులు, దాడులతో ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేసిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి... నేడు "ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికలు జరిగితే అన్నీ మనవే" అంటూ మాట్లాడటం విడ్డూరంగా ఉందని వర్ల రామయ్య తీవ్రస్థాయిలో మండి పడ్డారు. తెనాలిలో నామినేషన్ వేసేందుకు సిద్ధమైన అభ్యర్థి ఇంట్లోకి ఎక్సైజ్ పోలీసులు మారువేషంలో వెళ్లి, తప్పుడు లిక్కర్ బాటిళ్లు పెట్టి అక్రమ కేసులు బనాయించారు. నిమ్మాడలో అచ్చెన్నాయుడు ఇంటిపై అప్పటి వైసీపీ ఇన్‌ఛార్జ్ దువ్వాడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వందలాది మంది కర్రలు, కత్తులు, రాళ్లతో దాడి చేశారు. గొల్లలగుంట (తూర్పుగోదావరి)లో టీడీపీ సర్పంచ్ అభ్యర్థి సబ్బెల్ల పుష్పవతి భర్త శ్రీనివాస్ రెడ్డిని పట్టపగలే కిడ్నాప్ చేసి, మరుసటి రోజు అతికిరాతకంగా చంపేసి పొలాల్లో పడేశారు. విజయవాడ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో ఉన్న 60 ఏళ్ల మహిళా అభ్యర్థి కొండపనేని వాణి జుట్టు పట్టుకుని కిందకు లాగి కొడుతుంటే, పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారే తప్ప కనీసం ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయలేదు. నరసరావుపేట ఆర్డీవో కార్యాలయంలోనే టీడీపీ నేతలు, కార్యకర్తలపై యథేచ్ఛగా దాడి చేసి నామినేషన్ పత్రాలను చించేశారు. బత్తలపల్లె (అనంత పురం)లో ఎంపీటీసీ నామినే షన్లు వేయకుండా టీడీపీ అభ్యర్థులపై పోలీసుల సమక్షంలోనే కర్రలతో విరుచుకుపడి పత్రాలు ధ్వంసం చేశారు. తొండూరు (పులివెందుల)లో జగన్ సొంత నియోజకవర్గంలో జెడ్పీటీసీగా పోటీ చేయాలనుకున్న కదిరి అరుణమ్మ భర్తను ఊరి నుంచే తరిమేసి నామినేషన్ పత్రాలు చించివే శారు. మాచర్లలో పరిస్థితులను పరిశీలించేందుకు వెళ్లిన అప్పటి ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న, మాజీ ఎమ్మెల్యే బోండా ఉమాలపై తురకా కిషోర్‌లపై వైసీపీ గూండాలు కర్రలు, రాడ్లు, కత్తులతో హత్యాయత్నం చేసి కార్లను ధ్వంసం చేశారు. డీఎస్పీ రక్షణలో 30 కిలోమీటర్లు వెళ్లి ప్రాణాలు దక్కించుకోవాల్సిన దుస్థితి కల్పించారు. పోలీసులను అడ్డుపెట్టుకుని నామినేషన్లు చించేయడం, బలవంతపు ఉపసంహరణలు చేయిం చడం, ఫోర్జరీలు చేసి దౌర్జ న్యంగా ఏకగ్రీవాలు చేసుకోవడమే మీ ఘనత. మీ పాలన మొత్తం రాజ్యాంగ వ్యతిరేకంగా, ప్రజా స్వామ్య విరుద్ధంగా సాగింది. అలాంటి చరిత్ర ఉన్న మీరు, నేడు 'స్వేచ్ఛగా, న్యాయ బద్ధంగా ఎన్నికలు జరిగితే గెలుస్తాం' అంటూ మీ పార్టీ శ్రేణులను మభ్యపెట్టడం సిగ్గుచేటని విమర్శించారు. గతంలో చేసిన పాపాలు, సాగించిన రక్తచరిత్రను ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేదని, ఇప్పటికైనా జగన్ తన బూటకపు మాటలను మానుకోవాలని వర్ల రామయ్య హితవు పలికారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కనీస రాజకీయ అవగాహన లేదని, అసలు గ్రౌండ్ రియాలిటీ అంటే ఏంటో తెలియకుండా ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్‌ను చూసి చదవడం తప్ప ఆయనకు ఇంకేమీ చేతకాదని వర్ల రామయ్య ఎద్దేవా చేశారు. గత ఐదేళ్ల జగన్ హయాంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలన్నీ నకిలీవి, బూటకమైనవి, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన ప్రహసనాలు మాత్రమే. అక్రమాలు, అరాచకాలతో నెగ్గుకొచ్చిన జగన్ నేడు స్వేచ్ఛాయుత ఎన్నికల గురించి మాట్లాడుతుంటే నవ్వొస్తోంది. రాష్ట్ర ప్రజలెవరూ ఈ మోసగాడి మాటలను నమ్మే పరిస్థితుల్లో లేరు. ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు నేతృత్వంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు అత్యంత పారదర్శకంగా, సజావుగా, పూర్తి చట్టబద్ధంగా జరుగు తాయి. ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛగా ఓటు వేసే హక్కు, పోటీ చేసే అవకాశం కల్పిస్తాం. జగన్ పాలనలో జరిగిన "ఘనకార్యాలను" ప్రజలు గుర్తిస్తే వైసీపీకి ఓట్లు వేస్తారు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్డీయే కూటమి అందిస్తున్న సుపరిపాలనను చూసి ప్రజలు మాకు పట్టం కడతారు. ప్రజాతీర్పును గౌరవించే దమ్ముంటే ప్రజాక్షేత్రంలో తేల్చుకోవాలే తప్ప, పచ్చి అబద్ధాలతో ప్రజలను, సొంత కార్యకర్తలను మభ్యపెట్టడం మానుకోవాలని జగన్‌కు హితవు పలికారు.

# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

గురువారం 27 ఆగస్టు 2026


## వరదలను దృష్టిలో పెట్టుకొని రక్షణ చర్యలు చేపట్టిన రెవెన్యూ, పోలీస్ అధికారులు





**ప్రజాభూమి ప్రతినిధి–వేలేరుపాడు**

పెరుగుతున్న గోదావరి వరద పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని వేలేరుపాడు మండల పరిధిలోని వాగుల వద్ద ఎటువంటి ప్రాణ నష్టాలు జరగకూడదనే ఉద్దేశంతో రెవెన్యూ, పోలీస్ అధికారులు ఆధ్వర్యంలో పటిష్ట చర్యలు చేపట్టారు. ఈ విధంగా ఎద్దువాగు వంతెన పైకి నీరు చేరడంతో అటుగా ఎవరూ దాటకుండా పోలీస్, రెవెన్యూ శాఖల ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటును చేశారు. గత వరదల్లో ఈ విధమైన చర్యలు తీసుకోకపోవడం వలన ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయిన సంఘటన జరిగింది. మరల అటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా,ఈసారి భద్రాచలం వద్ద గోదావరి వరద 35 అడుగులు కు చేరుకునే సరికి ఈ వంతెన మునిగిపోవడం తో అధికారులు యంత్రాంగం ముందుగానే అప్రమత్తం అయ్యింది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్, ఎస్ఐ నవీన్ కుమార్ సిబ్బంది ఉన్నారు.

## సేవలను మరింత విస్తరించేందుకు సభ్యత్వం పెంచాలి




**ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు**

స్థానిక గ్రీన్‌సిటీలోని లయన్స్ భవన్‌లో లయన్స్ జిల్లా 316జి గ్లోబల్ యాక్షన్ టీం రివ్యూ సమావేశం జిల్లా గవర్నర్ లయన్ డాక్టర్ దశిక సుబ్బారావు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన గ్లోబల్ యాక్షన్ టీం ఏరియా లీడర్ ముల్పురి ఉపేంద్ర మాట్లాడుతూ వినూత్న ఆలోచనలు కలిగిన వారిని సంస్థలోకి ఆహ్వానించి సభ్యుల సంఖ్యను పెంచాలని సూచించారు. సభ్యత్వం పెరిగే కొద్దీ సంస్థ మరింత బలోపేతమై ప్రజలకు సేవలను విస్తృతంగా అందించగలమన్నారు.ఎల్.సి.ఐ.ఎఫ్. ఏరియా లీడర్ సి.హెచ్. కృష్ణంరాజు, మల్టిపుల్ ఎల్.సి.ఐ.ఎఫ్. కోఆర్డినేటర్ కాకరాల వేణుబాబు మాట్లాడుతూ సంస్థను ఆర్థికంగా బలోపేతం చేయడం ద్వారా హాస్పిటల్స్, కిడ్నీ డయాలసిస్ సెంటర్లు, నేత్ర వైద్యశాలలు, ఆర్వో ప్లాంట్లు వంటి శాశ్వత సేవా ప్రాజెక్టులకు మరిన్ని నిధులు తీసుకువచ్చి ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చున్నారు.జిల్లా గవర్నర్ డాక్టర్ దశిక సుబ్బారావు మాట్లాడుతూ జిల్లా 316జి తరపున సంస్థకు వీలైనంత విరాళాలు అందించడంతో పాటు నూతన సభ్యులను చేర్చుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ నాయకులు ఎన్.వి.వి.ఎస్.పాపారావు నాయుడు, అనిల్ కుమార్ జైన్, పూర్వ జిల్లా గవర్నర్లు వేమా కోటేశ్వరరావు, కే.వి. కిషోర్ కుమార్, వి. మురళీ మోహనరావు పాల్గొన్నారు.

## రాట్నాలమ్మ ఆలయ ప్రత్యేక పూజలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



**ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు**

రాట్నాలకుంటలోని రాట్నాలమ్మ అమ్మవారి దేవస్థానంలో ఈ నెల 28వ తేదీ శుక్రవారం శ్రావణ శుక్రవారం సందర్భంగా నిర్వహించనున్న ప్రత్యేక కుంకుమ పూజలు,మహా అన్న సమారాధన కార్యక్రమానికి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌ను ఆలయ కమిటీ నిర్వాహకులు,వేద పండితులు ఆహ్వానించారు.దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేకు వేద ఆశీర్వచనం అందించి, ఆహ్వాన పత్రికతో పాటు అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

**ప్రజా దర్బార్‌లో వినతుల స్వీకరణ**

దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన నిత్య ప్రజా దర్బార్‌లో పలువురు కూటమి నాయకులు, అధికారులు, ప్రజలు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికలు, మొక్కలు అందజేశారు.ఈ ఈ సందర్భంలో మానూర్ గ్రామానికి చెందిన టిడిపి నాయకులు చేబ్రోలు జాను వారి కుమారుని పుట్టినరోజు కేకు చింతమనేని బాలుడికి తినిపించి చిరంజీవిని ఆశీర్వదించారు.వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను ఎమ్మెల్యే స్వయంగా విని వినతులు స్వీకరించారు.సమస్యలను సత్వరమే పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## ఆశా వర్కర్‌పై వేధింపులు

### –డీసీఎం వెంకట్‌పై చర్యలు తీసుకోవాలి




**ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు**

ఆశా వర్కర్‌పై వేధింపులకు పాల్పడ్డ డీసీఎం వెంకట్‌పై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని శ్రామిక మహిళ సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ ఎం. నాగమణి,నాయకులు పి. భారతి డిమాండ్ చేశారు.సోమవారం సీఐటీయూ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. బ్యాంక్ ఖాతా మార్పు కోసం వచ్చిన భీమవరం ఆశా వర్కర్‌ను వెంకట్ అసభ్యకరంగా వేధించారని ఆరోపించారు.ఈ ఘటనపై భీమవరం పోలీసులు కేసు నమోదు చేశారని తెలిపారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు ఫిర్యాదు చేసి రెండు నెలలు గడిచినా ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని విమర్శించారు.జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని వెంకట్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.సమావేశంలో విమల, రంగమ్మ,శాంతి,తులసి, మాణిక్యం పాల్గొన్నారు.

# డోర్ టూ డోర్ ప్రచారం త్వరితగతిన పూర్తి చేయాలి

### టిడిపి మండల అధ్యక్షుడు అమరవరపు అశోక్



**ప్రజాభూమి ప్రతినిధి–వేలేరుపాడు**

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డోర్ టు డోర్ కార్యక్రమాన్ని పార్టీ నాయకులు కార్యకర్తలు విజయవంతంగా పూర్తి చేయాలని టిడిపి మండల అధ్యక్షుడు అమరవరపు అశోక్ పిలుపునిచ్చారు. బుధవారం వేలేరుపాడు మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన మండల పార్టీ సమావేశంలో మండల అధ్యక్షుడు అమరవరపు అశోక్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం రెండేళ్ల నమ్మకం సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఇంటికి వెళ్ళి వివరించాలని, డోర్ టూ డోర్ ప్రచార కార్యక్రమం త్వరితగతిన పూర్తి చేయాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అదేవిధంగా త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ వస్తుందని, ప్రతి వార్డు, ప్రతి పంచాయతీ గెలవాలని నాయకులు, కార్యకర్తలు అందరూ సమన్వయం చేసుకుని, ప్రతి గ్రామంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు అందరికీ వివరించాలని, బూత్ , యూనిట్, క్లస్టర్ ఇంచార్జీలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కట్టం రాంబాబు, ఐటీడీపీ ఏలూరు పార్లమెంట్ అధ్యక్షుడు శావిలి సుభాష్ చంద్రబోస్, కరుటూరీ క్రిష్ణ , కుక్కునూరు రాంబాబు, సోడే నాగేంద్రబాబు, నల్లసిరి త్రిమూర్తులు ,చాపర్ల శ్రీను, ఎండి నకిం, కుంజా విజయ్ ,గోపి పెంటారావు, కురిమెళ్ళ కృష్ణ , భేతి శ్రీను, భిరం అంజి, డాక్టర్ సలీం , కుక్కునూరు సత్తిబాబు, పద్దం రమేష్ ,సవలం రాధా కృష్ణ, కట్టి లక్ష్మణరావు, బంధం రాంబాబు, బెతి కిరణ్, సవలం సూరిబాబు, పొట్ల వీరబాబు సోడే సుధాకర్, సోడే రవి, పాయం వినోద్, జార్తి పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన మల్లారం గిరిజన యువత





**ప్రజాభూమి ప్రతినిధి–వేలేరుపాడు.**

వేలేరుపాడు మండలం మల్లారం గ్రామానికి చెందిన గిరిజన యువకులు క్రీడా స్ఫూర్తితో జాతీయస్థాయి క్రీడలకు ఎంపిక కావడం జరిగింది.విజయవాడ ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడా పోటీల్లో వేలేరుపాడు మండలం మల్లారం గ్రామానికి చెందిన యువ క్రీడాకారులు ప్రథమ స్థానాన్ని దక్కించుకున్నారు. దీంతోపాటు జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు. వచ్చే నెల 6 వ తేదీన కోయంబత్తూర్ లో జరిగే జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనున్నారు.గిరిజన క్రీడాకారులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొన్న హెల్త్ అసిస్టెంట్ కూరం ప్రసాద్ పలువురు గిరిజన యువ అధికారులకు విషయం తెలిపరచగా, క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో మేము సైతం అంటూ ముందుకు వచ్చిన అధికారులు,విజయవాడలో విధులు నిర్వహిస్తున్న డీఎస్పీ కుర్సం విజయ్ శేఖర్, ఏలూరు జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న కూరం రామరాజు, ఖమ్మం జిల్లాలో గ్రూప్ 1 ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న తాటి ప్రమోద్ సాయి, జీలుగుమిల్లి పీహెచ్‌సిలో విధులు నిర్వహిస్తున్న హెల్త్ అసిస్టెంట్ కూరం ప్రసాద్, వీరు నలుగురు కలిసి ఇచ్చిన 15000 వేల రూపాయలు నగదు ప్రోత్సాహాన్ని అందించి, క్రీడాకారులను అభినందించడం జరిగింది. క్రీడల ద్వారా ఉద్యోగ అవకాశాలు సాధించు కోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, యువకులు పాల్గొనడం జరిగింది.

# బీసీల ద్రోహి చంద్రబాబుకు బుద్ధి చెప్పండి

### రాష్ట్ర ప్రజలకు కంభం పిలుపు

**ప్రజా భూమి ప్రతినిధి–కామవరపుకోట**

వెన్నుపోటు కూటమి ప్రభుత్వానికి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పాలని చింతలపూడి నియోజకవర్గ వైసీపీ కన్వీనర్ కంభం విజయరాజు పిలుపు ఇచ్చారు. బుధవారం కామవరపుకోట చైతనా సెంటర్లో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కల్చరల్ విభాగం కార్యదర్శి సాయిన కనకరాజు కార్యాలయంలో మండల వైసీపీ అధ్యక్షులు రాయంకుల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన విలేకర్ల సమావేశంలో విజయరాజు మాట్లాడారు. చంద్రబాబు బీసీల ద్రోహి అని.. ఆయనకు బీసీలందరూ కలిసి బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. చంద్రబాబు బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అంటు మోసపు మాటలు చెపుతూ బీసీలను అక్రమ అరెస్టులు చేస్తూ అణగదొక్కుతున్నారని కంభం విమర్శించారు. వైసీపీ బీసీ నేతలు జోగి రమేష్, విడదల రజనీ, ఎమ్మెల్యే విరూపాక్ష, చింతాడ రవి, సీదిరి అప్పలరాజుతో పాటు గత ఎన్నికల్లో ఏలూరు నుంచి పోటీ చేసిన బీసీ యువనేత కారుమూరి సునీల్ కుమార్, తాజాగా ఆయన తండ్రి మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావును అక్రమంగా అరెస్టు చేశారంటూ ఆయన మండిపడ్డారు. జగన్ సీఎంగా ఉన్నప్పుడు 11 మంది బీసీలకు మంత్రి పదవులతో పాటు 11 మంది రాజ్యసభ ఎంపీల్లో ఏకంగా 4 గురు బీసీ నేతలకు రాజ్యసభ పదవులు ఇచ్చారని.. ఇవన్నీ చూసి అయినా బీసీలు అందరూ తమకు ఎవరి వల్ల నిజమైన న్యాయం జరుగుతుందో ? గమనించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పేరుతో రైతులను జాబ్ కేలండర్ పేరుతో యువతను మోసం చేసిందన్నారు. ఆడబిడ్డ నిధిని అటకెక్కించిన చంద్రబాబు, 20 లక్షల ఉద్యోగాలు అంటూ ఊదరగొడుతూ



దగా డీఎస్సీతో పరీక్షలు రాయని వారికి ఉద్యోగాలు కట్టబెట్టి నిరుద్యోగుల గొంతు కోశారని విమర్శించారు. నియోజకవర్గ ప్రజలు అందరూ స్థానిక ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులకు పట్టంకట్టి కూటమి ప్రభుత్వానికి ఈ స్థానిక ఎన్నికల నుంచే చెక్ పెట్టాలని విజ్ఞప్తి చేశారు. అంతకు ముందు మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించారు. చివరగా పార్టీ కార్యకర్త కాళాబత్తుల ప్రశాంత్ కుమార్ పుట్టిన రోజు వేడుకలు పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో నిర్వహించారు. ఈ సమావేశంలో రాయంకుల సత్యనారాయణ, వైఎస్ ఎంపీపీ తమ్మిశెట్టి గిరిజ నాగసరస్వతీ, సాయిన కనకరాజు, తమ్మిశెట్టి సుబ్రహ్మణ్యం, మెదంకి చిన్న, బొల్లు సత్యనారాయణ, ప్రసాదరెడ్డి, దేవరపల్లి రామ్మోహన్ రావు (బుజ్జన్న), సిరిశెట్టి సిద్ధిరాజు, భీమిరెడ్డి వెంకన్నబాబు, నానాది సాగర్ కిరణ్, మెరుగు బాబూరావు, కాళాబత్తుల ప్రశాంత్, గుర్రాల రవితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**పరామర్శలు**

మండలంలో ఇటీవల మృతిచెందిన పలువురు కుటుంబాలను విజయరాజు పరామర్శించారు. విలేకరి పాపారావు మాతృమూర్తి వరలక్ష్మి మృతి చెందగా పాపారావు కుటుంబాన్ని, జోగడిగూడెంకు చెందిన గుమ్మళ్ల లక్ష్మీనారాయణ మృతితో ఆయన కుమారుడు శ్రీనును, ఇటీవల మృతి చెందిన మగతల సాయి కుటుంబాన్ని పరామర్శించి రు. 5 వేల ఆర్థికసాయం అందజేశారు.

# ఊపొందుకున్న ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం.

**ప్రజాభూమి ప్రతినిధి–వేలేరుపాడు.**

వేలేరుపాడు మండలంలోని పలు గ్రామాలలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ఊపందుకుంది. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు అమరవరపు అశోక్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడంతో వారంతా పార్టీ కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించటం సాయంత్రానికే కనపడింది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో నూటికి నూరు శాతం తెలుగుదేశం బలపరిచిన వారు మాత్రమే విజయం సాధించాలనిన్నా



దృక్పథంతో ప్రతి ఒక్కరూ పనిచేయాల్సిందిగా అధ్యక్షుడు పిలుపునిచ్చారు. ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టు ముశీప్పు పరిధిలోని వేలేరుపాడు మండలంలోని నిర్వాసితులకు తెలుగుదేశం ప్రభుత్వం మాత్రమే సంపూర్ణ న్యాయం చేయగలదన్న విషయాన్ని ఈ సందర్భంగా లేవనెత్తాలని పేర్కొన్నారు. గతంలోనూ ప్రస్తుతం ఆర్ అండ్ ఆర్ పరిహారాలు, భూ నష్టపరిహారాలు, పునరావాసం లో కాలనీల నిర్మాణం తదితర అంశాల్లో తెలుగుదేశం ఎంతగానో పనిచేస్తుందని ప్రతి ఒక్కరికి గుర్తు చేయాల్సిన బాధ్యత టిడిపి శ్రేణులపై ఉందన్నారు. మున్ముందు సైతం 45 కాంటూరులో ఖాళీ చేయాల్సిన గ్రామాలకు సైతం తెలుగుదేశం పార్టీ మాత్రమే సంపూర్ణ న్యాయం చేయగలదన్న విషయాన్ని, గ్రామాలలోని ప్రజల దృష్టికి తీసుకు వెళ్లాల్సిందిగా అధ్యక్షుని పిలుపుమేరకు అదే స్ఫూర్తితో పార్టీ క్యాడర్ పనిలో దిగింది.

# పబ్లిక్ హాలిడే రోజు కూడా విద్యాసంస్థలు..

### విద్యాశాఖ అధికారి లోపం కనబడుతుంది..

**ప్రజా భూమి ప్రతినిధి–కూనవరం..**

మండలంలోని ప్రైవేట్ విద్యాసంస్థలు వారి ఆధిపత్యాన్ని నిరూపించుకోవడం కోసం ఒకరి తో ఒకరు పోటీ పడటం సాధ్యం కానీ పబ్లిక్ హాలిడేను కూడా సెలవు దినం ప్రకటించ కుండా పిల్లలపై మానసిక ఒత్తిడిని కలిగించి వారు కనీసం పండగ సెలవులను కూడా ఇవ్వకుండా వారిపై విద్యా వ్యవస్థ కొరడా చూపించడం ఏమిటి అని విద్యార్థి తల్లిదం డ్రులు ఆరోపిస్తున్నారు మండల కేంద్రంలో ఉన్న విద్యాశాఖ కార్యాలయంలో ఉన్న విద్యా శాఖ అధికారి పర్యవేక్షణ లోపం పొట్ట వచ్చినట్టు కనబడుతుందని మండల వ్యవస్థ లోని ఒక ప్రాథమిక విద్యాశాఖ అధికారి నిర్వాకం గురించి ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు కావున సంబంధిత ఉన్నత అధికారులు సెలవు దినాలలో కూడా విద్యావ్యవస్థలను నడిపిస్తున్న విద్యావ్యవస్థలపై వారిపై చర్య తీసుకోవాలని మండల ప్రజలు పిల్లల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

# సెప్టెంబర్ తొలి వారం నుంచి కొత్త పింఛన్లు

### ఏలూరు జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే బడేటి చంటి



**ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు**

సెప్టెంబర్ తొలి వారం నుంచి అర్హులైన వారికి నూతన పింఛన్ల మంజూరు ప్రక్రియ ప్రారంభిస్తామని జిల్లా టీడీపీ అధ్యక్షులు, ఎమ్మెల్యే బడేటి చంటి తెలిపారు.ఏలూరులోని జిల్లా టీడీపీ కార్యాలయంలో బుధవారం జరిగిన జిల్లా పార్టీ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన డోర్‌టు డోర్ కార్యక్రమంలో కొత్త పింఛన్ల కోసం ప్రజల నుంచి పెద్దఎత్తున విజ్ఞప్తులు వచ్చాయని తెలిపారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వచ్చే నెల తొలి వారం నుంచి పింఛన్ల ప్రక్రియ చేపడతామన్నారు. తాగునీటి సమస్య పరిష్కారానికి, హౌసింగ్ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు.త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.



# ఏడు వారాల వెంకన్న మొక్కు తీర్చుకున్న కొవ్వూరు ఎమ్మెల్యే కుటుంబం

### కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని అష్టోత్తర పూజలో పాల్గొన్న కుటుంబ సభ్యులు.

**ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట**

కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారిని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులు బుధవారం భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. స్వామివారికి చేసిన ఏడు వారాల మొక్కును పూర్తి చేసుకున్న సందర్భంగా ఆలయంలో నిర్వహించిన అష్టోత్తర పూజా కార్యక్రమంలో వారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను ఆలయ మర్యాదలతో సత్కరించి, స్వామివారి చిత్రపటంతో పాటు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు.

ప్రజాభూమి

కాకినాడ, తూర్పుగోదావరి

గురువారం 27 ఆగస్టు 2026



## గురువులకే పరీక్షగా మారిన టెట్ పరీక్షలు

# అవమానకరంగా మారాయని ఆవేదన

### అందరికీ 40 శాతం అర్హత పెట్టాలని డిమాండ్

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగం పొందాలంటే మొదటిసారి ఎంట్రన్స్ టెస్ట్ లో ర్యాంకు రావాలి, అనంతరం ఉపాధ్యాయ కోర్సులు రెండు మూడు ఏళ్ల పాటు కోర్సు పూర్తి చేయాలి. కోర్సు పూర్తయ్యాక అనంతరం పరీక్షల్లో ఉత్తీర్ణత కావాలి.మళ్లీ ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగం పొందాలంటే డీఎస్సీ లో ర్యాంకు తెచ్చుకుని,ఆపై ఇంటర్వ్యూ అర్హత సాధించి ఉపాధ్యాయ ఉద్యోగం పొందాలి. ఆ తర్వాత ఉద్యోగం జాయిన్ అయిన తర్వాత కూడా అప్పుడప్పుడు ట్రైనింగ్ క్లాసులు తీసుకుంటుంటారు.ఇలా నిరంతరం విద్యా బోధన తర్ఫీదు పొందుతుంటారు. ఇన్ని సంవత్సరాల పాటు విద్యాబోధన కాలంలో ఎంతో సర్వీస్ కాలం పూర్తి చేసి బోధనలో అపార అనుభవం ఏటేటా పొందుతుంటారు. అయితే వీరికి మళ్ళీ టెట్ అనే పరీక్ష అనగా టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ పెట్టడం పట్ల ఉపాధ్యాయ వర్గాల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఎంతో అనుభవం పొందిన వారికి మళ్లీ ఈ టెట్ పరీక్షలు ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఎక్కడో మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో కొందరు అన్ క్వాలిఫైడ్ టీచర్ల కారణంగా పెట్టిన టెట్ పరీక్షలు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే తెలుగు రాష్ట్రాల్లో ఉపాధ్యాయులకు కూడా అన్వయించడం తగదని మరికొందరు విమర్శిస్తున్నారు. కొందరు 50 ఏళ్లు దాటిన వారికి కూడా ఇలాంటి పరీక్షలు రాయాలని నిబంధన పెట్టడం పూర్తిగా అవమానకరంగానే భావిస్తున్నట్లు తెలుస్తోంది. వయస్సు 50 పైబడిన ఉపాధ్యాయులు ఈ టెట్ పరీక్షలు కారణంగా బిపి,షుగర్ వ్యాధులతో బాధపడుతూ ఒక్కోసారి గుండెపోటు గురవుతున్నామని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బోధనలో సామర్థ్యం చూడాలి గాని ఎలాంటి ప్రయోజనం లేని ఇలాంటి పరీక్షలు పెట్టడం దురదృష్టకరమని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఎంతో భోధన లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులకు ఒకవేళ ఇటువంటి పరీక్షలు తప్పనిసరి అయిన పక్షంలో అందరికి 35- 40 మార్కులు ఉత్తీర్ణతకు కొలమానం పెట్టాలి గాని ఒక్కో సామాజివర్గానికి ఏకంగా 90 మార్కులు రావాలని పెట్టడం మరీ దురదృష్టకరమైన విషయంగా మరికొందరు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ టెట్ల పుణ్యమంటూ ఉపాధ్యాయులు సెలవులు పెట్టడంతో విద్యార్థులకు బోధన ఆటంకం ఏర్పడి తరచూ తరగతులు జరగకుండా విద్యార్థులకు విద్యాబ్యాసం నష్టం కలుగుతుందని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మరో వైపు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**మిగిలిన ఉద్యోగులకు లేని ఇబ్బందులు మాకేంటని ఆవేదన:**

రాష్ట్రవ్యాప్తంగా ఐఏఎస్ ఉద్యోగులు, పోలీసు, రెవెన్యూ, మండల పరిషత్, వ్యవసాయ శాఖ, పురపాలక సంఘం, గ్రామపంచాయతీ తదితర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు కూడా



తమతోపాటే జీతం తీసుకుంటున్నారని కానీ వారంతా ఒక్కసారి ఉత్తీర్ణతై ఉద్యోగంలో చేరతారని, వారికి ఎందుకు పదేపదే మాకు ఇచ్చిన మాదిరిగా ట్రైనింగ్లు, టెట్ వంటి సామర్థ్యం పరీక్ష లు పెట్ట డంలేదని మరికొందరు ప్రశ్నిస్తున్నారు. ఉద్యోగులందరి ని సమానంగా చూడా లి కధా అని ప్రశ్నిస్తున్నారు. కొందరికి ఒక న్యాయం మరికొందరికి మరి ఒక న్యాయమా అంటున్నారు.కొందరికి రిటైర్ అయిపోయే ముందు కూడా ఇలాంటి పరీక్షలు రాయమనడం, అది కంప్యూటర్ అలవాటు లేని తరుణంలో ఆ వయసు లో ఇబ్బంది పెట్టడం, చాలా విచారకరమని, దారుణంగా అవమానం పాలు చేయడమే తప్ప ఇదేమీ కాదని మరి కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధిక ఇన్ సర్వీస్ పొందిన ఉద్యోగులకు టెట్ పరీక్షలు విధానం మిగిలిన డిపార్ట్మెంట్ల ఉద్యోగులు మాదిరిగా రద్దు చేయాలని ఉపాధ్యాయ వర్గాలు కోరుతున్నాయి.

**తమిళనాడు మాదిరిగా ఏపీలో కూడా తీర్మానం చేయాలి :ఎస్ టి యూ అధ్యక్షులు, భవాని**



ప్రసాద్

2010 ఆగస్టు 23 కంటే ముందు నియమితులైన ఉపాధ్యాయలకు టెట్ నుండి శాశ్వత మినహాయింపు ఇవ్వాలని కోరుతూ ఏకగ్రీవంగా ఆర్ టి ఈ 2009 సెక్షన్ 23 ను సవరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ తమిళనాడు శాసనసభ తీర్మానాన్ని ఆమోదించినట్లు ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం కూడా టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని ఎస్ టి యు పట్టణ పాలకొల్లు శాఖ అధ్యక్షులు రాయపూడి భవాని ప్రసాద్ కోరారు.

**అర్హత మార్కులను 40% కి తగ్గించాలి:ఎస్ టి యూ పట్టణ ప్రధాన కార్యదర్శి :రాజకుమార్**

ప్రత్యేక టెట్ లో ఇన్ సర్వీసు ఉపాధ్యాయులకు ఎటువంటి మినహాయింపులు ఇవ్వలేదని, ఉపాధ్యాయులు చాలా ఆందోళన తో ఉన్నారని, అర్హత మార్కులను 40% కి తగ్గించాలని ఎస్ టి యూ పాలకొల్లు పట్టణ ప్రధాన కార్యదర్శి రాజకుమార్ డిమాండ్ చేశారు.

### వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్న కొవ్వూరు ఎమ్మెల్యే



ప్రజాభూమి ప్రతినిధి-కాకినాడ

కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారిని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. వారు స్వామివారి కి చేసిన ఏడు వారాల మొక్కును పూర్తి చేసుకుని అష్టోత్తర పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని మరియు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## పశ్చిమ బెంగాల్ తీరంలో ఏడుగురు మత్స్యకారులు సురక్షితం

- మత్స్యకారుల కుటుంబాలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన ఏడుగురు మత్స్యకారులు పశ్చిమ బెంగాల్ తీరంలో సురక్షితంగా ఉన్నట్లు నిర్ధారణ అయిందని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ తెలిపారు. మత్స్యకారుల క్షేమ సమాచారం తెలియడంతో వారి కుటుంబ సభ్యులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు.ఆగష్టు 3వ తేదీన ఓడలరేవు నుంచి సముద్ర వేటకు వెళ్లిన ఏడుగురు మత్స్యకారులు ప్రయాణిస్తున్న బోటులో



సాంకేతిక సమస్య తలెత్తడంతో పశ్చిమ బెంగాల్ తీరానికి చేరుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. మత్స్యకారుల ఆచూకీ కోసం జిల్లా యంత్రాంగం, మత్స్యశాఖ అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టగా, వారు అక్కడ క్షేమంగా ఉన్నట్లు నిర్ధారణ అయిందన్నారు.బోటు యజమాని సోదరుడు భవానీ ప్రసాద్‌తో అధికారులు మాట్లాడి మత్స్యకారుల వివరాలను నిర్ధారించినట్లు తెలిపారు. మత్స్యకారుల ఆచూకీ కోసం ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం చేపట్టిన సమన్వయ చర్యలతో వారి క్షేమ సమాచారాన్ని తెలుసుకోగలిగామని కలెక్టర్ పేర్కొన్నారు.మత్స్యకారులను పశ్చిమ బెంగాల్ నుంచి స్వస్థలానికి సురక్షితంగా తీసుకువచ్చేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇందుకోసం సంబంధిత అధికారులతో నిరంతరం సమన్వయం చేస్తున్నామని పేర్కొన్నారు. మత్స్యకారుల భద్రత, సంక్షేమానికి జిల్లా యంత్రాంగం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ తెలిపారు. మత్స్యకారులు స్వస్థలానికి చేరుకునే వరకు అవసరమైన అన్ని చర్యలను పర్యవేక్షిస్తామని ఆయన స్పష్టం చేశారు.

## పట్టణాలు ధీటుగా గ్రామాలు అభివృద్ధి

### రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు

నూజివీడు మండలం మిట్టగూడెం నుండి అన్నారావుపేట వరకు, అన్నవరం నుండి వెంకటాయపాలెం ఓగిరాల తండా వరకూ బుధవారం రూ 5.06 కోట్లతో రహదారులు అభివృద్ధికి భూమిపూజలు, శంకుస్థాపన శిలాఫలకాన్ని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆవిష్కరించారు.ముందుగా గ్రామ ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని మంత్రి కొలుసు పార్థసారథి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ పట్టణాలు ధీటుగా గ్రామాలు అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టిందని తెలిపారు.లోటు బడ్జెట్ ఉన్నను డబుల్ ఇంజన్ సర్కారులో అభివృద్ధి, సంక్షేమానికి నిధులు కొరత లేదని,రెండు చిన్న గ్రామాల్లో రూ 5.06 కోట్లతో రహదారుకు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని



అన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో నూజివీడు నియోజక వర్గానికి గ్రామీణ రహదారులకు అభివృద్ధికి ప్రత్యేక నిధులు రూ 14 కోట్లు, పంచాయతీ రాజ్ శాఖ సీసీ రహదారులకు రూ 148 కోట్లు, ఆర్‌డబి శాఖ ద్వారా రూ 40 కోట్లతో పనులు పూర్తి చేసుకుంటున్నామని అన్నారు. అభివృద్ధి, నాణ్యతలో నిర్లక్ష్యానికి తావులేదని, నిర్ణీత సమయంలోగా పూర్తిచేసి ప్రజలకు వాడుక లోకి తీసుకురావాలని ఆదేశించారు. నూజివీడు నియోజకవర్గాన్ని అభివృద్ధి, సంక్షేమంలో ఆదర్శంగా నిలబెట్టడమే తన లక్ష్యమని, ప్రజలు రుణం తీర్చుకునేందుకు రాత్రింబవళ్లు అనే తేడా లేకుండా కష్టపడి పనిచేస్తున్నానని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించి, రాష్ట్ర అభివృద్ధికోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు. ప్రతి రూపాయి ప్రజలకు ఉపయోగపడేలా అభివృద్ధి పనులుపై నిరంతర పర్యవేక్షణ చేస్తున్నామని, ప్రజా ధనంతో చేపడుతున్న పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. గత ఐదేళ్లలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమాన్ని గాలికి వదిలేశారని, కూటమి ప్రభుత్వంలో జరుగుచున్న కార్యక్రమాలకు ఓర్వలేక అడ్డుతగులుతున్నారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో విధ్వంసం ప్రధానంగా కనిపించగా, కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. పరిపాలన దక్షతగల ముఖ్యమంత్రి చంద్రబాబు తోడుగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉన్నారని వీరికి తోడుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహాయ సహకారాలతో రాష్ట్రం అన్ని రంగాలలో ముందుకు సాగుతుందని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖలు అధికారులు, పట్టణ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు, కూటమి నాయకులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నవరంలో అడ్డదారి దర్శనాలపై భక్తుల ఆవేదన

- గైడ్స్‌తో సూపరింటెండెంట్ కుమ్మక్కయ్యారంటూ ఆరోపణలు..
- గంటల తరబడి క్యూలైన్లలో భక్తుల నిరీక్షణ

ప్రజాభూమి ప్రతినిధి-అన్నవరం

ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో దర్శనాల నిర్వహణపై భక్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాధారణ భక్తులు గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉండాల్సి వస్తుండగా, కొంతమందిని మాత్రం అడ్డదారి లో స్వామివారి దర్శనానికి తీసుకెళ్తున్నారంటూ భక్తులు ఆరోపిస్తున్నారు.ముఖ్యంగా కొంతమంది గైడ్స్ తో దేవస్థానం సూపరింటెండెంట్ కుమ్మక్కై ప్రత్యేక మార్గం ద్వారా దర్శనం చేయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలపై దేవస్థానం అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. చిన్నపిల్లలను వెంట తీసుకుని వచ్చిన కుటుంబాలు, వృద్ధులు, మహిళలు గంటల తరబడి క్యూలైన్లలో నిలబడి దర్శనం కోసం వేచి ఉండాల్సి వస్తోందని భక్తులు వాపోతున్నారు. ఒకవైపు సాధారణ భక్తులకు క్యూలైన్లలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతుండగా, మరోవైపు పలువురు ఎలాంటి నిరీక్షణ లేకుండా అడ్డదారిలో దర్శనం చేసుకుంటున్న దృశ్యాలు కనిపిస్తున్నాయని వారు చెబుతున్నారు."మేము పిల్లలు, వృద్ధులతో గంటల తరబడి క్యూలో నిలబడాలి. మరికొందరిని మాత్రం అడ్డదారిలో తీసుకెళ్లి వెంటనే దర్శనం చేయిస్తున్నారు. ఇది ఏ విధమైన న్యాయం?" అంటూ భక్తులు ప్రశ్నిస్తున్నారు.దర్శనాల విషయంలో అందరికీ సమానమైన విధానం అమలు చేయాలని, ప్రత్యేక పరిచయాలు లేదా పలుకుబడి ఉన్నవా



రికి మాత్రమే అడ్డదారి సౌకర్యం కల్పించకూడదని భక్తులు కోరుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, దివ్యాంగులు వంటి వారికి నిబంధనల ప్రకారం ప్రాధాన్యత ఇవ్వడాన్ని ఎవరూ తప్పుపట్టడం లేదని, అయితే సాధారణ భక్తుల హక్కులను దెబ్బతీసే విధంగా అనధికారికంగా ప్రత్యేక దర్శనాలు కల్పిస్తే మాత్రం చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.అన్నవరం దేవస్థానానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచే కాకుండా దేశవ్యాప్తంగా భక్తులు తరలివస్తుంటారు. ఇలాంటి ప్రముఖ పుణ్యక్షేత్రంలో దర్శనాల విషయంలో పారదర్శకత పాటించాల్సిన బాధ్యత దేవస్థానం అధికారులపై ఉందని భక్తులు పేర్కొంటున్నారు.విలేకరుల పేరుతోనైనా, ఇతర పలుకుబడితోనైనా నిబంధనలకు విరుద్ధంగా అడ్డదారి దర్శనాలు జరుగుతున్నాయా? అనే అంశంపై దేవస్థానం ఉన్నతాధికారులు విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. సాధారణ భక్తులకు ఒక న్యాయం.. పలుకుబడి ఉన్నవారికి మరో న్యాయమా? అంటూ భక్తులు ప్రశ్నిస్తున్నారు. దర్శన వ్యవస్థపై వస్తున్న ఆరోపణలకు దేవస్థానం అధికారులు తక్షణమే స్పందించి, భక్తులందరికీ సమానంగా దర్శన సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

### ప్రతి ఒక్కరూ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వైసీపీ కార్యకర్తలు, సభ్యులు శక్తివంచన లేకుండా పనిచేయాలని వి.ఆర్. పురం వైసీపీ వైస్ ప్రెసిడెంట్ బంధం రాజు పిలుపునిచ్చారు. బుధవారం రామవరం పంచాయతీ పరిధిలోని సోములగూడెం గ్రామంలో వైసీపీ నాయకులు మాడి ముత్యాలరావు అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వైసీపీ మాజీ సర్పంచ్, సీనియర్ నాయకులు పిట్టా రామారావు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి పంచాయతీలో వైసీపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా కష్టపడి పనిచేయాలని అన్నారు. ప్రతి కార్యకర్త సమష్టిగా పనిచేస్తే భారీ మెజారిటీతో అధిక స్థానాలను గెలుచుకునే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. రాబోయే పంచాయతీ ఎన్నికల్లో మండలంలోని ప్రతి పంచాయతీలో వైసీపీ జెండా ఎగరడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు కోటం జయరాజు, ఆసు లక్ష్మణరావు, పులి ధర్మరాజు, గంపెనపల్లి చైతన్య, కుంజ నాగేశ్వరరావు, రమేష్ సోల, వీర్రాజు సోల, మేకల నరసింహారావు, ఆసు గోపాలరావు, ముత్యాల సింగరాజు, మురళి సోడి, ముడివి రామారావు, సవలం దుర్గయ్య, సోడి దుర్గాప్రసాద్, ఉయిక రాజబాబు, కుంజ రవి, సరియం మూతయ్య, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

### జాబ్ క్యాలెండర్ ప్రకటించిన కూటమి ప్రభుత్వం .

-కృతజ్ఞతలు తెలిపిన డాక్టర్ చప్పిడి.



ప్రజాభూమి ప్రతినిధి-కాకినాడ.

ఇచ్చిన మాట ప్రకారం జాబ్ క్యాలెండర్ ప్రకటించిన కూటమి పార్టీ అధినేతలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్కి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ కి రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మేరకు బుధవారం ఆయన కూటమి శ్రేణులతో కలిసి కాకినాడరూరల్ మండలం ఇంద్ర పాలెం గ్రామం 14వ బూత్ లో కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాలు రెండు సంవత్సరాల్లో జరిగిన అభివృద్ధి సంక్షేమం ఇంటింటికి వెళ్లి తెలియజేయడం జరిగింది కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు పిల్లి వెంకటరమణమ్మ వరలక్ష్మి తదితరులు పాల్గొని జయప్రదం చేశారు ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ ముందుకు తీసుకు వెళుతున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలంతా ఆశీర్వదించాలని త్వరలోనే పదివేల పైగా ఉద్యోగాలు ప్రకటన విడుదలవుతుంది కాబట్టి పిల్లలంతా పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని ఈ సందర్భంగా సూచించారు.

### ఘనంగా ఈద్-ఎ-మిలాద్-ఉన్-నబీ వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి-విశాఖ

మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన పవిత్ర 'ఈద్-ఎ-మిలాద్-ఉన్-నబీ' వేడుకలు స్థానిక పరిసర ప్రాంతాల్లో అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో ముగిశాయి. చిన్నపాలెం, పెదపాలెం, ఇస్లాంపేట, దేవాడ మరియు అశ్రఫ్ నగర్ గ్రామాల్లో ముస్లిం సోదరులు ఎంతో ఉత్సాహంతో, భక్తిశ్రద్ధలతో ఈ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అన్ని గ్రామాలు పచ్చటి తోరణాలు, రంగురంగుల విద్యుత్ కాంతులు మరియు పతాకాలతో శోభాయమానంగా విలసిల్లాయి.

**మిలాద్-ఉన్-నబీ పండుగ విశిష్టత:**

ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం రబీ-ఉల్-అవ్వల్ నెల 12వ తేదీన మహ్మద్ ప్రవక్త జన్మించారు. సమాజంలో శాంతి, సహనం, దయ మరియు మానవతా విలువలను పెంచి పోషించాలని ఆయన చాటిచెప్పారు. అనాథలను, పేదలను ఆదుకోవడం, తోటి మానవులను ప్రేమించడమే నిజమైన ధర్మమని ఆయన బోధించారు. ప్రవక్త చూపించిన సన్మార్గాన్ని, ఆయన బోధనలను స్మరించుకుంటూ ప్రతి ఒక్కరూ ఈ రోజున ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.

**గ్రామాలలో శోభాయమానంగా సాగిన వేడుకలు:**

ఉదయం నుంచే ఈ ఐదు గ్రామాలలోని మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు (దుఆ) నిర్వహించారు. మత పెద్దలు ప్రవక్త జీవిత విశేషాలను, ఆయన అందించిన శాంతి సందేశాలను వివరించారు. అనంతరం చిన్నపాలెం, పెదపాలెం, ఇస్లాంపేట, దేవాడ, అశ్రఫ్ నగర్ వీధుల గుండా ఐక్యతా మిలాద్ ర్యాలీలు అత్యంత అంగరంగ వైభవంగా సాగాయి. చిన్నారులు, యువకులు, పెద్దలు ఉత్సాహంగా పాల్గొని ప్రవక్త దివ్య సందేశాలను చాటిచెప్పారు. ప్రవక్త బోధనల ప్రకారం సేవా దృక్పథంతో పలు ప్రాంతాల్లో విస్తృత స్థాయిలో దానధర్మాలు చేశారు. ఐదు గ్రామాల పరిధిలో పేదలకు, సామాన్యులకు భారీగా అన్నదానం మరియు వస్త్రదాన కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక ప్రజలందరూ ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ సర్వమానవ సౌభ్రాతృత్వాన్ని చాటిచెప్పారు.

## వాల్మీకి మహర్షి దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన



ప్రజాభూమి, హిందూపురం టౌన్

మండల పరిధిలోని మిట్టమీదపల్లి గేట్ లో బుధవారం వాల్మీకి మహర్షి దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి సురేంద్ర, పిఏలు వీరయ్య, బాలాజీల ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, హిందువుల ఆరాధ్య దైవం శ్రీరాముని చరిత్రను రామాయణ రూపంలో ప్రపంచానికి చాటి చెప్పిన వాల్మీకి మహర్షి దేవాలయం నిర్మించడం స్ఫూర్తిదాయకమన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక వైపు పయనించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ బేవనహళ్లి ఆనంద్, టిడిపి మండల కన్వీనర్ హెచ్. ఎన్.రాము, మాజీ జెడ్పిటిసి ఆదినారాయణ, మాజీ ఎంపిటిసి ఆంజనేయులు, వాల్మీకి కుల పెద్దలు చిన్న నరసింహప్ప, వెంకటరమణ ప్ప, క్రిష్టప్ప, రామాంజనప్ప, శ్రీరాములు, రమేష్, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మిలాద్ ఉన్ నబీ పవిత్ర పండుగ మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని జరుపుకుంటారు



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

పురష్కరించుకొని మిలాద్ ఉన్ నబీ పవిత్ర పండుగ సందర్భంగా అనంతపురం నగరంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న రాష్ట్ర ముతవల్లిల సంఘం అధ్యక్షులు అల్హాజ్ కె.యం. షకీల్ షఫీ మిలాద్ ఉన్ నబీ పండుగ అందరికీ సంతోషాన్ని అందిచాలని కొరుకుంటూ రాష్ట్ర ప్రజలకు మరియు హిందూ, ముస్లిం సోదర సోదరీమణులందరికి ఈద్ మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలియజేశారు. సప్తగిరి సర్కిల్ ఈద్గా మసీదు నుంచి టవర్ క్లాక్ మీదుగా ఆర్ట్స్ కాలేజ్ శ్రీకంఠం సర్కిల్ పాతూర్ మార్కెట్ మీదుగా కలెక్టర్ ఆఫీస్ వరకు ఊరేగింపుగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో నగర డి.ఎస్.పి ఎం. చంద్రశేఖర్, ఖాజీ అబ్దుల్ మజీద్, మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్ మొహిద్దిన్, నగర మాజీ మేయర్ వసీం, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దాదా గాంధీ, మాజీ జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ రిజ్వాన్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ మహబూబ్ బాషా, మాజీ కార్పొరేటర్లు సైఫుల్ల బేగ్, మదని ఇసాక్, ఆవాజ్ కమిటీ అధ్యక్షులు వలి, కాంగ్రెస్ నాయకులు ఎం.ఎం.డి.ఏ. ఇమామ్, శర్మస్ వలి, మానవ హక్కుల జాకీర్, ఐ.ఎం.ఎం బాషా, కె. బాబాజీ, డాన్ సాదిక్ షేక్ నూర్ బాబా, షేక్ షాకీర్ ముస్లిం మత పెద్దలు ముస్లిం సోదరులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మానవాళి శ్రేయస్సు కోసం కృషి చేసిన కారణజన్ముడు మహ్మద్ ప్రవక్త

### మిలాద్ ఉన్ నబీ సందర్భంగా పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం నగరంలోని పలు దర్గాల్లో ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ప్రవక్త బోధనలను పాటించాలని ఎమ్మెల్యే సూచన మానవళి శ్రేయస్సు కోసం కృషి చేసిన కారణజన్ముడు మహమ్మద్ ప్రవక్త అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. మిలాద్ ఉన్ నబీ సందర్భంగా బుధవారం ఆయన నగరంలోని పలు



దర్గాలను సందర్శించారు. ముందుగా పాతూరులోని బంగారువీధిలో ఉన్న శ్రీ సయ్యదా మాసుమా బీబీ సాహెబా, సారాన్ బీబీ సాహెబా దర్గాకు వెళ్లారు. అక్కడ ముస్లిం సోదరులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. దర్గాలో ఆయన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఆసార్ దర్గాను దర్శించుకున్నారు. అక్కడ జరిగిన ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగరంలోని ముస్లిం సోదరులకు ఆయన మిలాద్ ఉన్ నబి శుభాకాంక్షలు తెలియజేశారు. మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని మిలాద్ ఉన్ నబీగా జరుపుకుంటారని ప్రవక్త బోధించిన శాంతి, సోదరభావం, మానవత్వం, పరస్పర సహకారం వంటి విలువలను గుర్తు చేశారు. ప్రవక్త బోధనలను పాటిస్తూ శాంతి, సోదరభావంతో జీవించాలని సూచించారు. శాంతియుత సమాజం కోసం మహ్మద్ ప్రవక్త కృషి చేశారని ఆయన సూచించిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. ఈ కార్యక్రమంలో బళ్లారి రోడ్ లో కార్ మేళా దాదు, భాష, సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లన్నీ గుంతల మయం. ఇబ్బంది పడుతున్న వాహనదారులు

ప్రజాభూమి, పుట్లూరు. పుట్లూరు మండలంలోని వివిధ గ్రామాలకు వెళ్లే రగదారులన్నీ గుంతల మయంగా మారాయి. దీనికి తోడు రోడ్లకు ఇరువైపులా కంపచెట్లు ఏపుగా పెరగడంతో వాహనదారులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా నారాయణరెడ్డి పల్లె నుండి చాలా వేముల కు వెళ్లే దారి, పుట్లూరు నుంచి తక్కల్లపల్లి, తక్కలపల్లి నుండి పోతిరెడ్డిపల్లికి వెళ్లే దారి, పోతిరెడ్డిపల్లి నుండి గాండ్లపాడు, తిమ్మాపురం వెళ్లే ప్రధాన రహదారులన్నీ గుంతల మయంగా మారడంతో ప్రయాణకులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 2010 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆయా రోడ్లు వేశారు. అప్పటినుండి ఇప్పటివరకు మరమ్మత్తులు చేయకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి గుంతల మయంగా మారిన రోడ్లను మరమ్మత్తు చేయవలసిందిగా ఆయా గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

## ప్రవక్త అడుగు జాడల్లో నడుద్దాం -మిలాదున్ నబీ వేడుకల్లో మౌలానాలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

మహమ్మద్ ప్రవక్త సూచించిన అడుగు జాడల్లో అందరూ నడిచి కులమతాలకు అతీతంగా అంద రికి సహాయ సహకారాలు అందించాలని మౌలానాలు సూచించారు. మహమ్మద్ ప్రవక్త జన్మదినోత్సవం పురస్కరించుకుని బుధవారం పట్టణంలో మిలాద్-ఉన్-నబీ వేడుకలు ఎంతో వైభవంగా జరిగాయి. మేళాపురం జమియా మసీదు కమిటీ, ముక్కడిపేట గౌసియా మసీదు కమిటీ, రహమత్ పురం ఆహాలే సున్నతుల్ జమాత్ కమిటీల ఆధ్వర్యంలో ముస్లీం సోదరులు పవిత్ర మైన మక్కా, మదీనాల నమూనాలతో పురవీధుల్లో వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లీం సోదరులు అల్లాహు అక్బార్, యార సూలల్లాహ్, నారే హైదరి...యా అలి..యా అలి అనే నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ సర్కిల్ లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిం చారు. అంతకు ముందు మౌలానాలు, ఆహాలే సున్నతుల్ జమాత్ అధ్యక్షులు మహాబూబ్ దౌలా, అబ్దుల్ రెహమాన్, ఆర్ఎంఎన్ షఫీవుల్లాలు మాట్లా డుతూ, ప్రజలను మంచి మార్గంలో నడవాలని శాంతి సందేశం ఇచ్చిన గొప్ప వ్యక్తి మహమ్మద్ ప్రవక్త అన్నారు. ఆయన చూపిన ప్రవచనాలు ప్రతి ఒక్కరూ ప్రేమ, కరుణ, సహనం, శాంతితో కలిగి జీవించాలని ఆకాంక్షించారన్నారు. ఆయన ప్రవచనాలను మరవకుండా ఉండకూడదని పెద్దలు ఈ రోజున మిలాద్ ఉన్ నబి వేడుకల ద్వారా ఆయన సందేశాన్ని ప్రతి ఒక్కరికి తెలిపేలా ఆయన సందేశాన్ని ప్రతి ఒక్కరూ అర్ధం చేసుకుంటారని ముస్లిం సోదరులతో ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. మౌలానాలు షాహీద్ రజా, అబ్దుల్ రజాక్ సాహేబ్ లు మిలాదున్ నబీ వేడుకలు గురించి వివరించారు. అనంతరం మౌలానాలు ప్రత్యేక పార్ధన గీతాన్ని ఆలపించి దువా చేశారు. ఈ కార్యక్రమంలో గౌసియా మసీదు ముతవల్లి రహమతుల్లా సేట్, ఫారూఖ్ సేట్, ఆహాలే సున్నతుల్ జమాత్ కమిటీ కోశాధికారి షబ్బీర్, రఫీక్ సేట్, మేళాపురం జామీయ ముతవల్లి సాదిక్ వలి, సాని ముతవల్లి, ఖాజీ అల్లాబకష్, సెక్రటరీ సయ్యద్ షాబుద్దీన్, జాయింట్ సెక్రటరీ దాదా మహమ్మద్, ట్రెజరర్ బాబా ఫక్రుద్దీన్, సాబ్జాన్, సయ్యద్ నజీర్ అహమద్, నౌషాద్, పెద్ద ఎత్తున ముస్లీం సోదరులు పాల్గోన్నారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రోషన్ అలీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ సర్కిల్ లో అందరికి శీతల పానీయాలు అందించారు. పలువురు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐలు అబ్దుల్ కరీం, జనార్ధన్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.

## గురుకుల పాఠశాలలో కలకలం

### -19 మంది విద్యార్థులకు అస్వస్థత -రక్త, నీటి శాంపిల్స్ సేకరణ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఏకంగా 19 మంది విద్యార్థులు అస్వస్థతకు గురికావడం శ్రీ సత్యసాయి జిల్లాలో కలకలం సృష్టించింది. హిందూపురం నియోజకవర్గం హిందూపురం మండలం మలుగూరులోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల బాలుర పాఠశాలలో పలువురు విద్యార్థులకు సోమవారం కడుపునొప్పి, విరేచనాలు, జ్వరం వంటి లక్షణాలు కనిపించాయి. ఒకేసారి పెద్ద సంఖ్యలో విద్యార్థులు అనారోగ్యానికి గురికావడంతో పాఠశాల యాజమాన్యం అప్రమత్తమై వైద్యాధికారులకు సమాచారం అందించింది. పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు సమాచారం ఇవ్వడంతో మెడికల్ ఆఫీసర్ జయంత్‌నాయక్ ఆధ్వర్యంలో పాఠశాలలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించగా 19 మందిలో విరేచనాలు, కడుపునొప్పి, జ్వరం వంటి లక్షణాలు ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. దీంతో ముందుజాగ్రత్త చర్యగా అస్వస్థతకు గురైన విద్యార్థులను పాఠశాల లోనే ప్రత్యేకంగా ఉంచి (ఐసోలేట్ చేసి) చికిత్స అందిస్తున్నారు. అయితే మంగళవారం రాత్రి ప్రసాద్‌నాయక్ అనే విద్యార్థికి పలుమార్లు విరేచ నాలు కావడంతో పరిస్థితిని గమనించిన ఉపాధ్యా యులు వెంటనే అతడిని హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువచ్చారు. అక్కడ వైద్యులు పరీక్షలు నిర్వహించి చికిత్స అందించారు. ప్రస్తుతం విద్యార్థి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ సునీల్, హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అప్తాబ్, డిప్యూటీ ఎంపీడీఓ శివకుమార్ బుధవారం పాఠశాలను సందర్శించారు. అస్వస్థత కు గురైన విద్యార్థులను పరిశీలించడంతోపాటు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. విద్యా ర్థులకు అందుతున్న వైద్య సేవలు, పాఠశాలలో తీసుకుంటున్న ముందుజాగ్రత్త చర్యలపై అధికారులను ఆరా తీశారు. విద్యార్థులు అస్వస్థతకు గురికావడానికి గల కారణాలను తెలుసుకునేందుకు అధికారులు పలు రకాల నమూనాలను సేకరిం చారు. విద్యార్థుల నుంచి రక్త నమూనాలు, పాఠశాలలోని తాగునీటి నుంచి నీటిభ శాంపిల్స్, అనారోగ్యానికి గురైన విద్యార్థుల నుంచి స్టూల్ శాంపిల్స్‌ను సేకరించి పరీక్షలకు పంపారు. ముఖ్యంగా ఒకేసారి పలువురికి కడుపునొప్పి, విరేచనాలు, జ్వరం వంటి లక్షణాలు కనిపిం చడంతో ఆహారం, తాగునీరు తదితర అంశాలపై కూడా అధికారులు దృష్టి సారించారు. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు పేర్కొన్నారు. అయితే వాటర్, స్టూల్ శాంపిల్స్ పరీక్షల నివేదికలు రావాల్సి ఉందని తెలిపారు. ఆ నివేదికలు అందిన తర్వాత విద్యా ర్థులు అస్వస్థతకు గురికావడానికి అసలు కారణం ఏమిటన్నది స్పష్టమయ్యే అవకాశం ఉంది. విద్యా ర్థుల ఆరోగ్య పరిస్థితిని వైద్య సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తున్నారని అధికారులు తెలిపారు.

## వైభవంగా లక్ష్మీనరసింహస్వామి విగ్రహ పునఃప్రతిష్ఠ





ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మున్సిపల్ పరిధిలోని శ్రీకంఠపురం అరుంధతినగర్‌లో దాతల సహకారం, దేవాదాయ ధర్మాదాయ శాఖ నిధులతో నూతనంగా నిర్మించిన శ్రీ ప్రసన్న లక్ష్మీనరసింహస్వామి దేవాలయ పునఃప్రతిష్ఠ, నూతన విగ్రహాల ప్రాణప్రతిష్ఠ మహోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తుల కోలాహలం, వేదమంత్రోచ్ఛారణల నడుమ జరిగిన ఈ మహోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. గత మూడు రోజులుగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గంగాపూజ, గణపతి పూజ, నవగ్రహ హోమాలు తదితర వైదిక కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం బుధవారం తెల్లవారు జామున బ్రహ్మ ముహూర్తంలో ప్రధాన పునఃప్రతిష్ఠ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆశేష భక్తజన సందోహం నడుమ వేదపండితులు వేదమంత్రాలను పఠిస్తూ శ్రీ ప్రసన్న లక్ష్మీనరసింహస్వామి, లక్ష్మీదేవి మూలవిరాట్లకు ప్రాణప్రతిష్ఠ నిర్వహించారు. అదేవిధంగా గణపతి, నాగదేవతల విగ్రహాలకు కూడా ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని వీక్షించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసింది. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత సహాయకులు డాక్టర్ సురేంద్ర, బాలాజీ, వీరయ్య, సీనియర్ నాయకులు కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, రమేష్, ప్రెస్ వెంకటేష్, తిమ్మయ్య, శివయ్య, మంగేష్, కదిరప్ప, వెంకటేష్, గిరీష్‌కుమార్, చంద్ర, సతీష్, రఘు తదితరులు పాల్గొన్నారు. బీజేపీ నాయకులు పార్థసారథి, వరప్రసాద్, శంకర్, జనసేన నాయకులు నిమ్మకాయల రాము, శ్రీకాంత్ తదితరులు హాజరయ్యారు. ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి, అధ్యక్షులు ఉదయ్‌కుమార్, ఆదెప్ప, గంగప్ప, మేకల నరసింహప్ప, నరసింహమూర్తి, సాయి, రామాంజప్ప, నారాయణప్ప తదితరులు కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించిన దాతలు, గ్రామ పెద్దలు, రాజకీయ నాయకులను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## దళితవాడల అభివృద్ధికి రూ.5 కోట్లు

### -ఎమ్మెల్యే బాలకృష్ణ చొరవతో నిధులు మంజూరు -మొత్తం రూ.14 కోట్లకు చేరిన కేటాయింపులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని దళితవాడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తాజాగా రూ.5 కోట్ల నిధులు మంజూరు చేసిందని ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య తెలిపారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. దళితవాడల అభివృద్ధికి నిధులు మంజూరు చేయడంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రత్యేక చొరవ చూపారని, ఇందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితుల అభ్యున్నతి, సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని వీరయ్య పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో దళితులకు సంక్షేమ పథకాలు దూరం చేశారని, దళితులపై దాడులు జరిగాయని ఆయన ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం దళితవాడల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు దళితుల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి చర్యలు చేపడుతోందన్నారు. హిందూపురం నియోజకవర్గంలో దళితవాడల అభివృద్ధికి ఎమ్మెల్యే బాలకృష్ణ గతంలో రూ.7 కోట్లు కేటాయించేలా కృషి చేశారని వీరయ్య తెలిపారు. సుమారు మూడు నెలల క్రితం మరో రూ.2 కోట్లు మంజూరు చేయించారని, తాజాగా రూ.5 కోట్లు మంజూరు కావడంతో బాలకృష్ణ ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన తర్వాత దళితవాడల అభివృద్ధికి మొత్తం రూ.14 కోట్ల నిధులు సమకూరినట్లు తెలిపారు. దళితవాడల అభివృద్ధి, దళితుల సంక్షేమంపై ఎమ్మెల్యేకు ఉన్న చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమన్నారు. దళితులకు రాజకీయంగా సముచిత స్థానం కల్పించేందుకు కూడా ఎమ్మెల్యే బాలకృష్ణ కృషి చేస్తున్నారని వీరయ్య తెలిపారు. నియోజకవర్గానికి రాష్ట్రస్థాయిలో దళితులకు రెండు ఉన్నత పదవులు దక్కేలా కృషి చేశారని, తద్వారా దళితుల పట్ల తనకున్న అభిమానాన్ని, నిబద్ధతను చాటుకున్నారన్నారు. రానున్న రోజుల్లోనూ దళితులు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా ఎదిగేందుకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. దళితవాడల అభివృద్ధి, దళితుల సంక్షేమానికి ఎమ్మెల్యే బాలకృష్ణ కట్టుబడి ఉన్నారని వీరయ్య స్పష్టం చేశారు. తాజాగా మంజూరైన రూ.5 కోట్లతో దళితవాడల్లో అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టి మౌలిక వసతులను మరింత మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ డీఈ రమేష్‌కుమార్, పట్టణ అధ్యక్షులు వెంకటేష్, రూరల్ మండల కన్వీనర్ హెచ్ఎన్ రాము, మాజీ కౌన్సిలర్లు సతీష్‌కుమార్, శశికళ, నాయకులు మోదా శివకుమార్, ఆర్ఎంఎస్ షఫీవుల్లా, అమర్‌నాథ్, ఐటీడీపీ రామాంజనేయులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు రవికుమార్, గణేష్, మూర్తి, పట్టణ ప్రధాన కార్యదర్శి దుర్గా నవీన్, తెలుగు యువత, మైనార్టీ సెల్, బీసీ సెల్ అధ్యక్షులు భార్గవ్, అన్వర్, ఎన్బీకే రాజు, కొట్నూరు నాగభూషణం, అనిల్, వెంకటేశ్వరరెడ్డి, అబుబకర్ తదితరులు పాల్గొన్నారు.

## దయనీయ స్థితిలో చారిత్రక సంపద

### -స్మారక చిహ్నాలను రక్షించుకోవడం అందరి బాధ్యత

### -చరిత్ర అధ్యయన కారుడు సిద్దగిరి శ్రీనివాస్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

చరిత్ర మన ముందుతరాల జీవన విధానాన్ని, నాటి సమాజపు స్థితిగతులను తెల్పడమే గాక భవిష్యత్‌ఆ తరాలకు దిక్సూచిలా తోడ్పడుతుందని ఉపాధ్యాయులు, చరిత్ర అధ్యయన కారుడు, అభ్యుదయ రచయితల సంఘం జిల్లా అధ్యక్షులు, రచయిత సిద్ధగిరి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల్లో చరిత్రపట్ల, చారిత్రక ఆధారాలపట్ల అవగాహన లేకపోవడం వల్ల చారిత్రక శాసనాలు ,నిర్మాణాలు నిరాదరణకు గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. హిందూపురం తాలూకా లేపాక్షి మండలం మానెంపల్లి చెరువు లోతట్టు వద్ద ఉన్న శివాలయం 11 వందల సంవత్సరాల చరిత్ర గల శిలా శాసనం అవమానకర స్థితిలో చెరువులో పారవేయబడిందని వాపోయారు. ఇందులో భాగంగా బుధవారం ఆయన ఆ ప్రదేశాన్ని సందర్శించి శాసనాన్ని పరి శీలించి, ఆ శిలా శాసనాన్ని రక్షించాలని గ్రామస్థులకు విన్నవించినప్పటికీ ఫలితం లేకపోయిందని పేర్కొన్నారు. మానేం పల్లి చెరువుకట్టపై గల ఈశ్వర దేవాలయం వద్ద స్థాపించిన ఈ శిలా శాసనం 1912 లో పురావ స్తు శాఖచే ఈ శాసనము నమోదు చేయ బడిందని (ఏఆర్.నెం. 592, 1922) ఈశాసనం నోళంబ పల్లవరాజు అయ్యపదేవుని పాలనను తెలియజేస్తుం దని , పురుషయ్య కుమారుడు బోరయ్య, ఎడమూరు కు చెందిన గాముండలు, పన్నాసిగలు రాజు అయ్యప్ప దేవుని నుండి బహుమతిని పొందినట్లు తెలియ జేస్తుందని, దుగ్గాచారి అయనతడు ఈ శాసనం చెక్కాడని,9వ శతాబ్దపు చరిత్ర గలిగిన ఈ శాసనం దయనీయ స్థితిలో ఉండటం చాలా బాధాకరమని, పురావస్తు శాఖ అధికారులు తగు చర్యలు తీసుకుని స్మారక చిహ్నాలను పరిరక్షిం చాలని బాధ్యత అందరిపైనా ఉంటుందన్నారు.

# అవినాష్ రెడ్డి జన్మదిన సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రికి బీపీ మిషన్ల వితరణ



ప్రజాభూమి,పులివెందుల యంగ్ అండ్ డైనమిక్ లీడర్ కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి 43వ జన్మదినం (ఆగస్టు 27) పురస్కరించుకొని ముందస్తుగా పులివెందుల ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో బుధవారం సేవా కార్యక్రమం నిర్వహించారు. పులివెందుల పట్టణంలోని కడప రోడ్డు సమీపంలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కాలేజీలో వైకాపా నాయకులు హృషి కేశవ రెడ్డి (లోమడ), చిన్నా (పులివెందుల)ఆధ్వర్యంలో బీపీ మిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తొండూరు మండల అధ్యక్షుడు వైఎస్ మదన్ మోహన్ రెడ్డి, సింహాద్రిపురం మండల కన్వీనర్ దేవిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లె కిషోర్ హాజరై ఆసుపత్రి డాక్టర్లకు బీపీ ఆపరేటింగ్ మిషన్లను అందజేశారు. అనంతరం ఎంపీ అవినాష్ రెడ్డి ముందస్తు జన్మదిన కేక్ కట్ చేసి వైద్యులు, సిబ్బందికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడే నాయకుడు అవినాష్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, రాజకీయాల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో దాసరి ఈశ్వరయ్య, లోమడ రాజబాబు, గంగరాజు, మహేష్, శ్రీకాంత్, భరత్, ప్రశాంత్, అస్సేన్, ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు, డిప్యూటీ సూపరింటెండెంట్లు, నర్సులు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ క్రీడా దినోత్సవం.. ఆర్కే వ్యాలీ ట్రిపుల్ఐటీ విద్యార్థులకు అవకాశం

## - ప్రధానితో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొనే అవకాశం



ప్రజాభూమి, వేంపల్లె

జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఈ నెల 27న నిర్వహించనున్న ప్రత్యేక వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొనే అవకాశం ఆర్కే వ్యాలీ ట్రిపుల్ఐటీ క్రీడా విద్యార్థులకు లభించడం గర్వకారణమని ట్రిపుల్ఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ విజయ్ ప్రకాష్ తెలిపారు. మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని ఏటా ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఈ నెల 27న ప్రధానమంత్రి దేశవ్యాప్తంగా సుమారు 1,600 ప్రాంతాల నుంచి పాల్గొనే 8 లక్షలకుపైగా యువతను ఉద్దేశించి వర్చువల్‌గా ప్రసంగించనున్నారు. దేశంలోని యువ క్రీడాకారులను ఒకే వేదికపైకి తీసుకురావడం కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే విద్యార్థులతో డైరెక్టర్ ప్రొఫెసర్ విజయప్రకాష్ సమావేశమై దిశానిర్దేశం చేశారు. క్రమశిక్షణ, సమయపాలన, క్రీడాస్ఫూర్తి, ఆత్మవిశ్వాసంతో కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. ప్రధానమంత్రి కార్యక్రమంలో పాల్గొనే అవకాశం విద్యార్థుల ప్రతిభకు గుర్తింపుతో పాటు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగడానికి స్ఫూర్తినిస్తుందని తెలిపారు. విద్యతోపాటు క్రీడలకు ప్రాధాన్యం ఇస్తూ విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు ట్రిపుల్ఐటీ చేస్తున్న కృషికి ఈ అవకాశం నిదర్శనమని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ఐటీ పరిపాలన అధికారి డా. పి. రవికుమార్, జాతీయ సేవా సంస్థ కార్యనిర్వహణ అధికారి డా. డి. కోనప్ప, శారీరక విద్య విభాగం అధిపతి రమణారెడ్డి, క్యాంపస్ నిర్వహణ అధికారి ఓబయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూ హెల్పింగ్ హాండ్స్ సేవా సంస్థ విద్యార్థులు దివ్యాంగులకు గృహోపకరణాలు వితరణ

## నిస్వార్థ సేవకురాలు మదర్ థెరిసా స్ఫూర్తిప్రదాత

## - ప్రొఫెసర్ శేష మహేశ్వరమ్మ



ప్రజాభూమి,పులివెందుల

విశ్వమాత మదర్ థెరిసా 116వ జయంతిని పురస్కరించుకుని పులివెందుల పట్టణంలోని ముద్దనూరు రోడ్డు సమీపంలో ఉన్న వికలాంగుల కమ్యూనిటీ భవనంలో బుధవారం సేవా కార్యక్రమం నిర్వహించారు. జేఎన్టీయూ హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేఎన్టీయూ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శేష మహేశ్వ రమ్మ, కళాశాల ఆంగ్ల విభాగాధిపతి, హెల్పింగ్ హ్యాండ్స్ కోఆర్డినేటర్ డా. సాంబయ్య హాజరయ్యారు. వారు మదర్ థెరిసా చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మదర్ బర్త్ డే కేక్ కట్ చేసి దివ్యాంగులకు అందించారు. తదనంతరం హెల్పింగ్ హ్యాండ్స్ విద్యార్థులు సమకూర్చిన 25 మంది దివ్యాంగులకు గృహోపకరణాలు (హాట్ బాక్సులు) పంపిణీ చేశారు. స్వీట్లు, పండ్లు కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వికలాంగుల నెట్ వర్క్ ఆధ్వర్యంలో శేష మహేశ్వరమ్మ, సాంబయ్యలను దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. డా. సాంబయ్య మాట్లాడుతూ.. 1910 ఆగస్టు 26న యుగోస్లేవియాలో జన్మించి కలకత్తా మురికివాడల్లో నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపిన మదర్ స్థాపించిన మిషనరీస్ ఆఫ్ చారిటీస్ నేటికీ 123 దేశాల్లో సేవలు అందిస్తోందని, ఆమెకు నోబెల్ శాంతి బహుమతి, భారతరత్న, సెయింట్ హుడ్ లభించడం భారతీయులందరికీ గర్వకారణమని అన్నారు. కార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు డా. ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, టైలరింగ్ టీచర్ మల్లీశ్వరి, జిమ్ ట్రైనర్ వినయ్ కుమార్, హెల్పింగ్ హ్యాండ్స్ విద్యార్థులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

# రాయచోటి సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్ ల విజిట్:"

ప్రజాభూమి ప్రతినిధి, రాయచోటి:రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారంగా చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయధికారి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జి .రామ గోపాల్ సూచనల మేరకు గౌరవ సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఎస్.బాబా ఫక్రుద్దీన్ వారు రాయచోటి సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్ లను విజిట్ చేయడం జరిగినది. రిజిస్టర్లను పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యతను తెలియజేశారు, జైలు లోపల ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయము, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టము, ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు, ఉచిత న్యాయ సహాయమును సద్వినియోగం చేసుకోవాలి అన్నారు, తగు సూచనలను సలహాలను ఇవ్వడం జరిగినది. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది. ఏవైనా సమస్యలుంటే రాయచోటి మండల న్యాయ సేవా సమితిని మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడప ను సంప్రదించవచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్, రాయచోటి సబ్ జైలు సూపరింటెండెంట్, ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటరీలు మరియు ఖైదీలు పాల్గొన్నారు



# మానవత్వం పరిమళించిన మహా మనీషి మదర్ తెరిసా

## - మానవ సేవే మాధవ సేవగా భావించిన మహోన్నత మానవతామూర్తి
## - ఏపీసీసీ మీడియా చైర్మన్ డా. ఎన్. తులసి రెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె

మానవత్వం పరిమళించిన మహా మనీషి మదర్ తెరిసా అని రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి కొనియాడారు. బుధవారం వేంపల్లిలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మదర్ తెరిసా 116వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ.. మానవ సేవే మాధవ సేవగా భావించిన మహోన్నత మానవతామూర్తి మదర్ తెరిసా అని అన్నారు. ప్రార్థించే పెదాల కన్నా సేవ చేసే చేతులు మిన్న అని తన సేవల ద్వారా నిరూపించారని తెలిపారు. కుష్ఠ వ్యాధిగ్రస్తుల కోసం శాంతినగర్ కాలనీలు, భిక్షాటన చేసేవారు, నిరాశ్రయుల కోసం ప్రేమ్ నివాసాలు, అనాథ శిశువుల కోసం శిశు సదన్‌లు ఏర్పాటు చేసి వారికి అండగా నిలిచారని పేర్కొన్నారు. దరిద్ర నారాయణుల్లో, అనాథల్లో భగవంతుడిని దర్శించిన మదర్ తెరిసా జీవితం అందరికీ ఆదర్శం, అనుసరణీయం, స్ఫూర్తిదాయకం, మార్గదర్శకమని అన్నారు. ఈ కార్యక్రమంలో తులసి రెడ్డి సతీమణి నర్రెడ్డి అలివేలమ్మ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, రవీంద్రనాథ్ రెడ్డి, నాగరాజు, రమణ తదితరులు పాల్గొన్నారు.

# పులివెందులలో జలజీవన్ మిషన్ పూర్తి - కూటమి ప్రభుత్వం వేగం

## వైసీపీ ప్రచారానికి అధికారిక లెక్కలే సమాధానం - టీడీపీ ఇన్ చార్జ్ బీటెక్ రవి



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల నియోజకవర్గంలో చివరి ఇంటి వరకు తాగునీరు అందించాలనే లక్ష్యంతో చేపట్టిన జలజీవన్ మిషన్ పనులను కూటమి ప్రభుత్వం పూర్తి చేసిందని టీడీపీ వర్గాలు పేర్కొన్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పం, సీఎం చంద్రబాబు నాయకత్వం, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారం, పులివెందుల టీడీపీ ఇన్ చార్జ్ బీటెక్ రవి ప్రత్యేక చొరవతో పనులు వేగవంతం అయ్యాయని తెలిపారు. పులివెందుల జలజీవన్ మిషన్ మొత్తం అంచనా వ్యయం సుమారు రూ. 400 కోట్లు. 31-03-2024 నాటికి వైసీపీ హయాంలో కేవలం రూ.182 కోట్లు మాత్రమే ఖర్చు చేసి 40% పనులు మాత్రమే పూర్తి చేశారని, అప్పటికి పార్నపల్లె - కర్ణపాపాయపల్లె వరకు కేవలం 15 కి.మీ పైప్ లైన్ మాత్రమే వేశారని వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 01-04-2024 నుండి పెండింగ్ పనులకు వేగం పెంచి, భూ సమస్యలను ఆర్డీఓ ఆధ్వర్యంలో పరిష్కరించి నియోజకవర్గం మొత్తం టైల్ ఎండ్ వరకు పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. జలజీవన్ పై వైసీపీ చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని, ఆర్డబ్ల్యూఎస్ అధికారిక లెక్కల ప్రకారం వారి హయాంలో 40% మాత్రమే పూర్తయ్యాయని, ప్రచారం కాదు పూర్తి చేసిన పనులే కనిపిస్తున్నాయని స్పష్టం చేశారు.

# నిరాశ్రయులకు దుప్పట్ల పంపిణీ

## ఎంపీ అవినాష్ రెడ్డికి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు




ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని జయమ్మ కాలనీలో ఉన్న నిరాశ్రయుల వసతి గృహంలో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి 43వ ముందస్తు జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్సీపీ పులివెందుల నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు వి. రామ లక్ష్మణ రెడ్డి, తొండూరు మండల యువ నాయకులు కంచర్ల ఆది కేశవరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చిన్నప్ప, తొండూరు మండల అధ్యక్షుడు రవీంద్రారెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు పార్నపల్లె కిషోర్ ముఖ్య అతిథులుగా హాజరై నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం ఎంపీ అవినాష్ రెడ్డి 43వ ముందస్తు జన్మదిన కేక్ కట్ చేసి నిరాశ్రయులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజా సేవకే అంకితమై నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్న ఎంపీ అవినాష్ రెడ్డి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఉండాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పద్మనాభరెడ్డి, రవి, అరుణ్ రెడ్డి, సుకుమార్, రఫీ, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి జేఏసీ కృషి

ప్రజాభూమి, సిద్ధవటం: జిల్లా కేంద్రంగా పరిపాలన కొనసాగిన సిద్ధవటంలో ప్రజా సమస్యలు పరిష్కారం కాక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండల జేఏసీ అధ్యక్షులు బండారు రాజగోపాలయ్య తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని శ్రీ సాయి హైస్కూల్ ప్రాంగణంలో జేఏసీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్ధవటం బస్టాండ్ కూడలిలో మహిళల కోసం టాయిలెట్లు, బాత్రూం సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, ఆర్టీసీ బస్సుల నిలుపుదలకు పాత ప్రభుత్వ వైద్యశాల భవనాన్ని కేటాయించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి దృష్టికి సమస్యలను తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. అలాగే గ్రామ శివారులోని అటవీ శాఖ ఫారెస్ట్ చెక్‌పోస్ట్‌ను తొలగించే విషయాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. రాత్రి 10 గంటల తర్వాత చెక్‌పోస్ట్ కారణంగా వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం జేఏసీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో జేఏసీ జనరల్ సెక్రటరీ పాలెం నారాయణ, కోశాధికారి బసెట్టి సుబ్రహ్మణ్యం, శ్రీ సాయి హైస్కూల్ కరస్పాండెంట్ పోలు వెంకటసుబ్బయ్య, బీసీ సెల్ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి జి.సిద్దయ్య, జేఏసీ సభ్యులు మల్లు వెంకటసుబ్బారెడ్డి, కొట్టే రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# మదర్ థెరెసా 110వ జయంతి సందర్భంగా ఘన నివాళులు



ప్రజాభూమి పోరుమామిళ్ల :

మదర్ థెరెసా 110వ జయంతిని పురస్కరించుకొని పోరుమామిళ్లలోని బ్లెస్స్ బ్రయాన్ హోంనందు అనాథ పిల్లల సమక్షంలో కేక్ కట్ చేసి మదర్ థెరెసాకు ఘన నివాళులు అర్పించారు. మదర్ థెరెసా ఆశయాలను స్మరించుకుంటూ ఆమె సేవా స్ఫూర్తిని కొనసాగించేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పోరుమామిళ్ల జడ్పీటీసీ ముత్యాల ప్రసాద్ మాట్లాడుతూ, విదేశీయురాలైనప్పటికీ మదర్ థెరెసా భారతదేశంలో ఎన్నో విశిష్టమైన సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారని అన్నారు. మదర్ థెరెసా జయంతి సందర్భంగా ఆమె పేరు మీద స్థాపించబడిన మదర్ థెరెసా ఫౌండేషన్లో అనాథ పిల్లలతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. మదర్ థెరెసా ఫౌండేషన్ చైర్మన్ డా. చిత్తా రవి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, సేవకు ప్రతిరూపంగా నిలిచిన మదర్ థెరెసా స్ఫూర్తితో 2005లో ఈ ఫౌండేషన్‌ను స్థాపించామని తెలిపారు. అనంతరం 2012లో అనాథాశ్రమాన్ని ఏర్పాటు చేసి, అనాథ పిల్లల సంరక్షణతో పాటు విద్య, వైద్యం, మహిళా సాధికారత, పేదలకు సహాయం వంటి అనేక సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నామని చెప్పారు. మదర్ థెరెసా ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం తమకు ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎల్ఎఫ్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆధురి ఆరోగ్య రాణి, ఫౌండేషన్ కో-చైర్మన్ చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి, ట్రెజరర్ ప్రజల రెడ్డి, మాజీ వైస్ సర్పంచ్ రుద్రవరం ప్రసాద్, జగన్నాథం అంజి, భాష, అనాథాశ్రమం పిల్లలు తదితరులు పాల్గొన్నారు. అనాథ పిల్లలతో కలిసి మదర్ థెరెసా జయంతిని నిర్వహించడం ద్వారా "సేవే మానవత్వానికి నిజమైన ప్రతిరూపం" అనే సందేశాన్ని కార్యక్రమ నిర్వాహకులు చాటిచెప్పారు.

# ఇన్ సర్వీస్ టీచర్లను ఆందోళనకు గురి చేయడం తగదు యస్.టి.యు



ప్రజాభూమి పోరుమామిళ్ల :

సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను తీవ్ర మనోవేదన గురి చేస్తున్న టెట్ నుంచి మినహాయింపు చేసే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఎన్నో ప్రాతినిధ్యాలు చేసిన పార్లమెంటులో చట్ట సవరణ చేయకపోవడం చాలా దారుణం అని వెంటనే చట్ట సవరణ చేయాలని యస్.టి.యు. పోరుమామిళ్ల రీజియన్ కన్వీనర్ వీ .వీ .కృష్ణారెడ్డి ప్రభుత్వానీ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పాత్రికేయ మిత్రులతోమాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన టెట్ నందు చాలామంది సీనియర్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ఆన్ లైన్ విధానంతోతీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవడం జరిగింది . అదేవిధంగా నిన్న ప్రభుత్వం విడుదల చేసిన స్పెషల్ టెటు నందు ఎలాంటి మార్పులు చేయకుండా నోటిఫికేషన్ ఇవ్వడాన్ని తీవ్రంగా నిరసిస్తూ ఉపాధ్యాయుని , ఉపాధ్యాయులకు కామన్ గా 40% ఉత్తీర్ణత శాతంగా నిర్ధారించి ఆఫ్‌లైన్లో పరీక్ష నిర్వహించాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి యు సుబ్రహ్మణ్యం,రాష్ట్ర కన్వీనర్ వాకా చంద్రశేఖర్ ,రాష్ట్ర కౌన్సిలర్లు ఓ. చంద్రహాసిరెడ్డి, కే .పుల్లయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు శేఖర్ బాబు, గురవయ్య , జిల్లా నాయకులు రవీంద్రబాబు, రాజగోపాల్ రెడ్డి, వెంకట్రామయ్య, మూలా రామకృష్ణారెడ్డి, నారాయణరెడ్డి మహానంది, నారాయణరెడ్డి,మండల అధ్యక్షులు ఏ.జయరాం రెడ్డి ప్రధాన కార్యదర్శులు ప్రదీప్, నాగ సుబ్బారెడ్డి మూలా రామకృష్ణారెడ్డి వెంకట్రామయ్య నారాయణరెడ్డి, పీరుభాష ,బాల చెన్నయ్య తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా: బత్యాల



ప్రజాభూమి, సిద్ధవటం: క్రియాశీలక రాజకీయాల్లో కొనసాగుతున్న తాను పార్టీ పరంగా సమస్యల పరిష్కారం కోసం వచ్చే ప్రజలు, నాయకులు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ సీనియర్ నాయకులు శ్రీ బత్యాల చంగల్‌రాయుడు అన్నారు. బుధవారం సిద్ధవటం మండలంలోని ఏపీఎస్పీ బెటాలియన్ కళ్యాణ మండపంలో జరిగిన పెద్దపల్లి మాజీ ఎంపీటీసీ శ్రీనివాస నాయుడు కుమారుడి వివాహానికి బత్యాల హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారం ఉన్నా లేకపోయినా ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల టీడీపీ నాయకులు, రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య, రాష్ట్ర కార్యదర్శి మోహన్‌రెడ్డి, పార్లమెంట్ పార్టీ మాజీ ఉపాధ్యక్షుడు పుత్తా రామచంద్రయ్య, మామిళ్ల ఈశ్వరయ్య, మైదుకూరు టీడీపీ నాయకుడు రామచంద్రనాయుడు, మాజీ జెడ్పీటీసీ చలమయ్య యాదవ్, ఉన్నం కిరణ్‌స్వామి, రామ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ - బద్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నారిశెట్టి సుప్రజ



ప్రజాభూమి పోరుమామిళ్ల :

విద్యార్థుల కలలకు ఆర్థిక పరిస్థితులు అడ్డంకి కాకూడదు" అనే లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక ప్రకటన చేశారు. ఖరీదైన ప్రైవేట్ కోచింగ్‌కు వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి లేకుండా, దేశవ్యాప్తంగా పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ అందించేందుకు ప్రభుత్వం ముందుకు వస్తోంది. దేశవ్యాప్తంగా సమగ్ర అభ్యాస నెట్‌వర్క్ ఏర్పాటు డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాల వినియోగం అగ్రశ్రేణి విద్యావేత్తల ద్వారా నాణ్యమైన బోధన మెట్రో నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్వగ్రామాల నుంచే పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అవకాశం కుటుంబాలపై ఖరీదైన కోచింగ్ భారం తగ్గింపు రాబోయే సంవత్సరంలో 1 కోటి మంది యువతకు శిక్షణ అందించే లక్ష్యం పేదరికం కాదు ప్రతిభే విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించాలి! యువతకు నాణ్యమైన విద్య, సమాన అవకాశాలు అందిస్తూ వికసిత్ భారత్ 2047 లక్ష్య సాధనలో మరో కీలక అడుగు.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 8
గురువారం 27 ఆగష్టు 2026

# ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను మరింత పారదర్శకంగా పూర్తి చేయాలి- ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ గంధం చంద్రుడు

**ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో అన్ని రాజకీయ పార్టీలు భాగస్వాములు కావాలి: జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**

ప్రజా భూమి ప్రతినిధితిరుపతి,

ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను క్షేత్రస్థాయి పరిశీలనలు, సలహాలతో మరింత పారదర్శకంగా పూర్తి చేయాలని ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ గంధం చంద్రుడు పేర్కొన్నారు.మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ , నగరపాలక సంస్థ కమీషనర్ ఎం.జయకృష్ణ , డి ఆర్ ఓ నరసింహులు, ఈ ఆర్ ఓ లతో కలసి ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై వివిధ రాజకీయాల పార్టీల ప్రతినిధులు, ఈ.ఆర్.ఓ లు , ఎన్నికల అధికారులు, ఇతర సంబందిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ మాట్లాడుతూ... క్షేత్రస్థాయి పరిశీలనలు, సలహాలతో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను మరింత పారదర్శకంగా పూర్తి చేయాలన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది క్రియాశీలకంగా పాల్గొంటూ అందిస్తున్న సేవలు, సలహాలు, సూచనలు, ఫీడ్‌బ్యాక్ అభినందనీయమని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ప్రక్రియ పూర్తయ్యే వరకు అధికారులు, సిబ్బంది ఇదే విధమైన సమన్వయం, సహకారంతో పనిచేయాలని కోరారు. క్షేత్రస్థాయి నుంచి అందే సూచనలు, ఫీడ్‌బ్యాక్ ఆధారంగా ప్రక్రియను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. సమావేశంలో వివిధ అంశాలపై వచ్చిన సూచనలు, సమస్యలను నమోదు చేసుకున్నామని,. ఈ ప్రక్రియను పూర్తిస్థాయిలో పూర్తి చేసేందుకు అవసరమైన సమయ పొడిగింపు అంశంపై కూడా ప్రతిపాదనలు వచ్చినట్లు తెలిపారు. ప్రక్రియ మొత్తం పూర్తికావడానికి మరింత సమయం అవసరమైతే, దీనిపై సంబంధిత ఉన్నతాధికారుల స్థాయిలో పరిశీలన జరుపుతామని పేర్కొన్నారు. అదేవిధంగా పుల్వాయి, సైదాపురం, రాపూరు తదితర మండలాల్లో ఎదురవుతున్న సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చారని, వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ తెలిపారు. రేషనలైజేషన్కు సంబంధించి ప్రక్రియలో పాటించాల్సిన అంశాలపై వచ్చిన సూచనలను కూడా నమోదు చేసుకున్నామని తెలిపారు. క్షేత్రస్థాయిలో వచ్చిన అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ అంశాలన్నింటినీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లడంతో పాటు, అవసరమైన అంశాలపై చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ భారత ఎన్నికల సంఘం స్థాయిలో కూడా చర్చించి తగిన నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో సమయాన్ని వెచ్చించి, చురుగ్గా పాల్గొంటున్న అధికారులు, సిబ్బంది, సంబంధిత ప్రతినిధులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రక్రియ పూర్తయ్యే వరకు అందరి భాగస్వామ్యం, సహకారం ఇదే విధంగా కొనసాగించాలని కోరారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణప్రక్రియ జిల్లాలో తుది దశకు చేరుకున్న నేపథ్యంలో, తుది ఓటర్ల జాబితాను పకడ్బందీగా, పారదర్శకంగా, ఎటువంటి లోపాలకు తావులేకుండా రూపొందించేందుకు అన్ని రాజకీయ పార్టీలు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. జిల్లా, నియోజకవర్గ, పోలింగ్ బూత్ స్థాయిల్లో ఇప్పటివరకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు అందించిన సలహాలు, సూచనలు, పరిశీలనలకు ధన్యవాదాలు తెలిపారు. పోలింగ్ బూత్ స్థాయిలో పనిచేస్తున్న బూత్ లెవల్ ఏజెంట్లు ఈ ప్రక్రియలో చురుగ్గా పాల్గొనేలా అన్ని రాజకీయ పార్టీలు చర్యలు తీసుకోవాలని కోరారు. బి ఎల్ ఎల సహకారం వల్ల ఓటర్ల జాబితా పరిశీలన, సవరణ ప్రక్రియ మరింత సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు అధికారుల పరిపాలనా బాధ్యత కూడా సులభతరం అవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఓటర్ల జాబితా తయారీలో ఎలాంటి సందేహాలకు, పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా తుది జాబితాను రూపొందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి అర్హుడైన ఓటరుకు జాబితాలో చోటు కల్పించడంతో పాటు, అనర్హులు, పునరావృత నమోదులు లేకుండా నిబంధనల ప్రకారం ప్రక్రియను పూర్తి చేస్తున్నామని చెప్పారు. దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎూ= ప్రక్రియ చివరి దశకు చేరుకున్నందున, మిగిలిన ఒక నెల రోజుల పాటు రాజకీయ పార్టీల ప్రతినిధులు, బి ఎల్ ఎలు ఇదే విధమైన సహకారాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. అన్ని రాజకీయ పార్టీల భాగస్వామ్యంతో ఓటర్ల జాబితాను మరింత నాణ్యంగా, విశ్వసనీయంగా రూపొందించగలమని పేర్కొన్నారు. గౌరవ ఎలక్ట్రోరల్ అబ్జర్వర్ సమక్షంలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై సుదీర్ఘంగా, సమగ్రంగా చర్చించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల అభిప్రాయాలు, సూచనలు స్వీకరిస్తూ తగిన సూచనలు, మార్గదర్శకత్వం అందించినందుకు అబ్జర్వర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో బి.జె.పి పార్టీ జిల్లా అద్యక్షుడు సామంచి శ్రీనివాస్, టిడిపి రూరల్ మండలం అద్యక్షులు ఈశ్వర్ రెడ్డి, వై.సి.పి హర్షిత్ రెడ్డి, సిపిఎం పార్టీ నాగరాజు, పార్లమెంట్ సమన్వయ కర్త వెంకట్ రాయల్, ఎన్నికల అధికారులు, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## చంద్రగిరి నియోజకవర్గంలో గందరగోళంగా ఎస్ఐఆర్ నిర్వహణ..!

**-ఓటర్లకు నోటీసులు ఇస్తారు.. బీఎల్ఏలకు జాబితా ఇవ్వరు..**
**-పోలింగ్ కేంద్రాలు మారుస్తారు.. ఓటర్ల కష్టాలు పట్టించుకోరు**
**-ఎస్ఐఆర్‌పై రాజకీయ పార్టీల సమావేశంలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి**

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి



"ఓటరుకు నోటీసు ఇస్తారు.. కానీ ఆ నోటీసు ఎవరికి వెళ్లిందో రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లకు చెప్పరు..! పోలింగ్ కేంద్రాలను మార్చేస్తారు.. కానీ ఆ మార్పులతో ఓటరికి ఎన్ని కష్టాలు వస్తాయో మాత్రం పట్టించుకోరు..! మార్పులు చేయడం వల్ల ఓటరు కలిగే నష్టాలు, కష్టాలను వ్రాతపూర్వకంగా రాసిచ్చినా పట్టించుకోరు.. అలాంటపుడు ఎస్ఐఆర్‌పై రాజకీయ నాయకులతో సమావేశం నిర్వహించడం అవసరమా..? కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనలను అధికారులే పాటించడం లేదు.. అందుకు నిదర్శనమే చంద్రగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలిస్తే మీకు అర్థమవుతుంది.." అంటూ రాష్ట్ర వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మంగళవారం రాజకీయ పార్టీల నేతలతో రాష్ట్ర ఎన్నికల సంఘం తరపున ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ గంధం చంద్రుడు, జిల్లా ఎన్నికల అధికారి వెంకటేశ్వర్‌లు ఎస్ఐఆర్ నిర్వహణపై ప్రత్యేక సమావేశం నిర్వహించగా ఆయన పైవిధంగా తన అభ్యంతరాలను వ్యక్తం చేశారు. పోలింగ్ కేంద్రాల మార్పులుపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ వ్రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.

## విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసం, జ్ఞాపకశక్తి పెంపునకు అవగాహన కార్యక్రమం..!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి: విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వ వికాసం, జ్ఞాపకశక్తిని పెంపొందించేందుకు చంద్రగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వ్యక్తిత్వ వికాసం, మెమరీ ఇంప్రూవ్‌మెంట్‌పై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ప్రస్తుతం అమెరికాలోని న్యూజెర్సీలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న చింతపర్తి ఓం ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో తన స్వంత ఖర్చులతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా క్విజ్ మాస్టర్ ఇ. రియాజ్ బాషా విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, జ్ఞాపకశక్తి పెంపు, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం తదితర అంశాలపై పలు విలువైన సూచనలు, మెలకువలను వివరించారు. చదువును ఆసక్తికరంగా మార్చుకోవడం, విషయాలను సులభంగా గుర్తుంచుకోవడం, సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం, లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా కృషి చేయడం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పలు ప్రశ్నలు అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. విద్యార్థుల భవిష్యత్ విద్యాభ్యాసానికి, వ్యక్తిత్వ వికాసానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. స్వదేశానికి ఎంతోకొంత సేవ చేయాలనే సంకల్పంతో చింతపర్తి ఓం ప్రకాష్ రెడ్డి తన సొంత ఖర్చులతో పాఠశాల విద్యార్థుల కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని ప్రశంసించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. శారదకు రియాజ్ బాషా కృతజ్ఞతలు తెలిపారు. ఓం ప్రకాష్ రెడ్డి సేవాభావాన్ని ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## ఇంజనీరింగ్ విద్యార్థి చదువు కోసం ఆర్థిక సాయం

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,




రోటరీ క్లబ్ గూడూరు వారిచే రోటేరియన్ వల్లం కొండ ప్రత్యూష్ దాతృత్వంతో వారి తండ్రి బెల్లంకొండ కృష్ణమూర్తి జ్ఞాపకార్థం కళాశాల ఫీజు నిమిత్తం చంద్రగిరి హశ్వంత్ కి 20వేల రూపాయలను ఆర్థిక సహాయాన్ని రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ తిరుమూరు సురేష్ రెడ్డి సెక్రటరీ కె నాగ సునీల్ కుమార్, రోటరీ పాస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కొణిదల మునిగిరేష్ గారి చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోటేరియన్లు పాల్గొన్నారు.

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడికి ఘన స్వాగతం


ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,



మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడికి గూడూరు రైల్వే స్టేషన్‌లో బీజేపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. బుధవారం ఉదయం స్వర్ణ భారత ట్రస్ట్ నుంచి గంగా కావేరి ఎక్స్‌ప్రెస్‌లో చెన్నై సెంట్రల్‌కు బయలుదేరిన వెంకయ్య నాయుడు గూడూరు రైల్వే స్టేషన్‌కు చేరుకున్న సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు స్వాగతం పలికి శాలువాలు, పూల బొకేలతో సత్కరించారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు నాయకులు, కార్యకర్తలతో ఆప్యాయంగా మాట్లాడారు. పలువురితో ఫొటోలు దిగారు. అనంతరం రైల్వే స్టేషన్‌లోని ప్లాట్‌ఫారం పరిసరాలను పరిశీలించి, ప్లాట్‌ఫారం సరిగా లేదని స్టేషన్ మాస్టర్‌కు సూచించారు. ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా ప్లాట్‌ఫారం పరిస్థితిని మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షుడు పి. సురేందర్ రెడ్డి, వెంకటగిరి నియోజకవర్గ కన్వీనర్ ఎస్.ఎస్. నాయుడు, సీనియర్ నాయకులు హరి నాయుడు, గూడూరు మండల అధ్యక్షుడు కే. దయాకర్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్, గూడూరు శివాలయం చైర్మన్ బాలకృష్ణ నాయుడు, సీనియర్ నాయకులు సారంగం శ్రీనివాసులు, సీహెచ్. నిరంజన్, కే. చెంచు రెడ్డి, సంజీవ నాయుడు, రమేష్, కోట కోటేశ్వరరావు, వెంకయ్య గౌడ్, వెంకటాచలం మండల సీనియర్ నాయకులు మురళి, టౌన్ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు డి. మధుసూదన్, టౌన్ యువ మోర్చా అధ్యక్షుడు సీహెచ్. శివ, కాల్తిరెడ్డి పోలయ్య గౌడ్, గుంజి భవాని, తూపిలి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సంపులో పడి వ్యక్తి దుర్మరణం

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు



గూడూరులో విషాదం బాలాజీ నగర్‌లో ఆలూరు రమణయ్య అనే వ్యక్తి (50) అనుమానాస్పద మృతి చెందాడు...నిర్మాణంలో ఉన్న ఇంటి వద్ద ఉన్న సంపులో రమణయ్య మృతదేహం లభ్యం అయింది....కూలి పనికి వెళ్లిన వ్యక్తి ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు...కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు...ఇంటి నిర్మాణం జరుగుతున్న ప్రదేశం లో రమణయ్య సంపు లో పడి మృతిచెందడాన్ని కుటుంబ సభ్యులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు...ఘటన ప్రమాదవశాత్తు జరిగిందా లేక ఏదైనా కారణాలు ఉన్నాయా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు...

## చెకుముకి సైన్స్ పరీక్షలకు సంబంధించి గోడపత్రికలు ఆవిష్కరణ..

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,



నెల్లూరు జిల్లా గూడూరు స్థానిక టవర్ క్లాక్ సెంటర్ వద్ద జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ పరీక్షల గోడపత్రికలను ముఖ్య అతిథి రిటైర్డ్ డిప్యూటీ తహసిల్దార్ దాస్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగినది. జే వి వి అధ్యక్షుడు వేగూరు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక గత 36 సంవత్సరములుగా సమాజంలో ఉన్నటువంటి మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పనిచేస్తుందని అందుకే విద్యార్థి దశ నుంచి విద్యార్థులలో శాస్త్రీయ అవగాహన పెంచేందుకు చెకుముకి పరీక్షలు నిర్వహిస్తున్నామని తద్వారా విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన కలిగి మూఢనమ్మకాలకు వ్యతిరేకమైనటువంటి ఒక మంచి సమాజాన్ని నిర్మిస్తారని ఆశతో ఈ పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. చిత్తూరు జిల్లా మదనపల్లిలో జరిగినటువంటి ప్రొఫెసర్లు వారి కన్నబిడ్డలను మరలా పుడతారని దారుణంగా డంబెల్స్ తో కొట్టి చంపినటువంటి సంఘటనని మరెక్కడ పునరావృతం కాకుండా విద్యార్థినీ విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని మీ ద్వారా రాబోయే రోజుల్లో మూఢనమ్మకాలు లేని ఒక మంచి సమాజాన్ని నిర్మించే విధంగా మీరు ఉండాలని జనవిజ్ఞాన వేదిక ఆశయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి రిటైర్డ్ డిప్యూటీ తహసిల్దార్ దాసుగారు, రాజేంద్రప్రసాద్, చెంచు నారాయణ, పురుషోత్తమరావు, సుమన్ రెడ్డి, రజినీకాంత్, సురేష్, ఆనంద్, డి.వి.డి. కుమార్, సుబ్రహ్మణ్యం, శ్రీనివాసాచారి, ఆనంద్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంజీఎం చైర్మన్ మల్లికార్జున నాయుడు గజన్మదిన వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్




శ్రీకాళహస్తి ఎంజీఎం గ్రూప్ అధినేత గుడ్లూరు మల్లికార్జున నాయుడు జన్మదిన వేడుకలు బుధవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు ఎంజీఎం గ్రూప్ సంయుక్తంగా ఎంజీఎం హాస్పిటల్స్ నందు మెగా రక్త దాన శిబిరం నిర్వహించారు. ఈ మెగా రక్తదాన శిబిరంలో దాదాపు 103 మంది విరివిగా రక్తదానం చేసారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం డైరెక్టర్ గుడ్లూరు ఐశ్వర్య గారు మాట్లాడుతూ ఎంజీఎం గ్రూప్ చైర్మన్ మల్లికార్జున నాయుడు గారి సలహాలతో ఎంజీఎం గ్రూప్ నందు ఎన్నో మంచి కార్యక్రమాలు చేపడుతూ ఉంటామని ఈ రోజు ఎంజీఎం హాస్పిటల్స్ నందు ఉచితంగా ఎూ అందించామని అలాగే 2500 విలువ చేసే బిఎండి టెస్ట్ ( ఎముకల పటుత్వ పరీక్ష ) పూర్తి ఉచితంగా ప్రజలకు చేశామని దాదాపు 250 మంది శ్రీకాళహస్తి ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ శ్రీహరి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్, ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్ , ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది మరియు ఎంజీఎం గ్రూప్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ జ్ఞాన ప్రసూనాంబ దేవి సమేత శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారి గిరి ప్రదక్షిణ

**- శివనామం మార్మోగే వేళ... భక్తి రథం సాగిపోయే వేళ ???**
**గిరి చుట్టూ భక్తుల అడుగులు... రథం వెంట శివనామ స్మరణల సందడి**

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్



శ్రీకాళహస్తిలో ప్రతి నెల పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించే లిలిశ్రీ జ్ఞాన ప్రసూనాంబ దేవి సమేత శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారి గిరి ప్రదక్షిణ ఈసారి మరింత ఆధ్యాత్మిక వైభవంతో, ప్రత్యేక ఆకర్షణగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆగస్టు 27, 2026 గురువారం జరగనున్న పౌర్ణమి గిరి ప్రదక్షిణలో ధర్మ ప్రచార రథం ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. స్వామివారి నామస్మరణతో ముందుకు సాగే ఈ రథం వెంట మంగళవాయిద్యాల మధుర నాదాలు, భక్తుల శివనామస్మరణలు, భజనలు మరియు ఆధ్యాత్మిక గీతాలతో శ్రీకాళహస్తి పరిసరాలు భక్తి పరవశంలో మునిగిపోనున్నాయి. లి"ఓం నమః శివాయ"లి అంటూ భక్తులు చేసే నామస్మరణలు, మంగళవాయిద్యాల నాదం, భజన బృందాల ఆధ్యాత్మిక గానంతో గిరి ప్రదక్షిణ మార్గమంతా ఒక పవిత్రమైన ఆధ్యాత్మిక వాతావరణం నెలకొననుంది. శ్రీ జ్ఞాన ప్రసూనాంబ దేవి సమేత శ్రీ కాళహస్తీశ్వర స్వామివారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని ప్రార్థిస్తూ, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ పవిత్ర గిరి ప్రదక్షిణను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు.

## వైభవంగా శ్రీ వరసిద్ధి వినాయ స్వామి శిఖర ప్రతిష్ఠ మహోత్సవం



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు, గూడూరు మండలం అయ్యావారిపాలెం గ్రామంలో నూతన శిలామయ మూషిక వాహన సహిత వరసిద్ధి వినాయక స్వామి శిఖర ప్రతిష్ఠ మహోత్సవాలను ఈ నెల 26, 27 తేదీల్లో వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 26వ తేదీ ఉదయం 8.30 గంటల నుంచి పుణ్యాహవాచనం, వేదస్వస్తి పఠనం, వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలను వేద పండితుల సమక్షంలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అదేవిధంగా సాయంత్రం 4 గంటలకు ప్రభూత బలి, సాయంత్రం 7 గంటలకు ఉక్త ప్రధాన హోమములు, గణపతి హోమము, మహాశాంతి హోమము తదితర కార్యక్రమాలు జరుగుతాయి. 27వ తేదీ ఉదయం 7 గంటలకు విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం, అగ్ని ధ్యానం, ప్రధాన హోమాలు, రక్షా సూత్రం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఉదయం 11.07 గంటలకు సుముహూర్తంలో కలశాలకు పుష్పార్చన, నూతన శిఖర ప్రతిష్ఠ, గోపూజ, స్వామివారి వాయు ప్రతిష్ఠ పూర్వక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## సి .కాలేపల్లిలో చైన్ స్నాచర్లు హల్చల్

ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రాపురం



రామచంద్రపురంమండలంలో దొంగలు రెచ్చిపోయారు. పగటిపూటే ఒంటరిగా వెళ్తున్న మహిళను లక్ష్యంగా చేసుకుని సుమారు 40 గ్రాముల బంగారు చైన్‌ను దుండగులు అపహరించిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసుల కథనం ఉదయం 10:00 నుంచి 11:00 గంటల మధ్యలో ఈ ఘటన చోటుచేసుకుంది. మండలంలోని సికె పల్లి పంచాయతీ సి-కాలేపల్లె నివాసముంటున్న బాదూరు రామకృష్ణారెడ్డి భార్య బాదురు కావమ్మలో ఒక శుభకార్యానికి హాజరయ్యేందుకు ఒంటరిగా వెళ్తున్న ఆమెను దొంగలు టార్గెట్ చేశారు. ఆమె మెడలో ఉన్న సుమారు 40 గ్రాముల (5 సోవర్లు) బరువైన బొందు చైన్‌ను లాక్కెళ్లి పరారయ్యారు. బాధితురాల వివరాల మేరకు ఆమె పోగొట్టుకున్న బంగారు తాళిబొట్టు చైన్ 40 గ్రాములు (5 సోవర్లు)బాకీభైన: 32 గ్రాములు పూసలు: 4 గ్రాములుగిన్నెబొట్లు: 2 గుండ్లు: 2 (అర గ్రాము) ఉన్నాయి.

పోలీసుల దర్యాప్తు : సమాచారం అందుకున్న వెంటనే రామచంద్రాపురం సిఐ సురేష్ మరియు మండల పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం చేశారు. చైన్ స్నాచర్లు వచ్చిన మార్గం, పరారైన దిశను గుర్తించడానికి ఆ ప్రాంతంలోని సీసీ కెమెరాల ద్వారా ఆధారాలను సేకరిస్తున్నారు పగటిపూట మహిళలు ఒంటరిగా వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## నోటీసుల విచారణ ఫైలింగ్ సక్రమంగా నిర్వహించాలి

**నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి ఎం.జయకృష్ణ.**

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి



ప్రత్యేక ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియలో నోటీసుల విచారణ ఫైలింగ్ సక్రమంగా నిర్వహించాలని నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ తెలిపారు. 167 తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని తాతయ్య గుంట, ఎల్ఐసి రోడ్డు, ప్రకాశం రోడ్డు, దాసరి మఠం వార్డులలో జరుగుతున్న ఎస్ఐఆర్ నోటీసుల విచారణ కేంద్రాలను ఓటర్ల నమోదు అధికారి జయకృష్ణ పరిశీలించారు. విచారణ సమయంలో ఓటరు సమర్పించిన ఆధారములను, ఓటరు ఇచ్చినటువంటి రసీదును, సదరు ఓటరు సంబంధించిన ఎన్యుమరేషన్ ఫారంను, హాజరు పట్టికను, బిఎల్ఓ డిక్లరేషన్, విచారణ నివేదికను అన్నీ కూడా సక్రమంగా ఫైలింగ్ చేయాలని తెలిపారు. ఓటరుకు ఎందుకు నోటీసు వచ్చిందో వివరించాలని, వారి నుండి సంబంధిత డాక్యుమెంట్లను కలెక్ట్ చేసుకుని విచారణ పూర్తి చేయాలని ఏఈఆర్ఓ లను సూపర్వైజర్ లను బిఎల్ఓ లను ఆదేశించారు. విచారణ చేయు అధికారులు ఎన్నికల కమిషన్ జారీ చేసిన ఆదేశాల మేరకు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఓటరు ఒకవేళ షెడ్యూల్ తేదీ కన్నా ముందుగానే విచారణకు హాజరు అయినట్లయితే వారి నుండి ఆధారములు సేకరించి, సంతకం మరియు గ్రూప్ ఫోటో తీసుకొని ఫైలింగ్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సురేష్ బాబు, ఎన్నికల ఉప తహశిల్దార్ సుధాకర్ నాయక్, డి.ఈ.మహేష్, పాల్గొన్నారు.



# నేను లోకల్... పక్కా మాస్-మంత్రి సవిత

- వైసీపీ నాయకులకు మంత్రి సవిత స్ట్రాంగ్ వార్నింగ్
- 5 ఏళ్లలో జగన్ రెడ్డి ఏనాడైనా డీఎస్సీ నిర్వహించారా..?
- ఒక్క రోడ్డయినా వేశారా..? లి అభివృద్ధిపైన చర్చకు రెడీ
- ప్లేస్, టైమ్ మీరే డిసైడ్ చేసుకోండి...
- ఒకర్ని ఇబ్బంది పెట్టే నైజం మాది కాదు
- నోరుంది కదా అని ఇష్టారాజ్యంగా మాట్లాడితే సహించేది లేదు
- ఏటా డీఎస్సీలు నిర్వహించబోతున్నాం
- పుట్టింది పెనుకొండలో ... పెరిగింది అక్కడే... పోయేది అక్కడే
- నేనేంటో పెనుకొండ వాసులకు తెలుసు
- ఎన్నికల హామీలు నిలబెట్టుకుంటున్నాను : మంత్రి సవిత



ప్రజాభూమి ప్రతినిధి,గోరంట్ల/శ్రీసత్యసాయిలి : తనను గెలిపించిన పెనుకొండ నియోజక వర్గ వాసుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నానని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చినతరవాతే గ్రామాల్లో అడుగుపెడుతున్నానని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. అభివృద్ధి కేరాఫ్ అడ్రాన్ కూటమి ప్రభుత్వమని స్పష్టంచేశారు. అక్టోబర్ నుంచి నూతన పెన్షన్లు ఇవ్వబోతున్నామని తెలిపారు. త్వరలో ఇళ్ల స్థలాలు కూడా అందజేయబోతున్నామని వెల్లడించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మరోసారి కూటమి పార్టీ అభ్యర్థులను గెలిపించి, గొడ్డలి పార్టీకి గుణపాఠం చెప్పాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలం గౌని వారి పల్లి పంచాయతీ మెయిన్ రోడ్డు నుంచి చెట్ల మురంపల్లి వరకు నాలుగు కిలోమీటర్ల మేర రూ.2.50 కోట్ల చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణానికి మంత్రి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆమె మాట్లాడుతూ, గత ఎన్నికల్లో గోరంట్ల మండల వాసులు తనను అఖండ మెజార్టీ ఇచ్చారన్నారు. గౌని వారి పల్లి పంచాయతీ మెయిన్ రోడ్డు నుంచి చెట్ల మురంపల్లి వరకు రోడ్డు నిర్మించిన తరవాతే గ్రామానికి వస్తానని ఆనాడే చెప్పానని, ఇపుడు మాట నిలబెట్టుకున్నానని అన్నారు. రెండేళ్ల కూటమి పాలనలో అభివృద్ధిని, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నామన్నారు. అన్ని గ్రామాల్లోనూ రహదారులు, సీసీ డ్రైన్లు, ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మిస్తున్నామన్నారు. అక్టోబర్ నెలలో నూతన పెన్షన్లు ఇవ్వబోతున్నామన్నారు. ఇళ్ల స్థలాలు కూడా కేటాయించనున్నామని మంత్రి సవిత తెలిపారు. ఇక్కడే పుట్టా... ఇక్కడే పెరిగా...ఇక్కడే పోతా.. 'నాది పెనుకొండే... ఇక్కడే పుట్టా... ఇక్కడే పెరిగా...ఇక్కడే పోయేది... నా గురించి పెను కొండ నియోజక వర్గ వాసులందరికీ తెలుసు. నా ఇంటికొస్తే శత్రువుకైనా కాఫీ సాగునంపుతా... ఇదీ నా నైజం... నా కార్యకర్తలపై, బంధువులపై తప్పుడు కేసులు పెట్టడం నాకు చేతకాదు' అని మంత్రి సవిత అన్నారు. తమ నాయకుడు రప్పా రప్పా నరకమని, కబ్జాలు, దోపీడీలు చేయమని చెప్పలేదని న్నారు. తమకు సభ్యత, సంస్కారం నేర్పారని, వైసీపీ నాయకులకు దమ్ముంటే అభివృద్ధిపైనా చర్చకు రావాలని, పెనుకొండ అంబేద్కర్ జంక్షన్ అయినా, గోరంట్ల నిమ్మల కృష్ణప్ప థియేటర్ అయినా, కల్యాణదుర్గమైనా, ధర్మవరమైనా, పులివెందులైనా, ఎక్కడైనా ప్లేస్, టైమ్ వారే డిసైడ్ చేయాలని సవాల్ విసిరారు. నోరుంది కదా అని మాట్లాడితే ఊరుకునేది లేదని, తాము పక్కా మాస్ అని, తమ నోళ్లకు కంట్రోల్ కూడా ఉండదు అని వైసీపీ నాయకులకు మంత్రి సవిత హెచ్చరించారు.

ఏటా డీఎస్సీలు నిర్వహిస్తాం

అయిదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో ఒక్క రోడ్డూ కూడా నిర్మించలేదని మంత్రి సవిత మండిపడ్డారు. జలజీవన్ మిషన్ నిధులు కూడా వినియోగించలేని అసమర్థ ప్రభుత్వమని మండిపడ్డారు. ఒక డీఎస్సీని కూడా జగన్ నిర్వహించలేకపోయారన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే మెగా డీఎస్సీ నిర్వహించిందన్నారు. ఆ డీఎస్సీపై తప్పుడు ఆరోపణలు చేస్తూ జగన్ కడుపు మంట తీర్చుకుంటున్నారన్నారు. ఇకపై ఏటా డీఎస్సీలు నిర్వహించి, ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామన్నారు. జాబ్ క్యాలెండర్లు కూడా జారీ చేసి ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు చేపడతామని తెలిపారు. 2014-19లో పులివెందులకు సాగునీరు ఇచ్చిన సీఎం చంద్రబాబుదేనన్నారు. ఇపుడు పులివెందులకు తాడునీరు కూడా అందించబోతున్న ఘనత కూడా ఆయనేదనని మంత్రి సవిత తెలిపారు.

'స్థానికం'లో కూటమికే పట్టంకట్టండి...

గతంలో ఎన్నడూ జరగలేనంత అభివృద్ధి కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండళ్లలోనే చేపట్టామని మంత్రి సవిత తెలిపారు. గోరంట్ల మండలానికి సంబంధించి పలు ఎన్నికల హామీలు నెరవేర్చామని, మిగిలిన హామీలను స్థానిక ఎన్నికలు ముగియగానే చేపడతామని మాటిచ్చారు. అభివృద్ధికి కేరాఫ్ అడ్రాస్ కూటమి అయితే, విధ్వంసానికి మారు పేరు వైసీపీ అని విమర్శించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు పట్టం కట్టాలని గోరంట్ల మండల వాసులకు మంత్రి సవిత పిలుపునిచ్చారు.

## శ్రీ వ్యాసాశ్రమం శతాబ్ది ఉత్సవాల బందోబస్తు వినతిపై జిల్లా పోలీస్ యంత్రాంగం ఉత్తర్వులు

ప్రజా భూమి ప్రతినిధితిరుపతి




తిరుపతి జిల్లా ఏర్పేడులోని శ్రీ వ్యాసాశ్రమంలో ఈ నెల 27-08-2026 నుండి 02-09-2026 వరకు నిర్వహించతలపెట్టిన శతాబ్ది ఉత్సవాలకు సంబంధించి పోలీస్ బందోబస్తు కల్పించాలంటూ ఆశ్రమ కోశాధికారి శ్రీ ఎ. అమరనాథ్ రెడ్డి అందించిన వినతిపత్రంపై జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాల (డబ్ల్యు . పి. నంబర్.23621/2026) మేరకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పోలీస్, రెవెన్యూ, దేవాదాయ శాఖల అధికారులతో నిర్వహించిన సమగ్ర సమీక్షా సమావేశం అనంతరం ఈ ఉత్తర్వులు విడుదలయ్యాయి.

ఉత్తర్వులలోని ముఖ్య అంశాలు:

ఉత్సవాల వాయిదా సూచన: ఆశ్రమ పాలకవర్గం మరియు మాజీ విద్యార్థులు/భక్తుల మధ్య యాజమాన్య వివాదాలు ఇంకా పరిష్కారం కాకపోవడం, గతంలో (జూలై 25న) జరిగిన ఘర్షణ వాతావరణం మరియు సోషల్ మీడియాలో పరస్పర ఆరోపణల నేపథ్యంలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున ప్రస్తుతం నిర్ణయించిన తేదీలలో బందోబస్తు నిర్వహించడం సాధ్యపడదని వెల్లడించారు. అందువల్ల ఈ శతాబ్ది ఉత్సవాలను వాయిదా వేసుకుని, 2026 క్యాలెండర్ సంవత్సరంలో మరొక అనుకూలమైన తేదీకి రీషెడ్యూల్ చేయాల్సిందిగా ఆ నిర్వాహకులకు సూచించారు.

పోలీస్ బలగాల లభ్యత: రాబోయే తిరుమల తిరుపతి దేవస్థానం "సాలకట్ల మరియు నవరాత్రి బ్రహ్మోత్సవాలు", వినాయక చవితి తదితర పండుగల బందోబస్తు విధుల కారణంగా తక్కువ వ్యవధిలో తగినంత మంది పోలీస్ సిబ్బందిని కేటాయించడం కష్టమని తెలిపారు.

ముందస్తు సమాచారం తప్పనిసరి: తదుపరి ఉత్సవ తేదీలను ఖరారు చేసే ముందు నిర్వాహకులు పూర్తి వివరాలతో (కార్యక్రమ వివరాలు, భక్తుల అంచనా సంఖ్య, కోఆర్డినేటర్ల వివరాలు) జిల్లా యంత్రాంగం మరియు పోలీసు శాఖకు ముంద స్తుగా రాతపూర్వక సమాచారం అందించాల్సి ఉంటుంది. అందిన సమాచారం ఆధారంగా పరి స్థితిని సమీక్షించి, అవసరమైన రక్షణ మరియు ట్రాఫిక్‌బందోబస్తుఏర్పాటుచేస్తామని స్పష్టం చేశారు.

శాంతిభద్రతల పరిరక్షణ: ఇరు వర్గాలు సోషల్ మీడియా లేదా ఇతర మాధ్యమాల ద్వారా రెచ్చగొట్టే వ్యాఖ్యలు, ఆరోపణలు చేయకూడదని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రేణిగుంట డిఎస్పి మరియు ఏర్పేడు ఎస్హెచ్ఓ లకు ఆదేశాలు జారీ చేశారు.

## మీలాద్ -- ఉన్ -- నబీ

### ముస్లిం సోదరీ సోదర మణులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఏపీ రాష్ట్ర ఆర్టిఐ ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర అధ్యక్షులు

ప్రజా భూమి ప్రతినిధి బంగారు పాల్యం,



చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజవర్గం బంగారుపాళ్యం మండలం ఈ రోజు బుధవారం ఆర్టిఐ ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ కార్యాలయం నందు ముస్లిం సోదర సోదరీమణులకు ఆర్ టి ఐ రాష్ట్ర అధ్యక్షులు శుభాకాంక్షలు తెలియపరిచారు కారుణ్యమూర్తి, మానవ మహా పరోపకారి, శాంతి ప్రదాత హజరత్ ముహమ్మద్ ముస్తఫా వారి మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదర సోదరీమణులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు.ప్రవక్త మహమ్మద్ చూపిన ప్రేమ, కరుణ, సోదరభావం, సహనం, శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని కోరుకుంటూ... మన సమాజంలో మత సామరస్యం, ఐకమత్యం, పరస్పర గౌరవం, శాంతి సౌభాగ్యాలు ఎల్లప్పుడూ వెల్లివిరియాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నామని వెల్లడించారుఈ పవిత్రమైన రోజున ప్రతి కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం, సుఖసంతోషాలు, శాంతి సమృద్ధులు నిండాలని ప్రార్థిస్తూ...మీలాద్ -- ఉన్ -- నబీ హార్థిక శుభాకాంక్షలు తెలియజేసిన ఏపీ రాష్ట్ర ఆర్టిఐ ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ అధ్యక్షులు జన్నావుల సురేంద్ర ముస్లిం సోదరీ సోదరీమణులకు మిలాద్ ఉన్ నబి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మొగిలిష్ ధరణి సత్యనారాయణరాజు శ్రీరాములు రెడ్డప్ప జయ చంద్ర జ్యోతి బాబు సురేష్ శంకర్ నాయుడు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## తిరుపతి ఎయిర్ పోర్ట్ ప్రైవేటుకు అప్పగించే ప్రతిపాదన ఉపసంహరించుకోవాలి -సిపిఎం డిమాండ్

ప్రజాభూమిప్రతినిధి తిరుపతి



తిరుపతి ఏర్పాట్లు ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే ప్రతిపాదనను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని సిపిఎం తిరుపతి జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ... జాతీయ సంపదలో ఎయిర్పోర్ట్లో చాలా ముఖ్యమైనవి అందులోనూ తిరుపతి ఏర్పోర్ట్ చాలా ప్రాముఖ్యత కలిగింది. ఇది కేవలం ఆర్థిక పరమైన అటువంటి అంశమే కాదు. తిరుమల వెంకటేశ్వర స్వామి భక్తులకు ఇబ్బంది కలిగించే విషయం అని తెలియజేశారు. ప్రజలకు ఉపయోగపడుతుందని ఉద్దేశంతో వారి నుంచి నుంచి వేల ఎకరాలు సేకరించి, అధిక లాభాల కోసం, కొంతమంది వ్యక్తుల ప్రయోజనాల కోసం దీనిని ప్రైవేటుకు అప్పగించవద్దు అని అన్నారు. ప్రభుత్వ రంగంలోని ఎయిర్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) పరిధిలోనే కొనసాగేలా రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని కోరారు. ఎయిర్ పోర్టులు ప్రభుత్వ రంగంలో ఉంటేనే దేశానికి మంచిది. ఇప్పటికే ఏటా 10 లక్షల మందికి పైగా ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. ప్రధాన నగరాలతో ఇప్పటికే కనెక్టివిటీ కలిగి ఉన్న తిరుపతికి ఇంకొన్ని విమానయాన సంస్థలు కొత్త సర్వీసులను ప్రారంభిస్తున్నాయి. అభివృద్ధి చెందుతున్న తిరుపతి విమానాశ్రయాన్ని ఇంకా మెరుగుపర్చాల్సింది, పోయి ప్రైవేటుకు ఇవ్వాలనుకోవడం తెలియజేసారు. దేశంలోనే అతిపెద్ద పుణ్యక్షేత్రంగా ఉన్న తిరుపతిలో విమానాశ్రయం ప్రభుత్వ అజమాయిషిలో ఉంటేనే భక్తులకు సౌకర్యవంతంగానూ, అదనపు భారాలు పడకుండా వుంటుంది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని తిరుపతి విమానాశ్రయం ఏఏఐ పరిధిలోనే కొనసాగేలా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.లేని పక్షంలో ప్రజా ఉద్యమం చేపడతామని. హెచ్చ రించారు.

## వినాయక చవితి వేడుకల్లో డీజేలకు నో.. నిబంధనలు ఉల్లంఘిస్తే బైండోవర్ కేసులు-సీఐ లక్ష్మీనారాయణ హెచ్చరిక

ప్రజా భూమి ప్రతినిధి -- బుచ్చినాయుడు కండ్రిగ




తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండల పరిధిలో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా నిబంధనలు ఉల్లంఘించి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సర్కిల్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ హెచ్చరించారువినాయక చవితి పండుగను పురస్కరించుకుని మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన యువకులతో బి.ఎన్. కండ్రిగ పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, సాంప్రదాయబద్ధంగా నిర్వహించాలని సూచించారు. పండుగల పేరుతో ప్రజలకు అసౌకర్యం కలిగించే విధంగా వ్యవహరించరాదని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను సహించబోమని స్పష్టం చేశారు.

ముఖ్యంగా ఉత్సవాల్లో డీజే సౌండ్ వ్యవస్థలకు ఎలాంటి అనుమతి లేదని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా డీజేలు ఏర్పాటు చేసిన నిర్వాహకులు, యువకులపై బైండోవర్ కేసులు నమోదు చేయడంతో పాటు వారిని తహశీల్దార్ కార్యాలయంలో హాజరుపరిచి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజా న్యూసెన్స్‌కు తావులేకుండా, పరస్పర సహకారంతో ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి వేడుకలను నిర్వహించాలని యువతకు సూచించారు. చట్టాన్ని గౌరవిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు.

## బాలుకు అభినందన

ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు



ఈ నెల 16 వ తేది ఫిన్లాండ్ విద్యా అధ్యయనంలో ఉన్న దిగువ సాంబయ్య పాళెం ఫౌండేషన్ స్కూల్ ఉపాధ్యాయులు కయ్యూరు బాలసుబ్రమణ్యం ను పాఠశాల విద్యా కమిషనర్ తమీమ్ అన్సారియా అభినందనలు తెలిపారు.బాలు రాసిన గేయాలు ఈ సంవత్సరం మహారాష్ట్ర తెలుగు వాచకం లో పాఠ్యాంశాలుగా వచ్చిన పుస్తకాలను ఆమె పరిశీలించారు.మరిన్ని రచనలు చేయాలని ఆకాంక్షించారు .

## ఆపదలో అండగా.. కష్టాల్లో తోడుగా.. జనసేన భరోసా: దండి నరేంద్ర

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి రూరల్



శ్రీ కాళహస్తి మండలం, వాగివేడు హరిజనవాడలో ఇటీవల అనారోగ్యం, ప్రమాదాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత కుటుంబాలను పరామర్శించి, వారి పరిస్థితులను తెలుసుకున్నాను.

1). రామసుబ్బమ్మ (43) -- బ్రెయిన్ స్ట్రోక్: లి ?అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన రామసుబ్బమ్మ గారి దశదిన కర్మలో పాల్గొని, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశాను.

2).చిట్టిబాబు (38) -- రోడ్డు ప్రమాదం: ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న చిట్టిబాబు గారిని పరామర్శించాను. ప్రస్తుతం ఆరోగ్యం మెరుగుపడుతోంది. పూర్తిగా కోలుకునేందుకు మరికొంత కాలం విశ్రాంతి, పౌష్టికాహారం అవసరం.

3). యుగంధర్ (34) -- బ్లడ్ ఇన్ఫెక్షన్:వైరల్ ఫీవర్, రక్తంలో ఇన్ఫెక్షన్‌తో పాటు పలు అవయవాల పనితీరులో సమస్యలు ఎదుర్కొన్న యుగంధర్ గారు ప్రస్తుతం వేగంగా కోలుకుంటున్నారు. పూర్తిస్థాయిలో ఆరోగ్యానికి చేరుకునేందుకు మరికొన్ని వారాలు సమయం అవసరం. ఈ మూడు కుటుంబాలతో మాట్లాడి, "కష్టకాలంలో జనసేన మీకు అండగా ఉంటుంది.. అవసరమైన సమయంలో అన్ని విధాలా సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటాం" అని భరోసా కల్పించాను. ఏ సహాయం అవసరమైనా నన్ను సంప్రదించవచ్చని తెలియజేశాను. ఈ పరామర్శ కార్యక్రమంలో నాతో కలిసి పాల్గొని సహకరించిన జనసేన నాయకులు ధన, వెంకటరమణ, సుధీర్, రవి, దినేష్, వినోద్, భాను, శ్రీనివాసులు, నరసింహులు, పెంచలయ్య, వెంకటయ్య, వంశీ, బాలరాజు, మణి, శివ, అంకయ్య, సుబ్బయ్య, గురవయ్య, కామరాజు గార్లకు నా హృదయపూర్వక ధన్యవాదాలు.

## " విస్టా ఇన్ఫ్రా వెంచర్స్" ప్లాట్ల లేఅవుట్ ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ కె మురళీమోహన్

ప్రజా భూమి ప్రతినిధి పూతలపట్టు

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం పూతలపట్టు మండలం తలుపులపల్లి గ్రామ సమీపంలో నూతనముగా ఏర్పాటు చేసిన ఎలైట్ విస్టా వెంచర్స్ ప్రీమియం ప్లాట్లు లేఔట్ ను బుధవారం ఉదయం ప్రారంభించిన పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఘనంగా ప్రారంభించారు. అత్యాధునిక వసతులతో రూపుదిద్దుకున్న ఈ ప్రాజెక్ట్ నిర్వాహకులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పూతలపట్టు మండల అధ్యక్షులు దొరబాబు చౌదరి మరియు స్థానిక మండల తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామస్తులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొనారు.

## సింగమల వద్ద తెలుగుగంగ కాలవ లో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

ప్రజాభూమి ప్రతినిధి : తొట్టంబేడు



సాయంత్రం 4:40 గంటలకు ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం చిన్న సింగమల వద్ద గల తెలుగు గంగ కాలువలో నీటి ప్రభావంలో కొట్టుకుని వస్తూ ఉండగా స్థానికులు చూసి పోలీసులకు ఇన్ఫర్మేషన్ ఇవ్వడమైనది. ఘటన స్థలానికి శ్రీకాళహస్తి టూ టౌన్ సిఐ మరియు సిబ్బంది తో వచ్చి స్థానికుల సహాయంతో మృతదేహాన్ని తెలుగు గంగ కాలువ నుండి బయటికి తీయడమైనది.ఇతని వయసు సుమారు 50 సంవత్సరాలు ఉండవచ్చును ఇతని గురించి వివరాలు తెలిసిన వ్యక్తులు ఎవరైనా ఉంటే శ్రీకాళహస్తి పోలీస్ స్టేషన్ వారిని సంప్రదించగలరు

## శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి తిరుచ్చి వాహనంపై భక్తులకు దర్శనం

ప్రజా భూమి ప్రతినిధి చంద్రగిరి



బుధవారం శ్రవణం సందర్భంగా చంద్రగిరి మండలం శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం శ్రీనివాస మంగాపురం ఆలయంలో స్వామి వారికి శ్రీ భూదేవి శ్రీదేవి సమేతంగా బంగారు తిరుచ్చి మీద నాలుగు మాడవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈ ఓ శ్రీమతి పి వరలక్ష్మీ ఏ ఈ ఓ గోపీనాథ్ ఆలయం సూపరింటెండెంట్ రాజ్ కుమార్, టెంపుల్ ఇన్స్పెక్టర్ ముని కుమార్, ఆర్జితం ఇన్స్పెక్టర్ శ ఆనం బట్టు ధన శేఖర్, అర్చకులు రాజశేఖర్ స్వామి, టెంపుల్ జమేధర్ చంద్ర శేఖర్ మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అమరావతి ఛాంపియన్‌షిప్స్--2026లో పత్తి నిత్యహాసిని ప్రతిభ

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్




ఛాంపియన్‌షిప్స్--2026 రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో వంశీ కాలేజ్ విద్యార్థిని తిరుపతి జిల్లా, శ్రీకాళహస్తికి చెందిన నిత్య ఫిట్నెస్ సెంటర్ అధినేత జ్యోతిరావు ,రూపా దేవిల కుమార్తె పత్తి నిత్యహాసిని సత్తా చాటింది.అండర్--17 బాలికల షాట్‌పుట్ విభాగంలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర ఛాంపియన్‌గా నిలిచింది. ఈ విజయంతో శ్రీకాళహస్తి ప్రాంతానికి, తన తల్లిదండ్రులకు, కోచ్‌లకు గర్వకారణంగా నిలిచింది.రాష్ట్రస్థాయి పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన నిత్యహాసినిని క్రీడాభిమానులు, స్థానికులు అభినందించారు.వరుస విజయాలతో క్రీడాకారుకు స్ఫూర్తిగా అభినందనలు అందుకుంటుంది.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 10
గురువారం 27 ఆగష్టు 2026

## రాఖీ పౌర్ణమి సందర్భంగా అర్ధగిరి వీరాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు

ప్రజా భూమి ప్రతినిధి తవణంపల్లి



చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం తవణంపల్లి మండలం. రాఖీ పౌర్ణమి సందర్భంగా శ్రీ అర్ధగిరి వీరాంజనేయ స్వామి దేవస్థానంలో ఈ నెల 28వ తేదీన ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ నిర్వహించనున్నారు. అనంతరం ఉదయం 9 గంటలకు శ్రీ స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించనున్నారు. ఉదయం 11 గంటలకు సుదర్శన హోమం నిర్వహించనున్నట్లు తెలిపారు. సాయంత్రం 7 గంటలకు ఆలయ ప్రాకారోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమ కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు కోరారు. రాఖీ పౌర్ణమి పర్వదినం సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులంతా కుటుంబ సమేతంగా ఆలయానికి విచ్చేసి స్వామివారి దర్శనం చేసుకుని ఆశీస్సులు పొందాలని కోరారు.

## అన్నపూర్ణ సమేత శ్రీ నీలకంఠేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా

**శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఉభయదాతగా వ్యవహరించారు.**

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి రూరల్



దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ఆలయ అనుబంధ దేవస్థానమైన ఊరందరు గ్రామంలో శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ నీలకంఠేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో జరుగుతున్నాయి.ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈరోజు రాత్రి అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్న పరమ పవిత్రమైన నంది సేవ కార్యక్రమానికి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఉభయదాతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయానికి విచ్చేయగా, ఆలయ అధికారులు, అర్చకులు మరియు వేద పండితులు పూర్ణకుంభంతో, మంగళవాయిద్యాల నడుమ ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ నీలకంఠేశ్వర స్వామివార్ల దివ్య మూర్తులను దర్శించుకుని, స్వామివారి కృపాకటాక్షాల కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం ఆలయ మండపంలో వేద పండితులు వేద మంత్రోచ్చారణలతో,ఆశీర్వచనాలతో ఎమ్మెల్యే కి స్వామివారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేసి ప్రత్యేకంగా ఆశీర్వదించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు మరియు వేలాది మంది భక్తులు పాల్గొని స్వామివారి సేవలో తరించారు.

## తొండమాన్‌పురంలోని 'శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి' ఆలయంలో పవిత్రోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి.

**ఈ సందర్భంగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మంగళవారం (25-08-2026) అంకురార్పణతో ఈ వేడుకలు మొదలయ్యాయి.**

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి రూరల్





తిరుమల తిరుపతి దేవస్థానానికి ( టీటీడీ) అనుబంధంగా ఉన్న ఈ పవిత్ర ఆలయ ఉత్సవాల్లో నేను స్వయంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించాను. స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్న అనంతరం, ఆలయాభివృద్ధిపై అర్చకులు, అధికారులతో ప్రత్యేకంగా చర్చించాను.ఈ సందర్భంగా భక్తుల రాకపోకలకు కీలకమైన ఆలయ రహదారి సమస్యపై మాట్లాడాను. భక్తుల రద్దీకి అనుగుణంగా ఈ రోడ్డును విస్తరించాలని, దానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించాను. అలాగే, ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం పుష్కరిణి నిర్మాణ ఏర్పాట్లపై కూడా సమీక్షించాను. తిరుమల తరహాలోనే ఈ క్షేత్రానికి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చేలా, ఆలయ విశిష్టతను మరింతగా ప్రచారం చేయాలని అధికారులకు సూచించాను.ఆగస్టు 28వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు కన్నులపండువగా జరిగే ఈ పవిత్రోత్సవాల్లో భాగంగా రేపు పవిత్ర ప్రతిష్ఠ, ఎల్లుండి పవిత్ర సమర్పణ జరగనున్నాయి. ఆఖరి రోజైన శుక్రవారం చక్రస్నానం, పవిత్ర వితరణతో ఈ ఉత్సవాలు ముగుస్తాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించాను.ఈ దివ్య వేడుకల్లో భక్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరుకుంటున్నాను.

## చెరుకూరి వసంత్ కుమార్ కుటుంబ సభ్యులను ఫోన్లో పరామర్శించిన సి. ఎం నారా చంద్రబాబు నాయుడు

ప్రజా భూమి ప్రతినిధి చిత్తూరు

వసంత్ కుమార్ కుటుంబానికి తాను, తెలుగుదేశం పార్టీ అండగా ఉంటామని సీఎం హామీ. త్వరలో అమరావతి వచ్చి కలవాలని సూచన. దగ్గరుండి కుటుంబానికి బాసటగా ఉండాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ కి ఆదేశం చిత్తూరు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ చెరుకూరి వసంత్ కుమార్ భార్య శిల్ప, పిల్లలు మోక్ష శ్రీ, దమరకేశ్వర్ లతో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ఫోన్లో వీడియో కాల్ ద్వారా పరామర్శించి మాట్లాడారు. బుధవారం మధ్యాహ్నం చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఫోన్ చేయించి వసంత్ కుమార్ భార్య పిల్లలతో మాట్లాడించారు. సీఎం మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ కోసం అహర్నిశలు కష్టపడే కార్యకర్త వసంత్ కుమార్ మృతి తమను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని, తెలుగుదేశం పార్టీ, నేను మీకు అండగా ఉంటామని ముఖ్యమంత్రి ధైర్యం చెప్పారు. అన్నివేళలా అండగా నిలుస్తామన్నారు. ధైర్యంగా ముందుకు సాగాలని, పిల్లలను బాగా చూసుకోవాలన్నారు. ఏ అవసరం ఉన్నా వారికి అండగా ఉండాలని ఎమ్మెల్యే గురుజాల జగన్ మోహన్ కు చెప్పారు. వీలు చూసుకుని పిల్లలను తన వద్దకు తీసుకురావాలని ఎమ్మెల్యేకి సూచించారు.




# మగ్గం నేసే ప్రతి నేతన్నకూ 'నేతన్నల సేవలో'

### మొదటి విడతలో 71,536 మందికి ఆర్థిక సాయం- రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రి సవిత

ప్రజాభూమి ప్రతినిధి,పెనుకొండ/శ్రీసత్యసాయి : మగ్గం నేసే ప్రతి నేతన్నకూ నేతన్నల సేవలో పథకం అందజేస్తామని, అర్హులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. ఈ నెలాఖరు వరకూ రెండో విడత లబ్ధిదారుల గుర్తింపు కార్యక్రమం జరుగుతోందని, ఆ వెంటనే అర్హుల బ్యాంకు ఖాతాల్లో రూ.25 వేల ఆర్థిక సాయం అందజేస్తామని వెల్లడించారు. నేతన్నల కళ్లలో ఆనందం చూడాలన్న ఉద్దేశంతో ఎన్నికల్లో హామీ ఇవ్వకున్నా నేతన్నలసేవలో పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. నేతన్నల సేవలో పథకంపై గొడ్డలి పార్టీ అపోహలు సృష్టిస్తోందని, ఆ పార్టీ నేతల ట్రాప్ లో నేతన్నలు పడొద్దని మంత్రి సవిత పిలుపునిచ్చారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. వ్యవసాయం తరవాత అత్యధికంగా చేనేత వృత్తిపై అత్యధిక ఆధారపడి జీవనం సాగిస్తున్నారన్నారు. నేతన్నలకు గౌరవప్రదమైన జీవనంతో కూడిన ఉపాధిని 365 రోజుల పాటు కల్పించాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. 2014-19 పాలనా కాలంలో మొట్టమొదటిసారిగా 50 ఏళ్లు నిండిన చేనేతలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, నేతన్నలకు ఇచ్చే రూ.3 వేల పెన్షన్ ను రూ.4 వేలకు పెంచామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 86 వేల మంది నేతన్నలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇస్తున్నామన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా చేనేతలకు ఉచిత విద్యుత్ పథకం అమలు చేశామన్నారు. మగ్గం నేసే నేతన్నలకు 200 యూనిట్లు, మర మగ్గం నేసే నేతన్నలకు 500 యూనిట్ల విద్యుత్ ను ఉచితంగా అందజేస్తున్నామన్నారు. రాష్ట్రంలో 51,952 మంది నేతన్నలకు ఉచిత విద్యుత్ పథకం అందిస్తున్నామని తెలిపారు.



**చేనేతలకు 365 రోజులూ ఉపాధే ధ్యేయం**

నేతన్నలకు 365 రోజుల పాటు ఉపాధి కల్పించాలన్నదే సీఎం చంద్రబాబునాయుడు సంకల్పమని మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మెగా క్లస్టర్లు, టెక్స్ టైల్స్ పార్కులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నేటి తరం అభిరుచులకు అనుగుణంగా రెడీ మేడ్ దుస్తుల తయారీలో చేనేతలకు శిక్షణ సైతం అందిస్తున్నామన్నారు. ఏటా థ్రిఫ్ట్ ఫండ్ నిధులు, 90 శాతం రాయితీతో పనిముట్లు అందజేస్తున్నామన్నారు. చేనేత ఉత్పత్తుల అమ్మకాలు పెంచేలా విస్తృతంగా ఎగ్జిబిషన్లు నిర్వహిస్తున్నామన్నారు. రూ.10.44 కోట్లతో 10 చిన్న క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ధర్మవరంలో రూ.38 కోట్లతో మెగా చేనేత క్లస్టర్, మంగళగిరిలో చేనేత పార్క్ ఏర్పాటు చేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు.

**అర్హులైన నేతన్నలందరికీ ఆర్థిక సాయం**

ఎన్నికల్లో హామీ ఇవ్వనున్నా చేనేతలకు ఆర్థిక మేలు కలుగజేయాలన్న ఉద్దేశంతో సీఎం చంద్రబాబునాయుడు నేతన్నల సేవలో పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో మొదటి విడతగా 71,536 మంది నేతన్నలకు రూ.25 వేల ఆర్థిక సాయం అందించామన్నారు. కొత్తగా 36,617 దరఖాస్తులు వచ్చాయని, ప్రస్తుతం ఇంటింటికీ వెళ్లి అర్హులను గుర్తించే కార్యక్రమం జరుగుతోందని తెలిపారు. లబ్ధిదారుల గుర్తింపు కార్యక్రమంలో ఈ నెలాఖరులో పూర్తవుతుందని, ఆ వెంటనే రెండో విడతలో భాగంగా మిగిలిపోయిన అర్హులకు రూ.25 వేలు అందజేస్తామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్క నేతన్నకూ నేతన్నల సేవలో పథకం వర్తింప చేస్తామని మంత్రి సవిత స్పష్టంచేశారు.

**'నేతన్నల సేవలో'పై గొడ్డలి పార్టీ అపోహాలు**

నేతన్నలకు మేలు చేయడం ఇష్టంలేని గొడ్డలి పార్టీ నాయకులు కుట్రలకు తెరతీశారని మంత్రి సవిత మండిపడ్డారు. ఈ పథకం అమలుపై తప్పుడు ప్రచారం చేస్తూ, అపోహాలు సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. నేతన్నలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వైసీపీ ట్రాప్ లో పడొద్దని పిలుపునిచ్చారు. మగ్గం కలిగి ఉన్న ప్రతి నేతన్నకూ నేతన్నల సేవలో పథకం కింద ఆర్థిక సాయం అందజేస్తామని మంత్రి సవిత భరోసా ఇచ్చారు.

# రాష్ట్ర ప్రగతిని, బీసీల అభ్యున్నతిని అడ్డుకునేందుకు తాడేపల్లి పెత్తందారు కుట్రలు

**- జగన్మోహన్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టి ప్రభుత్వంపై అభూత కల్పనలు చేస్తున్నారు**
**- అసెంబ్లీలో ఎల్ నినో, వర్షాభావ పరిస్థితులపై చర్చ పెడితే వైసీపీ ఎమ్మెల్యేలు ఎందుకు రాలేదు?**
**-2023లో 54 మండలాల్లో కరువు వస్తే నాటి జగన్ ప్రభుత్వం రైతులకు ఏం సహాయం చేసింది?**
**- గతంలో తెలంగాణ సీఎం కేసీఆర్‌కు తలొగ్గి ప్రాజెక్టుల నిర్మాణాన్ని పట్టించుకోకుండా రాష్ట్రానికి జగన్ తీవ్ర ద్రోహం చేశారు**
**- లిక్కర్ స్కామ్‌లో మాజీ మంత్రి కారుమూరిని ఈడీ అధికారులు ఆధారాలతో అరెస్ట్ చేస్తే, దాన్ని బీసీలపై దాడిగా చిత్రీకరించడం హాస్యాస్పదం**
**ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర**



ప్రజాభూమి ప్రతినిధి అమరావతి: రాష్ట్రంలో నెలకొన్న వర్షభావ పరిస్థితులపై జగన్‌మోహన్ రెడ్డి ప్రెస్‌మీట్ పెట్టి ప్రభుత్వంపై అభూత కల్పనలు, అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. విపత్తులు, సంక్షోభాలు వచ్చినప్పుడు ప్రజలను ఎలా ఆదుకోవాలి, భవిష్యత్ కార్యాచరణ ఎలా ఉండాలనే దూరదృష్టితో సమర్థవంతంగా పనిచేసే ఏకైక నాయకుడు గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుమాత్రమేనని స్పష్టం చేశారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎల్ నినో అనేది కేవలం ఆంధ్రప్రదేశ్‌కే పరిమితమైన సమస్య కాదు, ప్రపంచవ్యాప్తంగా వాతావరణాన్ని దెబ్బతీసింది. వర్షపాతం తగ్గినప్పటికీ కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టింది. తొలి ప్రాధాన్యతగా తాగునీటి అవసరాలు తీర్చడం, ఆపై ఆరుతడి, ప్రత్యామ్నాయ పంటలు వేసేలా రైతులకు దిశానిర్దేశం చేయడం జరిగింది. వర్షభావ పరిస్థితులు, ఎల్ నినో ప్రభావంపై ప్రభుత్వం అసెంబ్లీలో బహిరంగ చర్చ పెడితే వైసీపీ ఎమ్మెల్యేలు, జగన్ ముఖం చాటేశారు. ప్రజా సమస్యలపై నిబద్ధత ఉంటే అసెంబ్లీలో ఎందుకు చర్చించలేదు? ఇంట్లో కూర్చుని కేవలం రాజకీయ లబ్ధి కోసమే ప్రెస్‌మీట్లు పెట్టి కల్లబొల్లి మాటలు చెబుతున్నారు. 2023లో 54 మండలాల్లో కరువు వచ్చినా జగన్ ప్రభుత్వం రైతులను పట్టించుకోలేదు. ఐదేళ్ల వైసీపీ పాలనలో అతివృష్టి, అనావృష్టి, తుఫానుల వల్ల రైతాంగానికి దాదాపు ?20,000 కోట్ల నష్టం వాటిల్లితే, విదిల్చింది కేవలం ?1,600 కోట్లు మాత్రమే. అసెంబ్లీకి వస్తే ఐదేళ్ల పాపాలు, వైఫల్యాలు బయటపడతాయనే భయంతోనే జగన్ సభకు రాలేదు. గత ఐదేళ్లలో రాయలసీమ ఇరిగేషన్ ప్రాజెక్టులకు వైసీపీ ఖర్చు చేసింది కేవలం ?2,000 కోట్లు మాత్రమే. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాయలసీమ ప్రాజెక్టుల కోసం దాదాపు ?13,500 కోట్లు కేటాయించి పనులు వేగవంతం చేస్తోంది. పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు స్పష్టమైన గడువులు నిర్ణయించి, ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకెళ్తున్నారు.

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులను నిర్వీర్యం చేసి, రైతాంగాన్ని అప్పులపాలు చేసిన జగన్‌మోహన్ రెడ్డికి ఇరిగేషన్, వ్యవసాయం గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితోనే నేడు రాష్ట్రంలో కరవు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొంటున్నామని స్పష్టం చేశారు. ఆనాడు పట్టిసీమ ప్రాజెక్టును అవహేళన చేసి, పంపులను ఉల్లిపాయల కాటాకు వేయాలంటూ జగన్ మాట్లాడిన మాటలు అసెంబ్లీ రికార్డుల్లో ఉన్నాయి. నేడు అదే పట్టిసీమ ఉండబట్టే ఎల్ నినో ప్రభావాన్ని తట్టుకుని కృష్ణా డెల్టాకు తాగు, సాగునీరు అందించగలుగుతున్నాం. హంద్రీ-నీవా ప్రాజెక్టుపై ?3,800 కోట్లు ఖర్చు చేసి కర్నూలు, అనంతపురం, అన్నమయ్య, చిత్తూరు జిల్లాలకు వరప్రసాదంగా మార్చాం. చిత్తశుద్ధితో పనిచేసి కుప్పం, పులివెందుల వరకు నీళ్లు తీసుకెళ్లిన ఘనత కూటమి ప్రభుత్వానిదే. రిజర్వాయర్లలో నీటి నిల్వలను పెంచడంతో పాటు తుంగభద్రకు 33 గేట్లను విజయవంతంగా బిగించాం. గత ప్రభుత్వం రద్దు చేసిన డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీని రాయలసీమ రైతులకు తిరిగి పునరుద్ధరించాం. ?8,000 కోట్ల వెలుగొండ ప్రాజెక్టుకు వైసీపీ ఐదేళ్లలో కేవలం ?800 కోట్లే విదిల్చింది. కూటమి ప్రభుత్వం నిర్వాసితులకు పరిహారం చెల్లించి, త్వరలోనే సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ప్రాజెక్టును జాతికి అంకితం చేయబోతోంది. పురుషోత్తపట్నం ఎత్తిపోతల ద్వారా అనకాపల్లి వరకు నీటిని తరలించే ప్రక్రియను త్వరలోనే సీఎం ప్రారంభించనున్నారు. ఇది ఉత్తరాంధ్రకు వరం కానుంది. రాష్ట్రవ్యాప్తంగా 36 ప్రాధాన్యతా ప్రాజెక్టులను గుర్తించి, నిధులు కేటాయిస్తూ 2029 నాటికి వాటన్నింటినీ పూర్తి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది. జగన్ తన స్వార్థం కోసం, అనుయాయులకు దోచిపెట్టేందుకు రాయలసీమలో ఏకంగా 102 ప్రాజెక్టుల టెండర్లను రద్దు చేసి తీరని ద్రోహం చేశారు. పోలవరం ప్రాజెక్టుపై నిర్లక్ష్యం వహించి డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోయేలా చేసి, ప్రాజెక్టు వ్యయం పెరగడానికి కారణమయ్యారు. తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ ప్రాజెక్టులు కడుతుంటే తలొగ్గి కళ్లు మూసుకుని నిద్రపోయి, ఏపీ ప్రయోజనాలను తాకట్టు పెట్టారు. అన్నమయ్య ప్రాజెక్టులో ఇసుక దోపిడీ వల్ల గేట్లు కొట్టుకుపోయి 39 మంది ప్రాణాలు కోల్పోతే జగన్ పట్టించుకోలేదు. పీఎం ఫసల్ బీమా యోజనకు గత ప్రభుత్వం పెట్టిన ?1,900 కోట్ల బకాయిలను కూటమి ప్రభుత్వం చెల్లించి, రైతులకు మళ్లీ బీమా రక్షణ కల్పించింది. రైతులు, కౌలు రైతులకు ఏటా ?20,000 ఆర్థిక సాయం అందిస్తున్నాం. మార్కెట్లో నష్టాలు వచ్చినప్పుడు చిత్తూరు మామిడి రైతులను, గుంటూరు మిర్చి రైతులను, పొగాకు రైతులను ప్రభుత్వం అదనపు నిధులు ఇచ్చి ఆదుకుంది. జే-ట్యాక్స్', అడ్డగోలు రెగ్యులేషన్లతో దోపిడీ చేసిన గత ప్రభుత్వానికి భిన్నంగా, కూటమి ప్రభుత్వం ఆక్వా రైతులకు యూనిట్ రూ.1.50కే విద్యుత్ అందిస్తూ ఆదుకుంటోంది. గతంలో వ్యవసాయాన్ని, సాగునీటి రంగాలను దోచుకున్న వైసీపీ నేతలు.. కూటమి ప్రభుత్వం రైతులకు చేస్తున్న మంచిని చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, వారి అబద్ధాలను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మరని మంత్రి స్పష్టం చేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం బీసీల అభ్యున్నతి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తుంటే, వైఎస్సార్‌సీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి బీసీల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జగన్ పాలనలో బీసీలకు జరిగిన అన్యాయాలు, కూటమి ప్రభుత్వం చేస్తున్న న్యాయాన్ని వివరించారు. అసెంబ్లీలో 34 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెడితే జగన్ కనీసం మద్దతు ఇవ్వకుండా పారిపోయారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థల రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించి, దాదాపు 16,800 మంది బీసీల రాజకీయ అవకాశాలను కాలరాశారు. సొంత కేసుల కోసం ప్రభుత్వ ధనంతో కోట్లాది రూపాయల లాయర్లను పెట్టుకున్న జగన్, బీసీ రిజర్వేషన్ల పరిరక్షణ కోసం కోర్టుల్లో ఒక్క సమర్థుడైన లాయర్‌ను కూడా నిలబెట్టలేదు. ఆనాడు బీసీల హక్కుల కోసం సుప్రీంకోర్టు వరకు పోరాడింది చంద్రబాబు నాయుడే. ఆనాడు దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ బీసీల్లో రాజకీయ నాయకత్వాన్ని పెంచాలని, వారి సమస్యలను వారే ప్రశ్నించేలా చేయాలని స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు తీసుకొచ్చి ఎంతోమందిని నాయకులుగా, కేంద్ర-రాష్ట్ర మంత్రులుగా తీర్చిదిద్దారు. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలో దేశంలోనే మొదటిసారిగా ప్రత్యేక 'బీసీ సబ్-ప్లాన్' తీసుకొచ్చి నిధులు ఖర్చు చేస్తే, జగన్ తన ఐదేళ్ల పాలనలో దాదాపు రూ. లక్ష కోట్ల బీసీ నిధులను దారిమళ్లించి బీసీలకు తీవ్ర ద్రోహం చేశారు. బీసీ కులవృత్తులకు వెన్నుదన్నుగా నిలిచిన 'ఆదరణ' పథకాన్ని రద్దు చేసి వారి జీవనోపాధిని దెబ్బతీశారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీల భూములను బలవంతంగా లాక్కొని అన్యాయం చేశారు. గత ప్రభుత్వ హయాంలో దాదాపు 300 మంది బీసీలను దారుణంగా ఊచకోత కోశారు. నడిరోడ్డుపై మాచర్లలో తోట చంద్రయ్య గొంతు కోసినప్పుడు, రేపల్లెలో పదో తరగతి చదువుతున్న 15 ఏళ్ల అమాయక విద్యార్థి అమర్‌నాథ్ గౌడ్‌పై పెట్రోల్ పోసి సజీవ దహనం చేసినప్పుడు జగన్‌కు బీసీల సంక్షేమం గుర్తురాలేదా? ప్రశ్నించిన బీసీ నాయకులపై అక్రమ కేసులు, హత్య కేసులు బనాయించి జైళ్లకు పంపినప్పుడు మేము బీసీలమని జగన్‌కు కనిపించలేదా? బీసీ నేత గౌతు శిరీషపై వేధింపులు, అనేకమంది బీసీ నాయకులపై అక్రమ కేసులు బనాయించినప్పుడు జగన్ సంక్షేమం ఎక్కడకు పోయింది? వైఎస్సార్‌సీపీ 11 రాజ్యసభ సీట్లలో కేవలం నలుగురికే అవకాశం ఇస్తే, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కేటాయించిన 6 రాజ్యసభ స్థానాల్లో ఏకంగా 3 స్థానాలను (50%) బీసీ సోదరులకే ఇచ్చి చంద్రబాబు గౌరవించారు. జగన్ హయాంలో బీసీలను మంత్రులుగా చేసినా, వారిని కాళ్ల దగ్గర కూర్చోబెట్టుకుని అవమానించారు. మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్‌ను వైవీ సుబ్బారెడ్డి కాళ్ల దగ్గర కూర్చోబెట్టిన ఘటన రాష్ట్ర ప్రజలు మర్చిపోలేదు. దేశంలోనే అతిపెద్ద లిక్కర్ స్కామ్‌లో మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ప్రమేయంపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ ఆధారాలతో విచారణ చేస్తుంటే, దాన్ని బీసీలపై దాడిగా చిత్రీకరించడం హాస్యాస్పదం. రోడ్డు ప్రమాదంలో ఒక అమాయక యాదవ యువకుడు ప్రాణాలు కోల్పోతే, బాధితుడికి న్యాయం చేయాల్సింది పోయి కేసును తారుమారు చేసేందుకు మాజీ మంత్రి సిదిరి అప్పలరాజు ప్రయత్నించడం దుర్మార్గం. నేరాలకు పాల్పడితే చట్టం తన పని తాను చేసుకుపోతుంది. బాబాయ్ హత్య నుంచి తాత్కాలికంగా తప్పించుకోవడానికి గొడ్డలి రాజకీయాలు, నాటకాలు ఆడితే ప్రకృతి ధర్మం తప్పక శిక్షిస్తుంది. బీసీలకు ఇచ్చిన పథకాలను రద్దు చేసి, వారిని అణచివేసిన జగన్మోహన్ రెడ్డికి బీసీల గురించి మాట్లాడే ఏ అర్హత లేదని మంత్రి స్పష్టం చేశారు.

వైఎస్సార్‌సీపీ ఐదేళ్ల దుర్మార్గపు పాలనలో ఆంధ్రప్రదేశ్ 20 ఏళ్లు వెనక్కి వెళ్లిపోయిందని, రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్మోహన్ రెడ్డికి కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదని మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. రాష్ట్ర భవిష్యత్తును బలితీసుకుని, ఇప్పుడు ప్రెస్ మీట్లు పెట్టి అభూత కల్పనలు మాట్లాడితే ప్రజలు నమ్మే స్థితిలో లేరని స్పష్టం చేశారు. విలీనం పేరుతో ఎయిడెడ్ పాఠశాలలను మూసివేసి, విద్యా వ్యవస్థను నాశనం చేసి యువత భవిష్యత్తుతో ఆడుకున్నారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ సంస్కృతిని విస్తరింపజేసింది వైఎస్సార్‌సీపీ నాయకులే. గుజరాత్ ముంద్రా పోర్టులో దొరికిన వేల కోట్ల డ్రగ్స్ మూలాలు కాకినాడ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి వైపే చూపించాయి. దాదాపు రూ.3,500 కోట్ల మద్యం కుంభకోణానికి పాల్పడి, కల్తీ, విషపూరిత మద్యంతో వేలాది మంది ప్రాణాలు తీశారు. హత్య చేసిన సొంత ఎమ్మెల్సీ అనంతబాబును కాపాడింది, తాడేపల్లి ప్యాలెస్ సమీపంలో ఆడబిడ్డపై అఘాయిత్యం జరిగితే పట్టించుకోని చరిత్ర జగన్‌ది. సొంత బాబాయ్ హత్య కేసులో నిందితులను సీబీఐ అరెస్ట్ చేయకుండా అడ్డుకున్నది వాస్తవం కాదా? అద్దంకి ఘటనలో పోలీసులు ఇచ్చిన ఎఫ్ఐఆర్‌లోని సగం అంశాలను వక్రీకరించి జగన్ డ్రామాలు ఆడుతున్నారు. గంజాయి తరలింపుపై దాడి జరిగిన క్రమంలో నిందితుడు పారిపోతుంటే జరిగిన ఘటనను తప్పుదోవ పట్టిస్తున్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై ప్రభుత్వం ఇప్పటికే శాఖాపరమైన చర్యలు తీసుకుంది. తప్పు చేస్తే సొంత పార్టీ వారైనా, అధికారులైనా ఉపేక్షించేది లేదు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ మూలాలను సమూలంగా పెకలించివేయడానికే ప్రత్యేకంగా 'ఈగల్' విభాగాన్ని ఏర్పాటు చేశాం. జగన్ పాలనలో భయపడి పారిపోయిన పారిశ్రామికవేత్తలను తిరిగి రాష్ట్రానికి రప్పించడంలో కూటమి ప్రభుత్వం విజయం సాధించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌ల చొరవతో దేశంలోనే 25% పెట్టుబడులను ఆంధ్రప్రదేశ్‌కు ఆకర్షించి, సుమారు రూ.25 లక్షల కోట్ల పెట్టుబడులకు బాటలు వేశాం. తద్వారా యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నాం. జగన్ తన మేనిఫెస్టోలో 85% హామీలను తుంగలో తొక్కారు. సంపూర్ణ మద్యపాన నిషేధం అని చెప్పి వీధివీధినా మద్యం ఏరులై పారించారు. ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఎన్నికల హామీల్లో 95% అమలు దిశగా అడుగులు వేసింది. 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ ప్రక్రియను చేపట్టి నిరుద్యోగుల కల సాకారం చేశాం. విద్యుత్ ట్రూ-అప్ భారాన్ని తగ్గించి ప్రజలకు ఊరట కల్పించాం. 'తల్లికి వందనం' పథకాన్ని అర్హులైన ప్రతి విద్యార్థికి వర్తింపజేస్తున్నాం. ప్రజా సమస్యలపై చర్చించేందుకు అసెంబ్లీ వేదికగా సిద్ధంగా ఉంటే, జగన్ అసెంబ్లీకి రాకుండా ప్రెస్ మీట్లు పెట్టి ప్రభుత్వంపై బుదరజల్లుతున్నాడు. కనీసం స్వాతంత్ర దినోత్సవం రోజు జాతీయ జెండాను ఎగరేయాలనే కనీస ఇంగితం, దేశభక్తి లేని వ్యక్తి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం విడ్డూరం. ప్రజలకు పూర్తి జవాబుదారీతనంతో పనిచేస్తున్న కూటమి ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని మంత్రి హెచ్చరించారు.

# జయహో బీసీ నినాదం కాదు... టీడీపీ విధానం

## -బీసీలను 'బ్యాక్‌వర్డ్ క్లాస్' స్థాయి నుంచి రాష్ట్రానికే 'బ్యాక్‌బోన్'గా మార్చింది చంద్రబాబు నాయుడు

## -ఎంపీ చింతకాయల విజయ్

ప్రజాభూమి ప్రతినిధి అమరావతి: బీసీల గురించి కొత్తగా వచ్చి చాలామంది ఏదేదో మాట్లాడుతున్నారని టీడీపీ ఎంపీ చింతకాయల విజయ్ అన్నారు. ముందుగా తెలుగుదేశం పార్టీ చరిత్ర తెలుసుకుని మాట్లాడాలని సూచించారు. 1983లో స్వర్గీయ నందమూరి తారకరామారావు గారు టీడీపీని స్థాపించినప్పుడే బడుగు, బలహీన వర్గాల కంటి మంటల నుంచే ఈ పార్టీ పుట్టిందని స్పష్టంగా చెప్పారని గుర్తుచేశారు. గత నాలుగున్నర దశాబ్దాలుగా టీడీపీకి, బీసీలకు మధ్య విడదీయలేని అనుబంధం ఉందన్నారు. అది కేవలం రాజకీయ సంబంధం కాదని, తల్లిబిడ్డల బంధం లాంటిదని పేర్కొన్నారు. బీసీల కష్టాల్లో టీడీపీ అండగా నిలిచిందని, వారి అభ్యున్నతి కోసం నిరంతరం పనిచేస్తోందని తెలిపారు. పసుపు జెండా అంటే బీసీలకు ఆత్మీయత.. బీసీల అండ అంటే తెలుగుదేశం పార్టీకి కొండంత బలమని అన్నారు. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా కాకుండా తమ కుటుంబంలో భాగంగా చూసిన పార్టీ టీడీపీ అని పేర్కొన్నారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా బీసీ అంటే 'బ్యాక్‌వర్డ్ క్లాస్' అని మాత్రమే చూస్తారు. కానీ, ఆంధ్రప్రదేశ్‌లో నారా చంద్రబాబు నాయుడు హయాంలోనే బీసీలను రాష్ట్రానికి వెన్నెముకగా 'బ్యాక్‌బోన్ క్లాస్' గా, అన్ని రంగాల్లోనూ 'బెస్ట్ క్లాస్' గా తీర్చిదిద్దడం జరిగింది. 1987లోనే స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించి సర్పంచులుగా, ఎంపీటీసీలుగా, జెడ్పీటీసీలుగా నిర్ణయాధికార స్థానాల్లో కూర్చోబెట్టిన ఘనత టీడీపీది. స్థానిక సంస్థల్లో దాదాపు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసి, పొలిట్‌బ్యూరోలో, క్యాబినెట్‌లో బీసీలకు సముచిత స్థానం కల్పించారు. ఒక సాధారణ బీసీ వర్గానికి చెందిన నన్ను ఈరోజు రాజ్యసభ సభ్యుడిగా చట్టసభకు పంపారంటే అది చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ గొప్ప మనసు, టీడీపీ విధానాల వల్లే సాధ్యమైంది. బీసీ కులవృత్తులను బలోపేతం చేసి, వారి ఆర్థిక స్వావలంబన కోసం 'ఆదరణ' వంటి విప్లవాత్మక పథకాలను తీసుకొచ్చి అన్ని బీసీ కులాలకు అండగా నిలిచింది చంద్రబాబు నాయుడు . స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దశాబ్దాల పాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ బీసీలను కేవలం ఓటు బ్యాంకుగానే చూసింది తప్ప ఏనాడూ నిర్ణయాధికారంలోకి రానివ్వలేదు. ఇక వైఎస్సార్సీపీ పాలనలో బీసీలకు ఒరిగిందేమీ లేదు; వారికి మేలు చేశామని ప్రగల్భాలు పలుకుతూ వాస్తవానికి వారిని బానిసల్లా చూస్తూ కాళ్ల దగ్గర కూర్చోబెట్టుకున్న దారుణ దృశ్యాలను రాష్ట్ర ప్రజలంతా చూశారు. ఆంధ్రప్రదేశ్ అయినా, తెలంగాణ అయినా బీసీ నాయకులను అగ్రభాగాన నిలిపి, కీలక నిర్ణయాల్లో వారిని భాగస్వాములను చేసిన ఏకైక పార్టీ తెలుగుదేశం. బడుగు బలహీన వర్గాల సంక్షేమం, రాజకీయ ఎదుగుదల కేవలం టీడీపీతోనే సాధ్యం. వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో బీసీలపై జరిగిన అరాచకాలు, దాడులు, హత్యలను ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరు. బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్మోహన్ రెడ్డికి ఏమాత్రం లేదని విమర్శించారు. బాపట్ల జిల్లా రేపల్లెలో తన అక్కను వేధిస్తున్నారని ప్రశ్నించిన 15 ఏళ్ల అమర్నాథ్ గౌడ్ అనే బీసీ బాలుడిని సజీవ దహనం చేస్తే కనీసం స్పందించని వ్యక్తి జగన్ రెడ్డి. ప్రొద్దుటూరులో జగనన్న కాలనీ భూ అక్రమాలను బయటపెట్టారని నందం సుబ్బయ్య అనే బీసీ నాయకుడిని నడిరోడ్డుపై దారుణంగా తల నరికి చంపేశారు. మాచర్లలో చంద్రయ్య అనే బీసీ కార్యకర్తను రోడ్డుపై పడేసి ప్రాణాలు తీశారు. బీసీలను ఇలా ఊచకోత కోస్తుంటే జగన్ రెడ్డి ఏనాడూ నోరు విప్పలేదు. నందం సుబ్బయ్య కుటుంబం రోదిస్తుంటే నారా లోకేష్ తక్షణమే వెళ్లి ఆ కుటుంబాన్ని ఓదార్చారు. చంద్రయ్య చనిపోయినప్పుడు చంద్రబాబు నాయుడు స్వయంగా వెళ్లి పాడె మోసి 'ఇది నా కుటుంబం' అంటూ ఆదుకున్నారు. 50కి పైగా బీసీ కార్పొరేషన్లు పెట్టామని గొప్పలు చెప్పుకున్న జగన్ రెడ్డి, ఏ ఒక్క కార్పొరేషన్‌కైనా సొంత కార్యాలయం, కుర్చీ ఇచ్చారా? ఒక్క రూపాయి నిధులైనా కేటాయించారా? బీసీ సబ్ ప్లాన్ నిధులన్నింటినీ దారిమళ్లించి, బీసీ రుణాలను పూర్తిగా నిలిపివేశారు. జీవోలను వెబ్‌సైట్‌లో పెట్టకుండా డార్క్‌లో ఉంచి పరిపాలన సాగించారు. స్థానిక సంస్థల్లో టీడీపీ ప్రభుత్వం 34 శాతం రిజర్వేషన్లు కల్పించి బీసీలను రాజకీయంగా అగ్రస్థానంలో నిలబెడితే, 2020లో జగన్ రెడ్డి కుట్రపూరితంగా రిజర్వేషన్లను 23.14 శాతానికి తగ్గించేశారు. దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు దక్కాల్సిన దాదాపు 16,800 రాజకీయ పదవులు గల్లంతయ్యాయి. బీసీ అంటే బ్యాక్‌వర్డ్ క్లాస్ కాదు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 'బ్యాక్‌బోన్ క్లాస్' అని నిరూపించిన ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు . బీసీల ఆర్థికాభివృద్ధికి, రాజకీయ ప్రాధాన్యతకు తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది. వైసీపీ ప్రభుత్వం తగ్గించిన బీసీ రిజర్వేషన్లను పునరుద్ధరిస్తూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు తిరిగి 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ క్యాబినెట్‌లో చారిత్రక నిర్ణయం తీసుకుని జీవో విడుదల చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ది. ఈ నిర్ణయంతో స్థానిక సంస్థల్లో దాదాపు 54 వేల మంది బీసీలు ప్రజాప్రతినిధులుగా, నాయకులుగా ఎదిగే గొప్ప అవకాశం దక్కింది. 1995 నుంచే బడుగు బలహీన వర్గాలకు అగ్రతాంబూలం ఇచ్చిన ఘనత చంద్రబాబు ది. ఎర్రన్నాయుడు ని కేంద్ర మంత్రిగా,



జి.ఎం.సి. బాలయోగి ని లోక్‌సభ స్పీకర్‌గా, ప్రతిభా భారతి ని శాసనసభ స్పీకర్‌గా అత్యున్నత స్థానాల్లో కూర్చోబెట్టింది తెలుగుదేశం పార్టీయే. గత ప్రభుత్వంలో సీనియర్ బీసీ నేత కింజరాపు అచ్చెన్నాయుడు గారి ఇంటిపై తెల్లవారుజామున నాలుగు గంటలకే పోలీసులు గోడలు దూకి, సర్జరీ జరిగిన సమయంలో, కోవిడ్ ఉన్నా కనికరం లేకుండా అరెస్ట్ చేసి జైల్లో పెట్టి చిత్రహింసలకు గురిచేశారు. రామతీర్థం పర్యటన సందర్భంగా ఉత్తరాంధ్ర బీసీ నేత కిమిడి కళా వెంకట్రావు పై అక్రమంగా హత్యాయత్నం కేసు బనాయించి రాత్రికి రాత్రే అరెస్ట్ చేశారు. విశాఖలో దివంగత సబ్బం హరి ఇంటి ప్రహరీని కూల్చివేసి తీవ్ర మానసిక క్షోభకు గురిచేశారు. మంగళగిరి దగ్గర కార్పొరేషన్ల ప్రమాణ స్వీకార సభలో సరైన ఆహారం కూడా అందించకపోవడంతో ఆహారం వికటించి బీసీ నేతలు ఆసుపత్రుల పాలైన విషయాన్ని ఎవరూ మర్చిపోలేదు. ఉత్తరాంధ్ర సహా అన్ని ప్రాంతాల్లో వై.వి. సుబ్బారెడ్డి, విజయసాయి రెడ్డి, పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి లాంటి వారిని పెత్తందార్లుగా పెట్టి, బీసీలను వారి కాళ్ల దగ్గర బానిసల్లా కూర్చోబెట్టుకున్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో బీసీలపై దాదాపు 26 వేల ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి వేధించడమే కాకుండా, 300 మంది బీసీలను పొట్టనబెట్టుకున్నారు. వైసీపీలో బీసీలను కేవలం బానిసల్లా చూస్తే, తెలుగుదేశం పార్టీలో మాత్రం పార్టీ అధినేత ముందు బల్లగుద్ది మా హక్కులు ఇవని అడిగే స్వేచ్ఛ, గౌరవం బీసీలకు ఉన్నాయి. బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవానికి, రాజకీయ సాధికారతకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. బడుగు, బలహీన వర్గాలు ఎవరి కిందో సామంత రాజుల పాలనలో బానిసలుగా బతికే రోజులు పోయాయి. బీసీల ఆర్థికాభివృద్ధి, జీవన ప్రమాణాలు పెంచే దిశగా కేంద్రంలో బీసీ ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో, రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ విశేషంగా కృషి చేస్తున్నారు. ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లోని బడుగు బలహీన వర్గాల తలసరి ఆదాయం పెంచడమే లక్ష్యంగా భారీ ప్రాజెక్టులు వస్తున్నాయి. ఉత్తరాంధ్రలో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్, డేటా సెంటర్లు, భోగాపురం వద్ద అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం వంటి భారీ ప్రాజెక్టుల ద్వారా వేలాది మంది బీసీ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించబోతున్నాయి. గత వైసీపీ పాలనలో బీసీలను కేవలం ఇళ్లపై దాడులు చేయడానికి, గొడవలు సృష్టించడానికే వాడుకున్నారు. పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి లాంటి పెద్దలు ఏనాడైనా దాడులకు వెళ్లారా? కేవలం బీసీలనే పావులుగా వాడుకుని వారి జీవితాలను నాశనం చేశారు. అందుకే ఆ నియంతృత్వ పాలనకు ప్రజలు 11 సీట్లతో బుద్ధి చెప్పారు. గత ప్రభుత్వంలో నష్టపోయిన, వేధింపులకు గురైన ప్రతి బీసీ కుటుంబాన్ని ఆదుకుంటామని 'యువగళం' పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన మాటకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ కోటా ద్వారా దాదాపు 8,300 పైగా రాజకీయ పదవులు బీసీ మహిళలకే దక్కబోతున్నాయి. ఇది మహిళా సాధికారతకు కూటమి ప్రభుత్వం ఇస్తున్న అత్యున్నత గౌరవం. ఐదేళ్ల పాలనలో బీసీ కార్పొరేషన్లకు నిధులు, కుర్చీలు ఎందుకు ఇవ్వలేదు? బీసీ రుణాలు, ఆదరణ పథకాన్ని ఎందుకు అటకెక్కించారు? చేసిన స్కాములు, అరాచకాలను కప్పిపుచ్చుకోవడానికి బీసీ కార్డును వాడుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఉత్తరాంధ్ర నుంచి వచ్చిన ఒక సాధారణ బీసీ నేతగా నన్ను గుర్తించి రాజ్యసభకు పంపిన ఘనత టీడీపీది. బీసీలను వాడుకుని వదిలేసిన జగన్ రెడ్డిని, వైసీపీని రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల ప్రజలే రాజకీయంగా సమాధి కట్టడం ఖాయం. గత ప్రభుత్వంలో బీసీలను కేవలం దాడులు చేయడానికే పావులుగా వాడుకున్నారు. ఇప్పుడు లిక్కర్ స్కామ్‌లో వాస్తవాలు బయటకు వస్తుంటే, కేంద్ర దర్యాప్తు సంస్థలు (ఈడీ) విచారణ చేస్తుంటే, తప్పులను కప్పిపుచ్చుకోవడానికి బీసీలపై తప్పుడు కేసులు పెడుతున్నారంటూ కొత్త నాటకానికి తెరతీస్తున్నారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో అక్రమ ఏకగ్రీవాల కోసం దౌర్జన్యాలు చేయడం, అభ్యర్థుల నామినేషన్ పత్రాలను లాక్కొని చింపేయడం వంటి అప్రజాస్వామిక సంస్కృతిని సృష్టించింది జగన్ రెడ్డి ప్రభుత్వమే. బెదిరింపులు, భయానక వాతావరణంతోనే అప్పట్లో ఎన్నికలు నిర్వహించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అలాంటి అరాచకాలకు తావుండదు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఎన్నికల కమిషన్ పర్యవేక్షణలో పటిష్టమైన శాంతిభద్రతల నడుమ ఎన్నికలు అత్యంత పారదర్శకంగా, ప్రజాస్వామ్యబద్ధంగా జరుగుతాయి. పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా చంద్రబాబు నాయుడు గారు, నారా లోకేష్ గారు కల్పిస్తున్న ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, బడుగు బలహీన వర్గాల నాయకత్వాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

# దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తాం-ఎంపీ కేశినేని చిన్ని

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: విజయవాడలోని ప్రసిద్ధ శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి దేవస్థానం (పాత శివాలయం), శ్రీ విజయేశ్వర స్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల/పాలకమండళ్ల ప్రమాణ స్వీకార కార్యక్రమాల్లో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బుద్ధా వెంకన్న, నూర్ బాషా కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్, నాగవంశం కార్పొరేషన్ చైర్మన్ ఎరబోతు రమణ, జనసేన పార్టీ నాయకులు అమ్మిశెట్టి వాసు, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ తదితరులతో కలిసి ఎంపీ కేశినేని చిన్ని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ, విజయవాడ నగర చరిత్రలో పాత శివాలయానికి ఎంతో విశిష్టమైన ప్రాముఖ్యత ఉందన్నారు. శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి ఆలయం ఏర్పడిన అనంతరం విజయవాడ అభివృద్ధి క్రమంగా ప్రారంభమైందని ఆయన పేర్కొన్నారు. ఎంతో ప్రసిద్ధి చెందిన ఈ ఆలయానికి ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుంటారని, వారికి అవసరమైన అన్ని సౌకర్యాలను ధర్మకర్తల మండలి సమకూర్చాలని సూచించారు. నూతన ధర్మకర్తల మండలి చైర్మన్‌తో పాటు సభ్యులందరికీ ఎంపీ కేశినేని చిన్ని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి తన వంతుగా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అదేవిధంగా శ్రీ విజయేశ్వర స్వామి దేవస్థానం నూతన పాలకమండలి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ,ఆర్యవైశ్య సామాజిక వర్గానికి దైవభక్తితో పాటు దానధర్మాల పట్ల కూడా ఎంతో ఆసక్తి, సేవాభావం ఉందన్నారు. ఆర్యవైశ్య పెద్దలందరినీ సమన్వయం చేసుకుని, డూండి రాకేష్ వంటి నాయకులు ప్రభుత్వ సహకారంతో పాటు సమాజ సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. రాబోయే పుష్కరాల నాటికి నిధుల కోసం ఎదురుచూడకుండా ఆలయ అభివృద్ధి



పనులు వేగంగా ముందుకు సాగాలని ఎంపీ కేశినేని చిన్ని అన్నారు. ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు. నూతన పాలకమండలి చైర్మన్, సభ్యులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఆర్యవైశ్య పెద్దలందరి సహకారం, భక్తుల భాగస్వామ్యంతో శ్రీ విజయేశ్వర స్వామి దేవస్థానం అంచెలంచెలుగా అభివృద్ధి చెంది మరింత వైభవాన్ని సంతరించుకోవాలని ఎంపీ కేశినేని చిన్ని ఆకాంక్షించారు. విజయవాడలోని ఈ రెండు ప్రముఖ శైవ క్షేత్రాల అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు పాలకమండళ్లు సమర్థవంతంగా పనిచేయాలని ఆయన సూచించారు. దేవాలయాల ఆధ్యాత్మిక ప్రాధాన్యతను కాపాడుతూ వాటి అభివృద్ధికి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, భక్తులు, దాతలు సమన్వయంతో ముందుకు సాగాలని ఎంపీ కేశినేని చిన్ని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాత శివాలయం ధర్మకర్తల మండలి నూతన చైర్మన్ ధనేకుల వెంకట సుబ్బారావ, ధర్మకర్తల మండలి సభ్యులు ఈది పార్వతి, కొజ్జా శేషారావు, కొట్టేటి సరిత రాజేశ్వరి, పోతిన ధర్మారావు, పోతుగుంట శాంతి,ఇప్పర్తి లక్ష్మి, అబ్బూరి నాగ శ్రీనివాస్, పత్తి శివరామకృష్ణ, ఎర్ర సునీత,నరంశెట్టి కుర్మారావు విజయేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ దర్శి సీతామహాలక్ష్మి , సభ్యులు నక్క కృష్ణ,అడ్లూరి శివకుమారి, చింతపల్లి సత్యనారాయణ, బండారు బాబురావు, పెల్లూరి మణిమాల,రత్నవత్ హారతి, ఎర్రంశెట్టి విశ్వేశ్వరరావు, ఆలమూరు శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు

# బైక్, ఆలయ దొంగతనాల ముఠా అరెస్ట్

## - రూ.8.08 లక్షల సొత్తు స్వాధీనం

ప్రజాభూమి,పులివెందుల



మోటార్ సైకిళ్లు, ఆలయాల్లో దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రూ.8.08 లక్షల విలువైన సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు అర్బన్ సీఐ శ్రీరామ్ తెలిపారు. జిల్లా ఎస్పీ షల్కే నచ్చికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు పులివెందుల ఎస్‌డీపీవో బి.మురళి ఆధ్వర్యంలో అర్బన్ సీఐ శ్రీరామ్, ఎస్సైలు మధుసూదన్ రెడ్డి, తిమోతి, సిబ్బంది ప్రత్యేక దర్యాప్తు చేపట్టారు.బుధవారం పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశంలో సీఐ మాట్లాడుతూ.. మిట్టమల్లేశ్వర స్వామి ఆలయం సమీపంలో బైక్ దొంగతనాలు, కనంపల్లి సమీపంలోని శ్రీ నామాలగుండు సిద్ధలింగేశ్వర స్వామి ఆలయ చోరీ కేసుల్లో పక్కా సమాచారంతో బుధవారం ఉదయం హెలిప్యాడ్ వద్ద కంప చెట్ల సమీపంలో, కదిరి రింగ్ రోడ్డు వద్ద నిందితులను అదుపులోకి తీసుకున్నామన్నారు.పొద్దుటూరుకు చెందిన భూపతి మధు (27) ను అరెస్టు చేసి అతని నుంచి రూ.7.08 లక్షల విలువైన 7 బైకులను స్వాధీనం చేసుకున్నామన్నారు.నామాలగుండు ఆలయ చోరీ కేసులో పులివెందులకు చెందిన గురువింటి మధుకృష్ణ, వెంకట శివయ్యలను అరెస్టు చేసి ఆలయంలో దొంగిలించిన రెండు పాత ఇనుప తలుపులు, ఒక ఇనుప కిటికీ, 250 కిలోల స్లాబ్ ఇనుప కడ్డీలు విక్రయించగా వచ్చిన రూ.1 లక్ష నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు.ముగ్గురిని కోర్టులో హాజరుపరిచామని, కేసులు ఛేదించిన డీఎస్పీ మురళి నాయక్, సీఐ శ్రీరామ్, ఎస్సైలు, సిబ్బందిని ఎస్పీ అభినందించారని తెలిపారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట బందోబస్తు

ప్రజాభూమి ప్రతినిధి, మార్కాపురం:



ఈ నెల 31వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెలిగొండ ప్రాజెక్ట్ నుంచి నీటిని విడుదల చేయనున్న సందర్భంగా, దోర్నాల మండలం గంటవానిపల్లి వద్ద ముఖ్యమంత్రి పర్యటన మరియు బహిరంగ సభా ఏర్పాట్లను మార్కాపురం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజుతో పాటు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి,మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మరియు ఇతర అధికారులతో కలిసి ముందస్తు భద్రత సమన్వయం ద్వారా బందోబస్తు ఏర్పాట్లు, వాహనాల రూట్ మార్గమును పరిశీలించారు.ముఖ్యమంత్రి హెలికాప్టర్ దిగే హెలిప్యాడ్ ప్రాంతం, బహిరంగ సభా స్థలం, వాహనాల పార్కింగ్ ప్రాంతాలు, ఫీడర్ కెనాల్, జలహారతి జరిగే ప్రదేశాలను పరిశీలించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించడంతో పాటు, సీఎం కాన్వాయ్ వెళ్లే మార్గాన్ని కూడా పరిశీలించారు. బందోబస్తు, భద్రతా చర్యలపై పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ పలు సూచనలు చేశారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి భద్రతా లోపాలు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించి, తగిన చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ సూచించారు. హెలిప్యాడ్ ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టడంతో పాటు, ప్రజా వేదిక మరియు ఫీడర్ కాలువ వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు ఇతరుల వాహనాలకు వేర్వేరు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలన్నారు.

# ఏకగ్రీవాలపై వైసీపీ ద్వంద్వ వైఖరి

ప్రజాభూమి, సిద్ధవటం: స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కడా ఏకగ్రీవాలు ఉండకూడదని వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉందని టీడీపీ నేతలు విమర్శించారు.



బుధవారం సిద్ధవటం మండలం దిగువపేట గ్రామంలో రాజంపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి చమర్తి జగన్మోహన్‌రాజు ఆధ్వర్యంలో ఇంటింటా టీడీపీ కరపత్రాల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలు విశ్వాసంతో ఉన్నారని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చూసి వైసీపీ ఓర్వలేకపోతోందని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు ఘనమైన తీర్పు ఇవ్వడం ఖాయమని పేర్కొన్నారు. వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లలో బలవంతపు ఏకగ్రీవాలు చేసింది మీరే కాదా? అని ప్రశ్నించారు. ఇప్పుడు ఏకగ్రీవాలపై వైసీపీ నేతలు జగన్నాటకం ఆడుతున్నారని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవాలు సాధారణమేనని, దీనిపై వైసీపీ ద్వంద్వ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు రాజశేఖర్, క్లస్టర్ ఇన్‌చార్జి రాజనాయుడు,వఅం పార్లమెంట్ ఉపాధ్యక్షుడు నాగమునిరెడ్డి, పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షుడు రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ నగర్ వాసుల సమస్య పరిష్కరించండి -

## ఆర్డీవోతో కలిసి పరిశీలించిన వైఎస్ మనోహర్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణంలోని రాజీవ్ గాంధీ కాలనీలో నేషనల్ హైవే విస్తరణకు ఇళ్లు కోల్పోతున్న ప్రజల వినతి మేరకు బుధవారం ఆర్డీవో చిన్నయ్య కాలనీని సందర్శించి పరిశీలించారు.విషయం తెలుసుకున్న మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లె కిషోర్ అక్కడికి చేరుకుని అధికారులతో కలిసి ఇళ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా వైఎస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా ఇక్కడ నివాసం ఉంటున్న వారికి ప్రభుత్వం స్థలం చూపించి నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఇళ్లలోకి వెళ్లే దారి లేకుండా కాంట్రాక్టర్లు గుంతలు తవ్వడం దారుణమన్నారు. నష్టపరిహారం ఇచ్చే వరకు పనులు ఆపి, వారికి స్థలం కేటాయిస్తే ఆ డబ్బుతో మళ్లీ ఇళ్లు కట్టుకుంటారని, ఉన్నతాధికారులతో మాట్లాడి న్యాయం చేయాలని కోరారు.దీనికి ఆర్డీవో చిన్నయ్య స్పందిస్తూ.. ఇళ్లు కోల్పోతున్న బాధితుల పరిస్థితి అర్థమైందని, వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని, ఎవరూ ఇబ్బంది పడవద్దని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# పులివెందుల తాగునీటి ప్రాజెక్టుపై క్రెడిట్ చోరీ మానుకోవాలి - సర్వోత్తమ్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల నియోజకవర్గ మెగా వాటర్ ప్రాజెక్టుపై కూటమి ప్రభుత్వం క్రెడిట్ చోరీ రాజకీయాలు మానుకోవాలని వైఎస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి కంచర్ల సర్వోత్తమ్ రెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రూ.500 కోట్లు నిధులు కేటాయించి కరోనా కష్టకాలంలోనూ నిరంతరాయంగా పనులు చేయించి 60 నుంచి 70 శాతం ప్రాజెక్టును పూర్తి చేసిన ఘనత వైసీపీదే అని స్పష్టం చేశారు.కూటమి ప్రభుత్వం ఏడాది కాలంగా ప్రాజెక్టును పక్కనపెట్టి, ఇప్పుడు కేవలం ట్యాంకులు, పైపులకు కనెక్షన్లు ఇస్తూ తామే తెచ్చినట్లు తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు. ఏడాది క్రితమే ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆధారాలతో క్రెడిట్ చోరీని బయటపెట్టారని గుర్తు చేశారు.దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి ఎంపీగా ఉన్నప్పుడే అప్పటి ప్రధాని పీవీ నరసింహారావును పులివెందులకు రప్పించి పార్నపల్లి పథకం ద్వారా 170 గ్రామాలకు తాగునీరు అందించిన ఘనత వైఎస్సార్ కుటుంబానిదే అన్నారు.కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే జగన్ హయాంలో ఏర్పాటైన మెడికల్ కాలేజీకి మంజూరైన 50 ఎంబీబీఎస్ సీట్లను ఎందుకు వెనక్కి పంపించారోలి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పెండింగ్ సంపులు, లిఫ్ట్ ఇరిగేషన్, గ్రామీణ రోడ్లకు నిధులు విడుదల చేయాలని కోరారు.

# అలరించిన కవి సమ్మేళనం

ప్రజాభూమి,
హిందూపురం టౌన్

మిలాదున్నబీ సందర్భంగా ముస్లిం రచయితల సంఘం ఆధ్వర్యంలో బుధవారం హిందూపురంలోని ఎన్జీవో హోమ్‌లో కవి సమ్మేళనం నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి, సామాజిక సేవకులు, కవి, రచయిత కల్లూరు ఉమర్ ఫారూఖ్ ఖాన్ ఆధ్వర్యంలో సత్యసాయి జిల్లా కన్వీనర్ మాణిక్యం ఇసాక్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. దాదాపు 30 పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొని మహమ్మద్ ప్రవక్త సుగుణాలు, మతసామరస్యం, పరమత సహనం, సోదరభావం, వసుధైక కుటుంబ నిర్మాణంపై తెలుగు కవితలు, ప్రసంగాలు వినిపించారు. ఈ సందర్భంగా వక్తలు ప్రవక్త సందేశాలను వివరిస్తూ ప్రకృతి పరిరక్షణ, ఆకలితో ఉన్నవారికి అన్నదానం, సమాజానికి మేలు చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. దేశం అభివృద్ధి పథంలో పయనించాలంటే కుల, మత, ఉగ్రవాద భావజాలాలను సమూలంగా నిర్మూలించాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, పుస్తకాలను బహూకరించారు. ముఖ్య అతిథులకు భారతీయ ముస్లిం లెజెండ్స్ పుస్తకాన్ని ఉమర్ ఫారూఖ్ ఖాన్ అందజేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి గంగప్ప, జామియా మసీదు ముతవల్లీ జానీ, కల్లూరు రాఘవేంద్రరావు, చంద్రశేఖర్, వడ్డీ సుధాకర్, విశ్రాంత ఇన్‌స్పెక్టర్ ఇక్బాల్, ప్రధానోపాధ్యాయుడు ముస్తఫా ఖాన్, కల్మాడీ లక్ష్మీశ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాభూమి

జనరల్

గురువారం , ఆగష్టు 27, 2026 12




## వర్ల రామయ్య ఆత్మీయ అభినందన సభను విజయవంతం చేయాలి : విక్కుర్తి

ప్రజా భూమి ప్రతినిధి అవనిగడ్డ

తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య శాసనమండలి సభ్యునిగా ఎన్నికైన సందర్భంగా ఆత్మీయ అభినందన సభ నిర్వహించనున్నట్లు అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ విక్కుర్తి శ్రీనివాసరావు తెలిపారు.ఈ సందర్భంగా సభకు సంబంధించిన పోస్టర్‌ను విక్కుర్తి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం క్రమశిక్షణతో పనిచేస్తూ, ప్రజా సేవకు అంకితమైన నాయకులను గౌరవించడం పార్టీ కార్యకర్తల బాధ్యత అన్నారు. వర్ల రామయ్యకు నిర్వహిస్తున్న ఆత్మీయ అభినందన సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం ఆగస్టు 29వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు గుంటూరులోని వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని విక్కుర్తి శ్రీనివాసరావు కోరారు. ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు,అవనిగడ్డ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు,కృష్ణాజిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ,కృష్ణాజిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత,కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కొల్లూరి బసవేశ్వరరావు,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి దిరిశం బాలకోటయ్య,అవనిగడ్డ నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు దిరిశం వెంకట్రావు,అవనిగడ్డ నియోజకవర్గ తెలుగు విద్యార్థి విభాగం అధ్యక్షులు మంచాల మహేంద్ర,పాత ఎడ్లంక గ్రామ టీడీపీ అధ్యక్షులు కొల్లూరి వాసు, నాగాయలంక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బలుసుపల్లి రత్నకుమార్,పులిగడ్డ గ్రామ మాజీ సర్పంచ్ దాసి హాజీ బాబు,పార్టీ నాయకులు నాగిడి రాంబాబు,కుంపటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మాతృ భాష తెలుగును ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలి



ప్రజా భూమి ప్రతినిధి అవనిగడ్డ

తెలుగు భాష, సంస్కృతిని కాపాడుకోవడంలో 'పాడనా తెలుగు పాట'లాంటి ప్రయత్నాలు ఎంతో అవసరమని విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కె.వి.రమణాచారి అన్నారు. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ రవీంద్ర భారతిలో ప్రముఖ గాయని భూదేవి సేకరించి, సంకలనం చేసిన 'పాడనా తెలుగుపాట' పుస్తక అభినందన, వీడియో ఆవిష్కరణ సభ ఘనంగా నిర్వహించారు. అవనిగడ్డ ఎమ్మెల్యే డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ.. భూదేవి తెలుగు భాష పరిరక్షణకు చేస్తున్న కార్యక్రమాలను కొనియాడారు. మాతృ భాష పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. డాక్టర్ రమణాచారి మాట్లాడుతూ మధురగాయని భూదేవి సంకలనం చేసిన 'పాడనా తెలుగు పాట' పేరిట భాషా పరిరక్షణకు చక్కటి ప్రయత్నం చేశారని అభినందించారు. ఈ సందర్భంగా బుద్ధప్రసాద్ గారిని ఘనంగా సత్కరించారు. ముందుగా స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## ట్రస్ట్ ప్రారంభోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎంపీ వల్లభనేని బాలశౌరి..



మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

మచిలీపట్నం జనసేన పార్టీ పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి నివాసంలో స్వేచ్ఛ ఎడ్యుకేషన్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎంపీ వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ, మచిలీపట్నానికి చెందిన షేక్ రఫీ మరియు ఆయన స్నేహితులు కలిసి సమాజ సేవే లక్ష్యంగా స్వచ్ఛంద సేవా సంస్థను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. మచిలీపట్నం, పరిసర ప్రాంతాల్లో ఆకలితో బాధపడుతున్న పేదలకు ఆహారం అందించడంతో పాటు, తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు విద్యను అందించాలనే సంకల్పంతో ట్రస్ట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. సమాజంలో ఎంతోమంది పేదలు కనీస ఆహారం, విద్య కోసం ఎదురు చూస్తున్నారని, అలాంటి వారికి అండగా నిలిచేందుకు స్వేచ్ఛ ఎడ్యుకేషన్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ ముందుకు రావడం ఆదర్శప్రాయమని ఎంపీ తెలిపారు.ట్రస్ట్ ద్వారా చేపట్టే సేవా కార్యక్రమాలు మరింత విస్తరించి, పేదలు మరియు నిరుపేదలకు అండగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, ట్రస్ట్ సభ్యులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీసీపీడీసీఎల్ డైరెక్టర్ టీవీఎస్ఎన్ మూర్తి విస్తృత తనిఖీలు

### ఏఈ పరీక్షా కేంద్రాలు, సబ్‌స్టేషన్ పనుల పరిశీలన



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

ఆంధ్రప్రదేశ్ మధ్యప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (APCPDCL) డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ & హెచ్‌ఆర్) టీవీఎస్ఎన్ మూర్తి బుధవారం కృష్ణా జిల్లా పెడన, మచిలీపట్నం ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటిం చారు.పరీక్షా కేంద్రాల్లో సౌకర్యాలపై ఆరాపెడన: ముందుగా పెడనలోని 'వాసవి కాలేజ్ ఆఫ్ ఇంజినీ రింగ్'లో ఏర్పాటు చేసిన ఏఈ (సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్) నియామక పరీక్షా కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. అభ్యర్థులకు కల్పించిన మౌలిక వసతులు, భద్రతా ఏర్పాట్లు, పరీక్ష నిర్వహణ తీరుపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, అధికారులకు పలు సూచనలు చేశారు.మచిలీపట్నం: అనంతరం మచిలీపట్నంలోని 'యలమంచిలి జనార్ధనరావు ఇంజినీరింగ్ కళాశాల'లోని పరీక్షా కేంద్రాన్ని సంద ర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.సబ్‌స్టేషన్ పనులు గడువులోగా పూర్తి చేయాలి.పరిశీలన అనంతరం నూతనంగా నిర్మిస్తున్న 33/11 కేవీ సెమీ ఇండోర్ సబ్‌స్టేషన్ పనులను డైరెక్టర్ తనిఖీ చేశారు. పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించిన ఆయన, నిర్మాణంలో ఏమాత్రం నాణ్య తా ప్రమాణాలు తగ్గకూడదని స్పష్టం చేశారు. నిర్దేశిత గడువులోగా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.ఈ పర్యటనలో కృష్ణా సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ (SE) హరిబాబుతో పాటు విద్యుత్ శాఖకు చెందిన పలువురు అధికారులు, ఇంజినీర్లు పాల్గొన్నారు.



## లడ్డూ ప్రసాదం తయారీలో ఆధునిక సాంకేతికత

### యాదగిరిగుట్ట లడ్డూ పోటును పరిశీలించిన దుర్గగుడి ఈవో & అధికారుల బృందం

### అత్యాధునిక యంత్రాల ఏర్పాటుకు క్షేత్రస్థాయి అధ్యయనం.. తిరుమల తర్వాత యాదగిరిగుట్ట పరిశీలన

ప్రజాభూమి ప్రతినిధి,ఇంద్రకీలాద్రి:

విజయవాడ ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో శ్రీ అమ్మవారి పవిత్ర లడ్డూ ప్రసాదం తయారీలో అత్యాధునిక యంత్రాల వినియోగం, పరిశుభ్రత మరియు నాణ్యతా ప్రమాణాల పెంపుదలే లక్ష్యంగా దేవస్థాన ఉన్నతాధికారుల బృందం క్షేత్రస్థాయి అధ్యయనం చేపట్టింది. ఇందులో భాగంగా బుధవారం ఉదయం తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట (శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం) లడ్డూ పోటును దుర్గగుడి అధికారులు స్వయంగా సందర్శించి, పరిశీలించారు.ఆలయ కార్యనిర్వహణాధికారి వి.కె. శీనా నాయక్ నేతృత్వంలో ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎల్. రమాదేవి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పి.చంద్ర శేఖర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అశోక్ కుమార్ తదితర సాంకేతిక బృందం ఈ అధ్యయన పర్యటనలో పాల్గొంది. యాదగిరిగుట్ట ఆలయ లడ్డూ పోటులో లడ్డూ బూందీ తయారీ, మిక్సింగ్, లడ్డూలు చుట్టే విధానం, ప్యాకింగ్ ప్రక్రియల్లో వినియోగిస్తున్న అత్యాధునిక ఆటోమేటెడ్ యంత్రాల పనితీరును అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించారు.తక్కువ సమయంలో ఎక్కువ సంఖ్యలో, మానవ ప్రమేయం తక్కువగా ఉంటూ అత్యున్నత పరిశుభ్రత (హైజీన్) ప్రమాణాలతో లడ్డూలను ఏ విధంగా తయారు చేస్తున్నారనే సాంకేతిక అంశాలను అక్కడి పోటు నిపుణులు, ఆలయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇంద్రకీలాద్రిపై నూతనంగా నిర్మించిన 'శ్రీ దుర్గా భవానీ మహా ప్రసాద భవనం' (లడ్డూ పోటు)లో అత్యాధునిక యంత్రాలు ఏర్పాటు చేసే క్రమంలో ఇప్పటికే తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డూ పోటును పరిశీలించిన అధికారులు, మరింత సమగ్ర సమాచారం మరియు అనుభవం కోసం నేడు యాదగిరిగుట్ట యంత్ర పరిజ్ఞానాన్ని కూడా అధ్యయనం చేశారు. దసరా శరన్నవరాత్రులు వంటి భారీ ఉత్సవాలతో పాటు నిత్యం ఇంద్రకీలాద్రికి వచ్చే లక్షలాది మంది భక్తులకు రుచికరమైన, నాణ్యమైన లడ్డూ ప్రసాదాలను ఎలాంటి కొరత లేకుండా వేగవంతంగా అందించేందుకు ఈ అధ్యయనం ఎంతో దోహదపడుతుందని అధికారులు తెలిపారు. తిరుమల, యాదగిరిగుట్ట క్షేత్రాల్లోని ఉత్తమ విధానాలు, ఆధునిక యంత్ర పరిజ్ఞానాన్ని సమన్వయం చేసుకుంటూ త్వరలోనే దుర్గగుడి నూతన మహా ప్రసాద భవనంలో పూర్తిస్థాయి యాంత్రీకృత వ్యవస్థను ఏర్పాటు చేయడానికి ధర్మకర్తల మండలి చైర్మన్, దేవాదాయ శాఖ కమిషనర్ వార్లకు వివరిస్తామని దేవస్థానం ఈవో వెల్లడించారు.

## ఓటర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

### ఓటర్ జాబితాలో పేరు లేకపోయినా, వివరాల్లో తప్పులున్నా సరిచేసుకునే అవకాశం: ప్రత్యేక క్యాంపెయిన్ డేస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### వీఎంసీ కమిషనర్, డెప్యూటీ జిల్లా ఎన్నికల అధికారి ధ్యానచంద్ర



ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ:

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 29, 30 తేదీల్లో అనగా శని, ఆదివారాల్లో ప్రత్యేక క్యాంపెయిన్ డేస్ నిర్వహిస్తున్నట్లు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ మరియు డిప్యూటీ జిల్లా ఎన్నికల అధికారి ధ్యానచంద్ర బుధవారం నాడు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.ఇప్పటికే ఈ నెల 22, 23 తేదీల్లో ప్రత్యేక క్యాంపెయిన్ డేస్ నిర్వహించామని, ఓటర్లకు మరింత అవకాశం కల్పించేందుకు తిరిగి ఈ నెల 29, 30 తేదీల్లో కూడా ప్రత్యేక క్యాంపెయిన్ డేస్ నిర్వహిస్తున్నట్లు కమి షనర్ పేర్కొన్నారు.ప్రత్యేక క్యాంపెయిన్ డేస్‌లో భాగంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో సంబంధిత బూత్ లెవెల్ అధికారులు (BLOలు) ముసాయిదా ఓటర్ జాబితాతో పాటు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారని తెలిపారు.ప్రజలు తమ ఓటు వివరాలను ముసాయిదా ఓటర్ జాబితాలో పరిశీలించుకోవాలని కమిషనర్ సూచించారు. ఇప్పటికే ఓటర్ జాబితాలో పేరు ఉన్న వారు తమ పేరు, చిరునామా, మొబైల్ నంబర్, ఫోటో తదితర వివరాలను పరిశీలించుకుని, ఏవైనా తప్పులు లేదా మార్పులు ఉన్నట్లయితే వాటిని సరిచేసుకునేందుకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.అదేవిధంగా ముసాయిదా ఓటర్ జాబితాలో తమ పేరు లేకపోయినా అర్హత కలిగిన ఓటర్లు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. అర్హత కలిగిన వారు కొత్తగా ఓటరుగా నమోదు చేసుకునేందుకు దరఖాస్తు చేసుకుని తమ ఓటు హక్కును భద్రపరుచుకోవచ్చని తెలిపారు.కాబట్టి ఓటర్లు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని, ఓటర్ జాబితాలో పేరు లేకపోయినా లేదా తమ వివరాల్లో ఏవైనా తప్పులు ఉన్నా వాటిని సరిచేసుకునేందుకు, అవసరమైన మార్పులు చేసుకునేందుకు, కొత్తగా ఓటరుగా నమోదు చేసుకునేందుకు తగిన అవకాశం ఉందని కమిషనర్ తెలిపారు.అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఈ నెల 29, 30 తేదీల్లో నిర్వహించే ప్రత్యేక క్యాంపెయిన్ డేస్‌లో పాల్గొని తమ ఓటు వివరాలను పరిశీలించుకోవాలని, అవసరమైన సవరణలు, మార్పులు, చేర్పులు లేదా కొత్తగా నమోదు కోసం దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.ప్రజలకు ఓటర్ జాబితా సంబంధిత సందేహాలు, సహాయం అవసరమైన పక్షంలో ఎన్టీఆర్ జిల్లా హెల్ప్‌లైన్ నంబర్ 9154970454ను సంప్రదించాలని సూచించారు.

## గుడివాడలో మిలాద్-ఉన్-నబీ శాంతి ర్యాలీ

### పాల్గొని సందడి చేసిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

### ముబారక్ సెంటర్లో ప్రారంభమై పట్టణ వ్యాప్తంగా జరిగిన భారీ శాంతి ర్యాలీలో.. వేలాదిగా పాల్గొన్న ముస్లిం సోదరులు




### ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గుడివాడ ప్రజాభూమి ప్రతినిధి

ప్రవక్త బోధించిన శాంతి, సోదరభావం, మానవతా విలువలు సమాజానికి స్ఫూర్తిదాయకమని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు.మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా గుడివాడ పట్టణంలో మిలాద్-ఉన్-నబీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మిలాద్-ఉన్-నబీ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ముబారక్ సెంటర్ నుంచి భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, కూటమి నాయకులు ఉత్సాహంగా పాల్గొని ముస్లిం సోద రులకు మిలాద్-ఉన్-నబీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మైనార్టీ పెద్దలు తమ సాంప్ర దాయం ప్రకారం ఎమ్మెల్యే రాముతో పాటు కూటమి నేతలను ఘనంగా సత్కరించారు. మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజును పురస్కరించుకుని ఎంతో ఘనంగా నిర్వహిస్తున్న శాంతి ర్యాలీలో పాల్గొనడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము హర్షం వ్యక్తం చేశారు. ప్రవక్త బోధించిన శాంతి, సోదరభావం, మానవతా విలువలు సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ముబారక్ సెంటర్ నుంచి ప్రారంభమైన శాంతి ర్యాలీ బస్టాండ్ సెంటర్, ఏలూరు రోడ్డు, నెహ్రూ చౌక్ సెంటర్, ఎజికే స్కూల్ సెంటర్ మీదుగా సాగి తిరిగి ముబారక్ సెంటర్‌కు చేరుకుంది.ర్యాలీలో ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో మిలాద్-ఉన్-నబీ వేడుకలను నిర్వహించారు. ర్యాలీ మార్గంలో ఏర్పాటు చేసిన సాంప్రదాయ నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, మైనార్టీ పెద్దలు షేక్ మౌలాలి, షేక్ జానీ షరీఫ్, సయ్యద్ మున్వర్, మహమ్మద్ రఫీ, షేక్ సర్కార్, షేక్ ఇబ్రహీం, కరీముల్లా, సయ్యద్ జబీన్, అబ్బాస్, మైనార్టీ సోదరులు,చిన్నారులు మహమ్మద్ ప్రవర్తన స్తుతిస్తూ ఉత్సాహంగా పాల్గొనగ, యువత బైక్ ర్యాలీ నిర్వహించారు.

## ఆహార పదార్థాల పాత్రలకు తప్పనిసరిగా మూతలు ఉండాలి



### హోటళ్లు, రెస్టారెంట్లలో పరిశుభ్రతా ప్రమాణాలు పాటించాలి: వీఎంసీ అధికారులు

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ:

విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా నగరంలోని హోటళ్లు, రెస్టారెంట్లలో పరిశుభ్రతా ప్రమాణాలపై బుధవారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. సీతారాంపురం, రెడ్ సర్కిల్, గవర్న ర్‌పేట, వన్‌టౌన్, బందర్ రోడ్ తదితర ప్రాంతాల్లోని హోటళ్లు, రెస్టారెంట్లను అధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హోటల్ నిర్వాహ కులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ముఖ్యంగా స్టోర్ రూమ్‌లో నిల్వ ఉంచే ఆహార పదార్థాల పాత్రలపై తప్పనిసరిగా మూతలు ఉంచాలని సూచిం చారు. ఆహార పదార్థాలను మూతలు లేకుండా నిల్వ ఉంచడం వల్ల దుమ్ము, ఈగలు, ఇతర కీటకాలు చేరి ఆహారం కలుషితమయ్యే అవకాశం ఉందని, తద్వారా ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని అధికారులు తెలిపారు.ప్రజలకు అందించే ఆహార పదార్థాలను కూడా పరిశుభ్రమై న వాతావరణంలో, తగిన జాగ్రత్తలతో నిల్వ చేసి, తప్పనిసరిగా మూతలు ఉంచి సర్వ్ చేయాలని సూ చించారు. హోటళ్లు, రెస్టారెంట్లలో వంటశాల పరిశు భ్ర తకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఆహార తయారీ, నిల్వ, సరఫరా సమయంలో పరిశుభ్రతా ప్రమా ణాలను తప్పనిసరిగా పాటించాలని పేర్కొ న్నారు.ఈ సందర్భంగా విజయవాడ నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగం శానిటరీ సూపర్‌వైజర్ సలీం అహ్మద్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యమే ప్రధాన ధ్యేయంగా కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు నగరంలోని హోటళ్లు, రెస్టారెంట్లు, ఆర్వో ప్లాంట్లలో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.హోటళ్లు, రెస్టారెంట్లలో పరిశుభ్రతా ప్రమాణాలను పరిశీలించడంతో పాటు వ్యర్థాల నిర్వహణ, వంటశాల పరిశుభ్రత, ఆహార పదార్థాల నిల్వ, ప్రజలకు అందించే ఆహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నిర్వాహకులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.అదేవిధంగా నగరంలోని ఆర్వో ప్లాంట్లలో నీటి శుద్ధి ప్రక్రియ, నీటి నాణ్యత, ప్రజలకు పంపిణీ చేస్తున్న నీటిని నిర్దిష్ట వ్యవధుల్లో పరీక్షిస్తున్నారా లేదా అనే అంశాలను కూడా అధికారులు పరిశీలిస్తున్నారని తెలిపారు. నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించిన అనంతరం మాత్రమే ప్రజలకు సురక్షితమైన తాగునీటిని సరఫరా చేసేలా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.ప్రజలకు సురక్షితమైన ఆహారం, పరిశుభ్రమైన వాతావరణం, నాణ్యమైన తాగునీరు అందేలా హోటళ్లు, రెస్టారెంట్లు, ఆర్వో ప్లాంట్ల నిర్వాహకులు నిర్దేశిత పరిశుభ్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని వీఎంసీ అధికారులు సూచించారు.

## ఆటోనగర్ అభివృద్ధికి ఐలా కీలక పాత్ర పోషించాలి

### -ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

ఆటోనగర్ ఐలా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జి బుద్ధా వెంకన్న నూర్ భాషా కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, ప్రముఖ పారిశ్రామికవేత్తలు వినోద్ కోగంటి సత్యం రమేష్ చైర్మన్ అన్ని శివ నాగేశ్వరరావు వైస్ చైర్మన్ సుంకర దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని మాట్లాడుతూ.. ఆటోనగర్ ఐలా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరుకావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సుమారు లక్ష మంది కార్మికులు నివసించే ఆటోనగర్ ప్రాంతంలో ఐలా ఎంతో ప్రముఖ పాత్ర పోషిస్తోందని తెలిపారు.గత ఐలా కమిటీ ఆధ్వర్యంలో ఆటోనగర్‌లో అనేక అభివృద్ధి కార్యక్ర మాలు జరిగాయని గుర్తు చేశారు. గత రెండేళ్లుగా ఐలా ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ నిరంత రం పోరాటం చేశామని చెప్పారు. ఐలా ఎన్నికలు నిర్వహించాలంటే కలెక్షన్లు 60 శాతానికి పైగా ఉండాలని అధికారులు సూచించడంతో, అందరూ సమష్టిగా కృషి చేసి 60 శాతానికి పైగా కలెక్షన్లు సాధించి ఎన్ని కలు నిర్వహించుకున్నారని తెలిపారు.శాంతియుతంగా, ప్రశాంతంగా జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన నూతన కార్యవర్గ సభ్యులందరికీ ఎంపీ చిన్ని అభినందనలు తెలిపారు. నూతన అధ్యక్షు డిగా శివనాగేశ్వరరావు, వైస్ చైర్మన్‌గా దుర్గాప్రసాద్, జనరల్ సెక్రటరీగా కలామ్ ఎన్నిక కావడం అభినందనీయమన్నారు.విజయవాడకు ఆటోనగర్ జీవనాడి వంటిదని ఎంపీ చిన్ని పేర్కొన్నారు. ఆటోనగర్‌లో రోడ్లు, డ్రైనేజీ, మంచినీరు తదితర సమస్యలు ఏవైనా ఉంటే ఐలా నాయకత్వం వాటి పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు. ప్రజాప్రతినిధుల దృష్టికి సమస్యలను తీసుకువస్తే వాటి పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.సీఆర్‌డీఏలో పోరాడి మూడు రోడ్ల టెండర్లను పూర్తి చేశామని, ఇప్పటికే ఆయా రోడ్ల పనులు జరుగుతున్నాయని ఎంపీ చిన్ని తెలిపారు. నాలుగో రోడ్డును ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ఆధ్వర్యంలో ప్రారంభించారని, శక్తి కళ్యాణ మండపం రోడ్డు కూడా సిద్ధమైందని చెప్పారు.ఆటోనగర్‌కు 24 గంటల పాటు వాహనాల రాకపోకలు సజావుగా జరిగేలా, విజయవాడ నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకునేందుకు ప్రజాప్రతినిధులందరం కలిసి కృషి చేస్తామని తెలిపారు.రాబోయే రోజుల్లో ఐలా మరింత విస్తృతంగా అభివృద్ధి చెందాలని, ఆటోనగర్‌లోని సుమారు లక్ష మంది కార్మికులకు దిశానిర్దేశం చేసే బలమైన వ్యవస్థగా ఎదగాలని ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని ఆకాంక్షించారు. నూతన కార్యవర్గం ఆటోనగర్ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని ఆయన కోరారు.

## పేదల చదువు, వైద్యానికి 'బెరాకా' కొండంత అండ

### 36 మంది లబ్ధిదారులకు రూ.16.78 లక్షల సాయం అందజేత


### బెరాకా మినిస్ట్రీస్ సేవలు స్ఫూర్తిదాయకం కృష్ణా జిల్లా డీఈవో వై. సుబ్బారావు

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

ఆర్థిక ఇబ్బందుల వల్ల ఏ ఒక్క ప్రతిభావంతుడైన విద్యార్థీ చదువుకు దూరం కాకూడదనే ఉన్నతాశయంతో పాటు



నిరుపేదలకు వైద్య, గృహ నిర్మాణ అవసరాల్లో అండగా నిలుస్తున్న బెరాకా మినిస్ట్రీస్ సేవలు అత్యంత అభినందనీయమని కృష్ణా జిల్లా విద్యాశాఖ అధికారి (DEO) వై. సుబ్బారావు కొనియాడారు.స్థానిక బెరాకా మినిస్ట్రీస్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో 36 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.16.78 లక్షల విలువైన చెక్కులు, ల్యాప్‌టాప్‌లు, ఆర్థిక సహాయం మరియు నిత్యావసర సరు కులను ముఖ్య అతిథుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. బెరాకా మినిస్ట్రీస్ అధినేత డా.బి.ఎస్. కిరణ్ పాల్ నిరంతర సహకారంతో చేపట్టిన సహాయ పంపిణీ వివరాలుఉన్నత విద్యకు: పేద ప్రతిభావంతులైన విద్యార్థుల చదువుల కోసం రూ.10.37 లక్షల విలువైన ల్యాప్‌టాప్‌లు, నిధులు అంద జేశారు. గృహ నిర్మాణానికి: నివాస వసతి లేని పేదల ఇళ్ల నిర్మాణ నిమిత్తం రూ.5.02 లక్షల ఆర్థిక సాయం అందించారు. వైద్య సహాయం: అత్యవసర వైద్య చికిత్సల కోసం రూ.1.40 లక్షలు అందజేశారు.ఈ సందర్భంగా DEO వై. సుబ్బారావు, మాజీ గ్రంథాలయ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ మాట్లాడుతూ.. పేదరికం విద్యకు అడ్డంకి కాకూడదన్న లక్ష్యంతో బెరాకా మినిస్ట్రీస్ చేస్తున్న కృషి సమాజంలో వెలుగులు నింపుతోందన్నారు. డా. కిరణ్ పాల్ ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమాలు మరింత విస్తరించి, మరింతో మందికి ఫలాలు అందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షుడు లోగిశెట్టి వెంకట స్వామి, సీనియర్ జర్నలిస్ట్ వెలుగు ఫౌండేషన్ అధ్యక్షుడు చందమామ బాబు, చిన్నం శివ, గండికోట అంజిబాబు, బెరాకా మినిస్ట్రీస్ ప్రతినిధులు అడపా గణేష్, సాయి, భార్గవి తదితరులు పాల్గొన్నారు.




Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at Y.S.R. and published at D.No.30-251, WARD NO.4, BUDDAYAPALLE VILLAGE, CHINNACHOWK editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1220.cell:9502116677.

ప్రజాభూమి

జనరల్ 13

గురువారం 27 ఆగస్టు 2026

# ప్లాంట్ పరిరక్షణ, హక్కుల పరిరక్షణకై ఉద్యమిద్దాం

ప్రజాభూమి ప్రతినిధి-విశాఖ

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, స్టీల్ యాజమాన్యం కార్మిక హక్కులను తొలగింపుకు వ్యతిరేకంగా సమరశీలంగా ఉద్యమిద్దమని స్టీల్ వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు తపన్ సేన్ పిలుపునిచ్చారు. నేడు ఉక్కు నగరంలోని సిఐటియు కార్యాలయంలో స్టీల్ వర్కింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తపన్ సేన్ మాట్లాడుతూ దేశ అభివృద్ధికి కీలకమైనది స్టీల్ రంగం అది ప్రైవేటు వారి ఆధీనంలో ఉంటే అభివృద్ధి ప్రశ్నార్ధకం అవుతుందని ఆయన అన్నారు. అందులో ప్రధానంగా ఎగుమతులకు దిగుమతులకు అనువైన విశాఖ ఉక్కును ప్రైవేటు వారి ఆధీనంలో ఉంటే దేశ ఆర్థిక వ్యవస్థ పై తీవ్ర ప్రభావం ఉంటుందని ఆయన వివరించారు. కనుక దీని రక్షణకు జరిగే పోరాటం దేశభక్తియుతమైనదని ఆయన అన్నారు. నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశ అభివృద్ధి కంటే కార్పొరేట్ సేవకే ప్రాధాన్యతను అధికం చేయడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని ఆయన వివరించారు. ఈ ఉద్యమాన్ని నిరంకుశంగా అణచివేయడానికి ప్రభుత్వ యంత్రాంగం తన బలాన్ని పూర్తిస్థాయిలో వినియోగిస్తుందని ఆయన అన్నారు. అందులో భాగంగానే కార్మిక హక్కులను యాజమాన్యం ఒకటి ఒకటిగా తొలగిసోంది. మేధావుల మౌనం అత్యంత ప్రమాదకరం మౌనముద్రను వీడి నియంతృత్వం పై మన గలాన్ని అత్యంత బిగ్గరగా వినిపించాలని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. కేంద్రం అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విధానానికి వ్యతిరేకంగా సమరశీల ఉద్యమాన్ని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. స్టీల్ వర్కర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి లలిత్ మిశ్రా మాట్లాడుతూ కార్మికులను ఆర్థికంగా, మానసికంగా, శారీరకంగా ఒత్తిడికి గురి చేస్తూ తమంతట తామే నైరాశ్యానికి వచ్చే విధంగా నేడు ప్రభుత్వ విధానాలు ఉన్నాయని ఆయన అన్నారు. దీనిలో భాగంగానే లేబర్ కోడ్స్ ద్వారా అనేక చట్టబద్ధమైన హక్కులను తొలగింపుకు యాజమాన్యం వెనుకాడట లేదని ఆయన వివరించారు. ప్రధానంగా స్టీల్ పరిశ్రమలో ఆధునీకరణ జరిగినప్పటికీ మానవ వనరుల లభ్యత అత్యంత ప్రధానంగా ఉందని ఆయన అన్నారు. శాశ్వత కార్మికుల సంఖ్య తగ్గుదల నేపథ్యంలో ఒప్పంద కార్మికుల సంఖ్య పెరిగింది. వీరి స్థానంలో నేడు ఫిక్స్ టర్మ్ ఎంప్లాయ్మెంట్ పేరుతో ఎటువంటి హక్కులు లేని పరిస్థితి మన ముందు ఉన్నాయని ఆయన అన్నారు. దీని ద్వారా వారికి భద్రత కల్పించడంలోను వైఫల్యం వల్ల, భద్రత లేని పని ప్రదేశాలు, నాసిరకమైన ఉత్పత్తులు వినియోగం వల్ల తమ విలువైన ప్రాణాలను వారు కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కనుక తక్షణమే నూతన నియామకాలు చేపట్టి కార్మికుల విలువైన ప్రాణాలను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు.

రాష్ట్ర సిఐటియు అధ్యక్షులు సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ విశాఖ ఉక్కు పోరాటాల




ద్వారానే ఆవిర్భవించిందని నేటికీ ఆ పోరాటాల ద్వారానే మనుగడ సాగిస్తోందని ఆయన అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ బి ఐ ఎఫ్ ఆర్ సమస్యను,నీటి సమస్యను అధిగమించడం ద్వారా విస్తరణ జరిగి నూతన నియామకం జరిగిందని, కె బి ఆర్-2 నిర్మాణం జరిగిందని ఆయన అన్నారు. నేటికీ సొంత గనుల సమస్య తో పాటు, 100% వ్యూహాత్మక అమ్మకం పై ఐక్య పోరాటాలను నిర్వహిస్తున్నామని ఆయన వివరించారు. ఆ పోరాటాన్ని అణిచివేయడానికి యాజమాన్యం నిర్బంధాన్ని, హక్కులపై దాడిని మరింత తీవ్రతరం చేసిందని ఆయన స్పష్టం చేశారు. నేటికీ ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ఈ ఉద్యమాన్ని బలపరుస్తున్నారని వారి మద్దతును తొలగించడం కోసమే నేడు కూటమి ప్రభుత్వం 11400 కోట్ల రూపాయలను ప్యాకేజీ ప్రకటించిందని ఆయన అన్నారు. దీనిని యంత్రాల మరమ్మతులకు గాని, రా మెటీరియల్ కొనుగోలుకు గాని వినియోగించలేదని కేవలం బ్యాంక్ అప్పులు తీర్చడానికి మాత్రమే వినియోగించారని ఆయన వివరించారు. ఈ విషయంపై నేడు స్టీల్ కార్మికులో గల భ్రమలు తొలగి పోయి కానీ రాష్ట్ర ప్రజలకు గల భ్రమలను తొలగించే విధంగా తమ గళాన్ని విప్పాలని ఆయన సూచించారు. కనుక ఆ విధమైన పోరాటానికి ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు ఎం జగ్గు నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహానాడు వేదికగా అబద్దాలను ప్రచారం చేసిందని వాస్తవంగా నష్టాలు మరింత పెరిగాయని ఆయన అన్నారు. నేడు స్టీల్ ప్లాంట్లో ఉత్పత్తికి అవసరమైన బాలెన్సింగ్ లేదని ఆయన వివరించారు. ఇది సరి చేయడానికి కోకో ఓవెన్ బ్యాటరీ-6, రోలింగ్ మిల్స్ నిర్మాణం జరిగి, కోకో ఓవెన్-1 నుంచి 4 బ్యాటరీలు, సెంటర్ ప్లాంట్, ఆర్ ఎం హెచ్ పి లోను మరమ్మత్తులు తక్షణం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమస్యలను స్టీల్ మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లగా ఆయన ఎనిమిది వేల కోట్ల రూపాయలను అందిస్తానని హామీ ఇచ్చి ఐదు నెలలు గడుస్తున్న ఎటువంటి ప్రక్రియ ప్రారంభం కాలేదని ఆయన అన్నారు. అలాగే కార్మికులకు బకాయి పడిన 900 కోట్ల రూపాయలను తక్షణం చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని లేని పక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో అధిక సంఖ్యలో వర్కింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆదివాసీ కిరాణా స్టోర్‌ను ప్రారంభించిన రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి-విశాఖ

అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు మండలం, గుత్తులపుట్టు పంచాయతీ సంతబయలులో ITDA నిధులతో ఏర్పాటు చేసిన ఆదివాసీ కిరాణా జనరల్ స్టోర్‌ను కిల్లో రాజేశ్వరి ఆహ్వానం మేరకు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లో స్థానిక ప్రజలకు నిత్యావసర సరుకులు అందుబాటులో ఉండటంతో పాటు, గిరిజనులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఇటువంటి దుకాణాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. గిరిజనుల ఆర్థిక స్వావలంబన, జీవనోపాధి మెరుగుదలకు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గిరిజన ప్రాంతాల్లో స్థానికంగా వ్యాపార అవకాశాలను ప్రోత్సహించడం ద్వారా కుటుంబాల ఆదాయం పెరగడంతో పాటు, గ్రామీణ ప్రాంత ప్రజలకు నిత్యావసర వస్తువులు సులభంగా అందుబాటులోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, ఘావీజ వైస్ చైర్మన్ జ్ఞాన ప్రకాశ్, వీూజ కొమ్మ రామ, బకురు వెంకట రమణ రాజు, శశి భూషణ్ నాయుడు, రాష్ట్ర ఘా సెల్ కార్యదర్శి సుబ్బారావు, టీడీపీ నాయకులు కంబిడి రాంబాబు, త్రినాథ్, మహేష్, అచ్చిబాబు, శంకరరావు, మండ్యగురు స్వామి, జక్కయ్య, కోడ రాంబాబు, అశోక్ పెదబయలు మహిళా అధ్యక్షురాలు మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## నాలుగేళ్లక్రితం మహిళ అదృశ్యం....!

-బంధువులకు అప్పగించిన పోలీసులు.

ప్రజాభూమి ప్రతినిధి-కాకినాడ.



కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఆదేశాల మేరకు, పెద్దాపురం డీఎస్పీ ఏ.బి.జి. తిలక్ మార్గదర్శకత్వంలో, తుని రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి. చెన్నకేశవరావు పర్యవేక్షణలో, కోటనందూరు ఎస్సై టి. రామకృష్ణ మరియు వారి సిబ్బంది నాలుగేళ్ల క్రితం నమోదైన మహిళ అదృశ్యం కేసుపై ప్రత్యేక దృష్టి సారించి, అదృశ్యమైన మహిళ ఆచూకీని గుర్తించి కుటుంబ సభ్యులకు క్షేమంగా అప్పగించారు. కోటనందూరు పోలీస్ స్టేషన్ పరిధిలో 2022 ఆగస్టు 9న తేదీన, బంగారు పెద తాతీలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేయబడింది. ఈ కేసులో రామకృష్ణాపురం గ్రామం, రౌతులపూడి మండలానికి చెందిన సబ్బవరపు సీతాదేవి(32) అదృశ్యమైనట్లు ఫిర్యాదు అందడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ కేసును కోటనందూరు పోలీసులు ప్రత్యేకంగా పర్యవేక్షిస్తూ, ఆర్టిజిఎస్ 360ళీ కెమెరా వ్యవస్థతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం మరియు ఇతర టెక్నికల్ ఆధారాలను సమర్థవంతంగా వినియోగించి అదృశ్యమైన మహిళ ఆచూకీని గుర్తించారు. ఈ క్రమంలో బుధవారం సదరు మహిళను విజయవంతంగా ట్రేస్ చేసి, అవసరమైన విచారణ అనంతరం ఆమెను ఫిర్యాదుదారుడు మరియు కుటుంబ సభ్యులకు క్షేమంగా అప్పగించడం జరిగింది. నాలుగు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న మహిళ అదృశ్యం కేసును ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి ఛేదించి, అదృశ్యమైన మహిళను కుటుంబ సభ్యులకు క్షేమంగా అప్పగించిన కోటనందూరు పోలీసు అధికారులు మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ అభినందించారు.

## 28న జరిగే రాష్ట్ర సదస్సు జయప్రదం చేయండి.

-వి ఆర్ ఓ ల జిల్లా అధ్యక్షులు సి హెచ్ చిన్న.



ప్రజాభూమి ప్రతినిధి-కాకినాడ

ఈ నెల28వతేదీన విజయవాడలో జరిగే ఉద్యోగుల, ఉపాధ్యాయ, కార్మిక, విశ్రాంత ఉద్యోగులతో ఉద్యమ సదస్సును జయప్రదం చెయ్యాలని ఆయన పిలుపు నిచ్చారు. కలెక్టర్ కార్యాలయం ఎదుట రెవెన్యూ భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 28 న విజయవాడాలో. మాకినీడి బసవ పున్నయ్య స్టేడియంలో ఉద్యమ రాష్ట్ర స్థాయి సన్నాహక సమావేశం జరుగుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించవలసిన బకాయిలు, ఉద్యోగుల డిమాండ్లపైన చర్చిస్తామన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఇస్తానన్న పిఆర్సీ ప్రకీయా జాప్యం, ఉద్యోగుల హక్కుల భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ అక్కడే ప్రకటిస్తామని చెప్పారు. ఈ సమావేశానికి ఏపీ జె ఏ సి అమరావతి చైర్మన్ వెంకటేశ్వర్లు,జె ఏ సి రాష్ట్ర నాయకులు హాజరౌతున్నారని చిన్న తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జి వి సూరిబాబు, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ సాయిరెడ్డి, జె ఏ సి జిల్లా వైస్ చైర్మన్ కె శ్రీనివాస్,నున్న సత్యనారాయణ, కాయల సత్యనారాయణ, వై ముసలయ్య, సాయి ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## సింహాచలం స్వామివారిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తర్లాడ రాజశేఖర రావు.

ప్రజాభూమి ప్రతినిధి-సింహాచలం



హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తర్లాడ రాజశేఖర రావు బుధవారం సింహాచలం శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారి దివ్య క్షేత్రాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన న్యాయమూర్తికి దేవస్థానం కార్యనిర్వహణాధికారి జల్లేపల్లి వెంకట్రావు ఆధ్వర్యంలో ఆలయ అధికారులు, సిబ్బంది నాదస్వరం, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం న్యాయమూర్తి ముందుగా కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకుని, ఆలయ గర్భాలయం లో శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనానంతరం ఆలయ వేద పండితులు జస్టిస్ తర్లాడ రాజశేఖర రావుకు వేదా శీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం ఈవో జల్లేపల్లి వెంకట్రావు న్యాయమూర్తికి శేషవస్త్రం కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం స్వామివారి ప్రసాదాలను అందజేసి, స్వామి వారి దివ్య చిత్రపటాన్ని జ్ఞాపికగా బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, వేద పండితులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వర్షాభావ పరిస్థితుల్లోనూ ఖరీఫ్ సాగుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

- ఎల్‌నినో ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక
- 20.35 లక్షల హెక్టార్లలో ఖరీఫ్ సాగు.... పప్పుధాన్యాల సాగులో 23.6 శాతం వృద్ధి
- పంటల బీమా పరిధి 108 శాతం పెరుగుదల
- రైతుల కోసం ఇంతటి ముందస్తు ప్రణాళిక జగన్ పాలనలో ఎక్కడుంది?
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి-అమరావతి

రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పటికీ ఖరీఫ్ సాగుకు ఎక్కడా విఘాతం కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో అన్ని చర్యలు చేపట్టిందని వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. రైతులకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుంటే, వాస్తవాలను పక్కనపెట్టి రాజకీయ విమర్శలు చేయడం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తగదని అన్నారు. రైతుల గురించి మాట్లాడే ముందు జగన్ తన ఐదేళ్ల పాలనను ఒకసారి గుర్తు చేసుకోవాలని మంత్రి సూచించారు. 2026 జూన్ మొదటి వారం నుంచి ఆగస్టు 25వ తేదీ వరకు రాష్ట్రంలో 192.8 మి.మీ. వర్షపాతం నమోదైందని, ఇదే కాలానికి సాధారణ వర్షపాతం 393.7 మి.మీ. కాగా, సాధారణంతో పోలిస్తే 51 శాతం లోటు నమోదైందని మంత్రి తెలిపారు. వర్షాభావ పరిస్థితుల్లోనూ పప్పుధాన్యాల సాగులో 23.6 శాతం వృద్ధి నమోదు కావడం ప్రభుత్వం చేపట్టిన ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికకు నిదర్శనమని మంత్రి అన్నారు. గత ఏడాది ఆగస్టు 25 నాటికి పప్పుధాన్యాల సాగు 2.16 లక్షల హెక్టార్లు కాగా, ఈ ఏడాది అదే తేదీ నాటికి 2.66 లక్షల హెక్టార్లకు పెరిగిందని తెలిపారు. పంటల వారీగా కంది 1.92 లక్షల హెక్టార్ల నుంచి 2.30 లక్షల హెక్టార్లకు, మినుము / బ్లాక్‌గ్రామ్ 0.17 లక్షల హెక్టార్ల నుంచి 0.30 లక్షల హెక్టార్లకు, పెసలు 0.041 లక్షల హెక్టార్ల నుంచి 0.061 లక్షల హెక్టార్లకు, సోయాబీన్ 0.048 లక్షల హెక్టార్ల నుంచి 0.100 లక్షల హెక్టార్లకు పెరిగినట్లు మంత్రి వివరించారు. ప్రస్తుతం ప్రధాన పంటల సాగు విస్తీర్ణం వరి - 10.37 లక్షల హెక్టార్లు, కంది - 2.30 లక్షల హెక్టార్లు, వేరుశనగ - 1.37 లక్షల హెక్టార్లు, మొక్కజొన్న - 1.00 లక్షల హెక్టార్లు, మినుము - 0.30 లక్షల హెక్టార్లు, పెసలు -- 0.061 లక్షల హెక్టార్లుగా ఉందని తెలిపారు. పత్తి సాగు కూడా గత ఏడాది 25.08.2025 నాటికి 3.96 లక్షల హెక్టార్లు ఉండగా, ఈ ఏడాది 3.97 లక్షల హెక్టార్లకు చేరిందని, స్వల్ప పెరుగుదల నమోదైందని మంత్రి చెప్పారు. సాధారణ సీజన్ లక్ష్యం 5.15 లక్షల హెక్టార్లు అని తెలిపారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, తిరుపతి, డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో సాధారణ సాగు విస్తీర్ణంతో పోలిస్తే అధిక స్థాయిలో సాగు నమోదైందన్నారు.

**ఫిబ్రవరి నుంచే ఎల్‌నినోపై అప్రమత్తం**

ఎల్‌నినో గురించి కేంద్రం అలర్ట్ చేసినప్పటి నుంచే, అంటే ఫిబ్రవరి 2026 నుంచి, రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ, వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనలను పరిగణనలోకి తీసుకుని ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై చర్చించిందని మంత్రి తెలిపారు. ముఖ్యంగా రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం ప్రాంతాల్లో ఎల్‌నినో ప్రభావాన్ని తగ్గించే విధంగా ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక రూపొందించామని చెప్పారు. నీటిని ఎక్కువగా వినియోగించే పంటలకు బదులుగా తక్కువ నీటితో పండే పంటలను ప్రోత్సహించే విధంగా ప్రణాళిక రూపొందించామని తెలిపారు. ఖరీఫ్ 2026కు సంబంధించి జిల్లాల వారీగా కరువు నివారణ ప్రణాళికలు, సంక్షోభ నిర్వహణ ప్రణాళికలు రూపొందించామని మంత్రి చెప్పారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఎల్‌నినో ప్రభావంతో పంటల నష్టాన్ని నివారించేందుకు




రైతులను ఆదుకునేందుకు "రైతన్న మీకోసం - - ఎల్‌నినో ప్రభావ నివారణ ప్రణాళిక -- ఖరీఫ్ 2026" కార్యక్రమాన్ని 07.08.2026 నుంచి రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు.

**పేరుకే ఉచిత పంటల బీమా.. కానీ రైతులకు చేసింది అంతా మోసం**

జగన్ హయాంలో ఐదేళ్లలో ఒక్క రబీ సీజన్‌లో కూడా ఒక్క రైతుకు ఒక్క పైసా పంటల బీమా పరిహారం ఇవ్వలేదు. ఖరీఫ్‌లో కూడా ఐదేళ్లలో కేవలం రెండేళ్లు మాత్రమే ప్రీమియం చెల్లించి, మూడు సంవత్సరాలు ప్రభుత్వం తన వాటా ప్రీమియం కూడా చెల్లించలేదు. రైతులకు ఉచిత పంటల బీమా అని ప్రచారం చేసుకోవడం తప్ప, ఆచరణలో రైతులకు బీమా భరోసా కల్పించలేదు. ఇదేనా రైతుల పట్ల మీకున్న చిత్తశుద్ధి జగన్ ?. రైతులపై పంటల బీమా ప్రీమియం చెల్లించాలంటూ తమ ప్రభుత్వం ఎలాంటి ఒత్తిడి తీసుకురావడం లేదని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రైతులపై భారం మోపడం తమ ప్రభుత్వ విధానం కాదని, అత్యల్ప ప్రీమియంతో స్వచ్ఛందంగా పంటల బీమాలో చేరేలా రైతులకు విస్తృత అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. జగన్ నీ హయాంలో రైతుల పంటలకు బీమా భరోసా ఏమైంది? అని మంత్రి ప్రశ్నించారు. రైతుల నుంచి ప్రీమియం వసూలు చేయడమే తప్ప, ప్రభుత్వం తన వాటా ప్రీమియాన్ని సక్రమంగా చెల్లించని పరిస్థితి మీ పాలనలో ఎందుకు ఏర్పడిందో చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న స్వచ్ఛంద పంటల బీమా విధానంలో రైతులు బీమా మొత్తంలో కేవలం 2 శాతం మాత్రమే ప్రీమియంగా చెల్లిస్తున్నారని, మిగిలిన ప్రీమియాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమాన వాటాల్లో భరిస్తున్నాయని మంత్రి తెలిపారు. రైతులు చెల్లించే ప్రీమియం కూడా అత్యల్పంగా ఉందని చెప్పారు. వరి ఎకరాకు ?76, సజ్జకు ?32, మినుముకు ?38, వేరుశనగకు ?280, జొన్నకు ?35, మొక్కజొన్నకు ?66, కందికి ?36, ఉల్లికి ?90, మిరపకు ?360 చొప్పున రైతుల ప్రీమియం ఉందని వివరించారు. క్లస్టర్, జిల్లా, పంట, బీమా కంపెనీని బట్టి ప్రీమియం రేట్లలో స్వల్ప వ్యత్యాసాలు ఉండవచ్చన్నారు. ఎల్‌నినో వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో రైతులకు ముందస్తు రక్షణ కల్పించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని మంత్రి తెలిపారు. ఫలితంగా రైతులు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున పంటల బీమాలో చేరారని చెప్పారు. ఖరీఫ్--2025లో 19.5 లక్షలుగా ఉన్న బీమా దరఖాస్తులు ఖరీఫ్--2026లో 35.1 లక్షలకు పెరిగాయని, బీమా విస్తీర్ణం 7.83 లక్షల హెక్టార్ల నుంచి 15.1 లక్షల హెక్టార్లకు పెరిగిందని మంత్రి తెలిపారు. రుణేతర రైతుల దరఖాస్తులు కూడా గత ఏడాది 2 లక్షల నుంచి ఈ ఏడాది 20.35 లక్షలకు పెరిగాయని చెప్పారు. ఇప్పటివరకు సుమారు ?13,983 కోట్ల విలువైన పంటలకు బీమా భరోసా కల్పించామని, బీమా విస్తీర్ణంలో ఆంధ్రప్రదేశ్ దేశంలో ఐదో స్థానంలో ఉందని తెలిపారు.

**2019-24 మధ్య రైతుల పంటల బీమాపై జగన్ ప్రభుత్వం ఏం చేసింది?**

2019-24 మధ్య ఐదేళ్లలో ప్రభుత్వమే పంటల బీమా ప్రీమియం చెల్లించిందని చెప్పడం పచ్చి అబద్ధం. గణాంకాలు చూస్తే అసలు నిజం బయటపడుతుంది అని మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రంగా విమర్శించారు. 2016 నుంచి 2019 వరకు కేంద్ర ప్రభుత్వ ౹ావీఖీదీ అమలులో ఉందని, ఖరీఫ్-2020, 2021లో రాష్ట్ర ప్రభుత్వం సొంత పంటల బీమా పథకాన్ని అమలు చేసిందని తెలిపారు. 2022లో తిరిగి ౹ావీఖీదీలో చేరినప్పటికీ, ఖరీఫ్-2023లో పథకాన్ని అమలు చేసి కూడా రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా చెల్లించాల్సిన ప్రీమియాన్ని చెల్లించలేదని స్పష్టం చేశారు. జగన్ ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నారు, ఐదు ఖరీఫ్ సీజన్లలో కేవలం మూడు సంవత్సరాలు మాత్రమే పంటల బీమా అమలు చేశారు. పథకం అమలు చేసిన చోట కూడా రాష్ట్ర ప్రభుత్వం తన వాటా ప్రీమియం చెల్లించలేదు. ఇదేనా రైతుల పట్ల మీకున్న చిత్తశుద్ధి? అని మంత్రి నిలదీశారు. రబీ పంటల విషయంలో పరిస్థితి మరింత దారుణంగా ఉందన్నారు. 2019-24 మధ్య ఐదు రబీ సీజన్లలో మూడు సంవత్సరాలు ఏ పంటకూ బీమా పథకం అమలు చేయలేదని, మిగిలిన రెండు సంవత్సరాల్లో పథకం అమలు చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం తన వాటా ప్రీమియం చెల్లించలేదని తెలిపారు. మీ హయాంలో ఐదేళ్లలో రబీ పంటల బీమా ద్వారా రైతులకు ఒక్క రూపాయి కూడా పరిహారం లేదా ప్రయోజనం అందలేదు. అలాంటప్పుడు ప్రభుత్వమే రైతుల పంటల బీమా ప్రీమియం చెల్లించిందని ఎలా చెబుతారు? రైతులను తప్పుదోవ పట్టించడమే కాదా? అని మంత్రి ప్రశ్నించారు.

**జగన్ ప్రభుత్వం వదిలిన 2,000 కోట్ల బకాయిలను కూడా మేమే చెల్లిస్తున్నాం**

గత ప్రభుత్వం చెల్లించకుండా మిగిల్చిన సుమారు 2,000 కోట్ల బకాయిలతోపాటు, ప్రస్తుతం చెల్లించాల్సిన ప్రీమియం మొత్తాన్ని కూడా దశలవారీగా విడుదల చేసేందుకు కేంద్ర ప్రభుత్వానికి స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను సమర్పించి హామీ ఇచ్చామని మంత్రి తెలిపారు. 2026-27లో 500 కోట్లు, 2027-28లో 1,000 కోట్లు, 2028-29లో 1,500 కోట్లు చెల్లించేలా కేంద్ర ప్రభుత్వంతో అంగీకారం కుదిరిందన్నారు. 2026-27 బడ్జెట్ అంచనాల్లో ఇప్పటికే 250 కోట్లు కేటాయించామని, ఖరీఫ్-2026 రైతుల నమోదు సజావుగా జరిగేందుకు ఎస్క్రో ఖాతాలో అవసరమైన ప్రీమియం మొత్తాన్ని కూడా విడుదల చేశామని తెలిపారు. జగన్ నీ హయాంలో రైతులకు బీమా భరోసా ఇవ్వకుండా, ప్రభుత్వం చెల్లించాల్సిన ప్రీమియాన్ని బకాయిలుగా మిగిల్చారు. మీరు వదిలిన సుమారు ?2,000 కోట్ల బకాయిలను కూడా మేమే పరిష్కరిస్తున్నాం. మీరు రైతులకు ఇచ్చింది బీమా భరోసానా? లేక బకాయిల భారమా?అని మంత్రి అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. నీ హయాంలో రైతును బీమా రక్షణకు దూరం చేశారు. చంద్రబాబు నాయుడు హయాంలో రైతుకు బీమా భరోసా కల్పిస్తున్నాం. రైతుపై భారం వేయడం మా విధానం కాదు... రైతుకు భరోసా ఇవ్వడం మా విధానం. రైతుల పంటకు బీమా రక్షణ, రైతు కుటుంబానికి భరోసా కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

ప్రజాభూమి

జనరల్ 14

గురువారం 27 ఆగస్టు 2026

## ట్రాఫిక్ రూల్స్ పైన అవగాహన కల్పించిన ట్రాఫిక్-1 పోలీసులు



ప్రజాభూమి ప్రతినిధి-కాకినాడ

కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఆదేశం ప్రకారం, అడిషనల్ ఎస్పి అడ్మిన్ ఎం కిషోర్ కుమార్ సారథ్యం లో కాకినాడ పట్టణం నందు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన కాకినాడ ట్రాఫిక్-1 పోలీసులు మోటార్ సైకిల్స్ నడిపే ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్/ ధరించాలని ద్విచక్ర వాహనదారులు రోడ్డుపై ప్రయాణించే టప్పుడు హెల్మెట్ ధరించక పోవుట వలన రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని మోటార్ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా జారీ చేసిన నంబర్ ప్లేట్లను మాత్రమే వాడాలని,నంబర్ ప్లేట్‌ను వాహనం ముందు మరియు వెనుక భాగంలో స్పష్టంగా కనిపించే విధంగా ఏర్పాటు చేసుకోవాలని నంబర్ ప్లేట్‌పై నంబర్లను మార్చడం, చెరిపివేయడం, వంకరగా చేయడం లేదా అస్పష్టంగా ఉండేలా చేయడం చేయకూడదని ఫాన్సీ / స్టైలిష్ / ఇల్లీగల్ నెంబర్ ప్లేట్స్ , పేర్లు, స్టిక్కర్లు లేదా ఇతర గుర్తులు నంబర్ ప్లేట్‌పై ఏర్పాటు చేయకూడదని నంబర్ ప్లేట్‌ను ఉద్దేశపూర్వకంగా దాచడం లేదా మార్చడం వల్ల చట్టపరమైన చర్యలు మరియు భారీ జరిమానా విధించబడుతుందని సెల్ ఫోన్లో మాట్లాడుతు డ్రైవింగ్ చేయొద్దని, ట్రాఫిక్ రూల్స్ తప్పని సరిగా పాటించాలని వీఎ యాక్ట్ కొత్త చట్టం ప్రకారం తప్పు చేసిన వాహన దారులకు భారీ జరిమానాలు విధించబడునని తెలియజేసారు.ఈ కార్యక్రమం నందు ట్రాఫిక్-1 ఇన్స్పెక్టర్ చీ. రమేష్ మరియు ట్రాఫిక్ 1 మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## మళ్ళీ పెరుగుతున్న గోదావరి

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు



గోదావరి మళ్లీ పెరుగుతోంది. గత నెలలో మూడో ప్రమాద హెచ్చరిక స్థాయికి వెళ్ళి తగ్గు ముఖం పట్టిన గోదావరి, గత పక్షం రోజులుగా తగ్గుతూ వచ్చింది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలు, ఉపనదులనీరు గోదావరిలో కలుస్తుండడంతో నీటి ప్రవాహం పెరుగుతోంది. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం బుధవారం సాయంత్రం 5 గంటలకు 34.10 అడుగులకు చేరుకుంది. ఈ సమయంలో 5,83,563 క్యూసెక్కుల నీరు దిగువకు ప్రవహిస్తోంది. 34 అడుగులు దాటితే ఏలూరుజిల్లాలోని కుకునూరు, వేలేరుపాడు గ్రామాలకు ముంపు సమస్య ఎదురవుతోంది. భద్రాచలం నుండి వస్తున్న వరద నీరు పోలవరం ప్రాజక్టుకు చేరుకుంటోంది. ప్రాజక్టు వద్ద ఎగువ స్పిల్‌వే వద్ద 31.050 మీటర్ల వరద నీటిమట్టం నమోదైంది. ఎగవ కాఫర్ డ్యామ్ వద్ద 31.200 మీటర్లు నమోదయింది. దీంతో ప్రాజక్టులోని 48 స్పిల్‌వే గేట్లు తెరిచి 5,68,568 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. వరద కారణంగా పోలవరం ప్రాజక్టు పనులకు ఆటంకం ఏర్పడలేదని తెలిసింది.

## వీఆర్ కు పంపారన్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దు - సీఐ శ్రీరామ్

ప్రజాభూమి ప్రతినిధి-పులివెందుల



తనను వీఆర్ (వెయిటింగ్ ఫర్ పోస్టింగ్) కు పంపుతూ ఉన్నతాధికా రులు ఆదేశాలు జారీ చేశారంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని పులివెందుల అర్బన్ సీఐ శ్రీరామ్ ఖండించారు.బుధవారం ఆయన మాట్లాడుతూ.. తనను వీఆర్ కు పంపినట్లు ఎలాంటి ఆదేశా లు జారీ కాలేదని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని, నిర్ధారణ లేని సమాచారాన్ని ప్రచారం చేయవద్దని కోరారు. పోలీసు శాఖకు సంబంధించి అధికారులు ఎటువంటి ఉత్తర్వులు జారీ చేయలేదని తెలిపారు.

## ర్యాంప్‌తో హరిత బాటలో ఎంఎస్ఎంఈలు

### ఈఈఎస్ఎల్, సీఐఐ సంయుక్తంగా విజయవాడలో అవగాహన సదస్సు

### ఇంధన సామర్థ్యం, నీటి సంరక్షణ, వనరుల సమర్థ వినియోగంపై వర్క్ షాప్

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రత్యేక కృషి, చొరవ ప్రత్యేక చర్చ

ప్రజాభూమి ప్రతినిధి-విజయవాడ



ఎంఎస్ఎంఈలను పర్యావరణహిత ఉత్పత్తి విధానాల వైపు ప్రోత్సహించడంతో పాటు, ఇంధన సామర్థ్యం, నీటి సంరక్షణ, వనరుల సమర్థ వినియోగం ద్వారా వాటి పోటీతత్వాన్ని పెంచే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. కేంద్ర ప్రభుత్వ రైజింగ్ అండ్ యాక్సిలరేటింగ్ ఎంఎస్ఎంఈ పెర్ఫార్మెన్స్ (ర్యాంప్) కార్యక్రమం కింద విజయవాడలో అవగాహన, సామర్థ్య నిర్మాణ కార్యక్రమాన్ని నిర్వహించింది.కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న ర్యాంప్ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో ఎంఎస్ఎంఈల హరితీకరణ అంశంపై విజయవాడ గాంధీనగర్ లోని హోటల్ శ్రీ కుబేర గ్రాండ్‌లో ఈ కార్యక్రమం జరిగింది. ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ (ఈఈఎస్ఎల్), సీఐఐ సంయుక్తంగా కార్యక్రమాన్ని నిర్వహించాయి. ప్రారంభ సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఎం.మధు పాల్గొని ఎంఎస్ఎంఈలు ఆర్థికాభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణకు అనుగుణమైన హరిత ఉత్పత్తి విధానాలను అవలంబించాలని సూచించారు. విజయవాడ మాస్టర్ ప్రింటర్స్ అసోసియేషన్ మాజీ ఛైర్మన్ ఈ. ఫణి పూర్ణ చంద్రరావు, ఏపీ ఆఫ్‌సెట్ ప్రింటర్స్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ వలేగా, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫౌండ్రీమెన్ ఏపీ విభాగం కార్యదర్శి అమర్‌నాథ్ ప్రత్యేక ప్రసంగాలు చేశారు. కార్యక్రమంలో ఇంధన సామర్థ్యం, సౌర విద్యుత్, ఎంఎస్ఎంఈలకు అందుబాటులో ఉన్న ఆర్థిక సహాయం తదితర అంశాలపై సాంకేతిక అవగాహన కల్పించారు. ఎంపిక చేసిన పారిశ్రామిక సమూహాల్లో నిర్వహిస్తున్న పెట్టుబడి స్థాయి ఇంధన సామర్థ్య పరిశీలనలు, నీటి వినియోగ పరిశీలనలలో ఎంఎస్ఎంలు పాల్గొని, ఇంధనం, నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు వ్యయాలను ఆదా చేసుకునే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఎన్టీఆర్ జిల్లాలోని ముద్రణ, లోహ పోత పరిశ్రమల పారిశ్రామిక సమూహాలకు చెందిన 60కిపైగా ఎంఎస్ఎంఈలు కార్యక్రమంలో పాల్గొని ఇంధన పొదుపు, ఆధునిక సాంకేతికత వినియోగం, ఆర్థిక సహాయం, పర్యావరణహిత వ్యాపార విధానాలపై చర్చించారు.హరిత సాంకేతికతలను స్వీకరించడం ద్వారా ఎంఎస్ఎంఈల ఉత్పాదకత, పోటీతత్వం, స్థిరత్వం మరింత మెరుగుపడుతుందని, అందువల్ల హరిత ఎంఎస్ఎంఈల అభివృద్ధి కార్యక్రమంలో పరిశ్రమలు చురుకుగా భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# మలుపులు తిరుగుతున్న ఏఈ ఆత్మహత్య కేసు

ప్రజాభూమి ప్రతినిధి-కాకినాడ



రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఏఈ నూకరాజు కుటుంబం ఆత్మహత్య కేసులో ఊహించని మలుపు చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న రైఫిల్ షూటింగ్ కోచ్ సాదిక్ ఖాన్ తల్లి నూర్జహాన్ బుధవారం తొలిసారిగా మీడియా ముందుకు వచ్చి కీలక విషయాలు వెల్లడించారు. తన కుమారుడి వేధింపుల వల్లే నూకరాజు కుటుంబం ఆత్మహత్య చేసుకుందన్న ఆరోపణలను ఆమె తీవ్రంగా ఖండించారు. అసలు కథ వేరే ఉందని, సౌజన్యనే తన కుమారుడిని వివాహం చేసుకోవాలని కోరిందని ఆమె తెలిపారు.కాకినాడ జిల్లాలో మీడియాతో మాట్లాడిన నూర్జహాన్, ఈ కేసుకు సంబంధించి పలు ఆసక్తికర విషయాలు చెప్పారు. "సౌజన్య రెండుసార్లు మా ఇంటికి వచ్చింది. సాదిక్‌ను పెళ్లి చేసుకుంటానని చెప్పింది. కానీ మేము ఆ ప్రతిపాదనను నిరాకరించాం. ఒకవేళ జగదీశ్వర్ రెడ్డితో వివాహం జరగకపోయి ఉంటే, సౌజన్యను సాదిక్‌కే ఇచ్చి పెళ్లి చేసేవాడ్నని నూకరాజే స్వయంగా మాతో అన్నారు" అని నూర్జహాన్ వివరించారు. సౌజన్య భర్త జగదీశ్వర్ రెడ్డి మృతితో తన కుమారుడికి ఎలాంటి సంబంధం లేదని ఆమె స్పష్టం చేశారు. పైగా, ఈ ఏడాది ఫిబ్రవరి 14న సౌజన్య ఫోన్ చేసి పిలవగా వెళ్లిన సాదిక్‌పై జగదీశ్వర్ రెడ్డి, అతని మనుషులు దాడి చేసి, కత్తితో బెదిరించారని ఆరోపించారు.

భర్త సరిగా చూసుకోకపోవడం వల్లే సౌజన్య తన కుమారుడితో సంబంధం కొనసాగించిందని నూర్జహాన్ అన్నారు. సౌజన్య కుమారుడు రియాన్ష్. సాదిక్‌ను 'అబ్బు' అని, సొంత తండ్రిని 'ఇడియట్' అని పిలిచేవాడని ఆమె చెప్పడం గమనార్హం. ఫోన్‌లో సాదిక్ చెప్పే కథలు వింటూ ఆ బాలుడు నిద్రపోయేవాడని తెలిపారు. సౌజన్య తమను తెలుగు ఖురాన్, బురఖా కావాలని అడిగినట్లు కూడా ఆమె వెల్లడించారు.ఆత్మహత్య చేసుకున్న రోజు సాయంత్రం 5:30 గంటలకు సౌజన్య ఫోన్ చేసి రమ్మని పిలిచిందని, అయితే కేరళలో విద్యార్థుల కార్యక్రమానికి వెళ్లాల్సి ఉండటంతో సాదిక్ తన అకాడమీకి వెళ్లాడని నూర్జహాన్ తెలిపారు. నూకరాజు కుటుంబానికి చెందిన ఆస్తులు గానీ, బంగారం గానీ తమ వద్ద లేవని, తమ బ్యాంకు పాస్‌బుక్‌లు, ఆధార్ కార్డులను పోలీసులకు అప్పగించామని ఆమె స్పష్టం చేశారు.కాగా, ఏఈ నూకరాజు, ఆయన భార్య మీనా, కుమార్తె సౌజన్య ఇటీవల రాజమహేంద్రవరం వద్ద గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. బాలుడు రియాన్ష్ ఒక్కడే ఈ ఘటన నుంచి బయటపడ్డాడు. గోదావరిలో మునిగిపోతున్న అతడిని మత్స్యకారులు కాపాడారు. సాదిక్ వేధింపులు, బ్లాక్‌మెయిల్ కారణంగానే తాము చనిపోతున్నట్లు వారు రాసిన లేఖలు కలకలం రేపాయి. ఈ కేసులో పోలీసులు సాదిక్‌ను ఉత్తరప్రదేశ్‌లోని మీరఠ్‌లో అరెస్టు చేసి విచారణ జరుపుతున్నారు. తాజాగా ఆయన తల్లి చేసిన వ్యాఖ్యలతో ఈ కేసుకు సరికొత్త కోణం తోడైంది.

# అమరావతి శాసనసభ భవనానికి ప్రపంచస్థాయి రూపకల్పన

### నార్మన్ ఫోస్టర్స్ అండ్ పార్టనర్స్‌తో కీలక చర్చలు

ప్రజాభూమి ప్రతినిధి-అమరావతి



అమరావతిలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించనున్న గవర్నమెంట్ కాంప్లెక్స్‌లోని శాసనసభ భవనాన్ని ప్రపంచస్థాయి ప్రమాణాలతో, ఆధునిక వాస్తుశిల్పం-తెలుగు సంస్కృతి సమ్మేళనంగా, రాష్ట్ర ప్రజాస్వామ్య వైభవానికి ప్రతీకగా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగా శాసనసభ భవన డిజైన్, నిర్మాణ ప్రణాళిక, ఇంటీరియర్ డిజైన్, ఆధునిక సౌకర్యాలు, సాంకేతిక మౌలిక వసతులు, భద్రతా ప్రమాణాలు, సుస్థిర నిర్మాణ విధానాలు, భవిష్యత్ అవసరాలు తదితర అంశాలపై ప్రముఖ అంతర్జాతీయ ఆర్కిటెక్చర్ సంస్థ నార్మన్ ఫోస్టర్స్ అండ్ పార్టనర్స్ ప్రతినిధుల బృందంతో రాష్ట్ర సచివాలయంలో బుధవారం ఉన్నతస్థాయి సమావేశం జరిగింది.ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ఆంధ్రప్రదేశ్ శాసన వ్యవస్థ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర, Foster + Partners Partner and Architect Pedro Haberbosch, సంస్థ ప్రతినిధులతో పాటు సీఆర్‌డీఏ అడిషనల్ కమిషనర్ అభిషేక్ కుమార్, సీఆర్‌డీఏ చీఫ్ ఇంజనీర్ ఏ.వి. రావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శాసనసభ భవనం ఆంధ్రప్రదేశ్ చరిత్ర, సంస్కృతి, కళా వారసత్వం, ప్రజాస్వామ్య స్ఫూర్తి, ఆధునిక అభివృద్ధి ఆకాంక్షలను ప్రతిబింబించేలా రూపకల్పన చేయడంపై విస్తృతంగా చర్చించారు. ఆధునిక వాస్తుశిల్ప సౌందర్యంతో పాటు, భవనం వినియోగించే ప్రతి వర్గానికి సౌకర్యవంతంగా, సమర్థవంతంగా ఉండేలా నిర్మాణ ప్రణాళిక రూపొందించాలని అభిప్రాయపడ్డారు. శాసనసభ సముదాయంలో ముఖ్యమంత్రి ఛాంబర్, శాసనసభ స్పీకర్ ఛాంబర్, డిప్యూటీ స్పీకర్ ఛాంబర్, శాసన వ్యవస్థ సెక్రటరీ జనరల్ కార్యాలయం, బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశ మందిరం, మంత్రులు మరియు శాసనసభ్యుల కార్యాలయాలు, వివిధ శాసనసభ కమిటీల సమావేశ మందిరాలు తదితర విభాగాలను సమగ్రంగా ఏర్పాటు చేసే అంశాలపై చర్చించారు.అదేవిధంగా ప్రధాన సభా మందిరం, కమిటీ హాళ్లు, కాన్ఫరెన్స్ రూమ్స్, శాసనసభ్యుల లాబీలు, ప్రోటోకాల్ ప్రాంతాలు, మీడియా సెంటర్, ప్రెస్ కాన్ఫరెన్స్ హాల్, మీడియా వర్క్‌స్టేషన్లు, మీడియా బ్రీఫింగ్ సదుపాయాలు, సందర్శకుల గ్యాలరీలు, పబ్లిక్ లాంజ్‌లు, విజిటర్స్ రిసెప్షన్ ప్రాంతాలు వంటి కీలక సౌకర్యాలను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రూపొందించడంపై ప్రతినిధులతో అభిప్రాయాలు పంచుకున్నారు. శాసనసభ కార్యకలాపాలను ఆధునిక పద్ధతుల్లో నిర్వహించేందుకు ఆడియో-విజువల్ వ్యవస్థలు, డిజిటల్ ఓటింగ్, ఎలక్ట్రానిక్ డిస్‌ప్లేలు, ఆధునిక కమ్యూనికేషన్ నెట్‌వర్క్, లైవ్ టెలికాస్ట్, బ్రాడ్‌కాస్టింగ్ సదుపాయాలు, డిజిటల్ శాసన వ్యవస్థలు వంటి సాంకేతిక మౌలిక వసతులను సమగ్రంగా ఏర్పాటు చేయడంపై దృష్టి సారించారు. ప్రజాప్రతినిధులు, మంత్రులు, అధికారులు, మీడియా ప్రతినిధులు, సందర్శకుల రాకపోకలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక ప్రవేశ మార్గాలు, ప్రోటోకాల్ మూవ్‌మెంట్, యాక్సెస్ కంట్రోల్, భద్రతా జోన్లు, పార్కింగ్, డ్రాప్-ఆఫ్, పికప్ ప్రాంతాలు, అత్యవసర నిష్క్రమణ మార్గాలు, ఫైర్ అండ్ లైఫ్ సేఫ్టీ వ్యవస్థలు వంటి అంశాలను డిజైన్‌లో సమర్థవంతంగా సమన్వయం చేయాలని చర్చించారు.అంతర్గత రూపకల్పనలో సభా మందిరం, ముఖ్యమంత్రి మరియు స్పీకర్ ఛాంబర్లు, మంత్రులు--శాసనసభ్యుల కార్యాలయాలు, దీూజ సమావేశ మందిరం, ఇతర కమిటీ హాళ్లు, మీడియా సెంటర్ తదితర విభాగాలకు తగిన గౌరవం, సౌకర్యం, కార్యాచరణ సామర్థ్యం కల్పించడంతో పాటు, తెలుగు సంస్కృతి, కళలు, శిల్పకళ, చారిత్రక వారసత్వాన్ని ఆధునిక వాస్తుశిల్పంతో మేళవించేలా ఇంటీరియర్ డిజైన్ రూపొందించడంపై ప్రత్యేకంగా చర్చించారు.అన్ని వర్గాల ప్రజలకు సులభమైన వినియోగాన్ని కల్పించేలా Universal Accessibility ప్రమాణాలు, ర్యాంపులు, లిఫ్టులు, ఆధునిక సానిటేషన్ సదుపాయాలు, సులభమైన అంతర్గత రాకపోకల మార్గాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అదే సమయంలో సహజ కాంతి-గాలి ప్రసరణ, నీటి సంరక్షణ, వర్షపు నీటి నిర్వహణ, పర్యావరణహిత నిర్మాణ విధానాలు, గ్రీన్ బిల్డింగ్ ప్రమాణాలు వంటి సుస్థిరత అంశాలను కూడా డిజైన్‌లో అంతర్భాగం చేయాలని చర్చించారు.భద్రతకు సంబంధించి జజుఎ నిఘా, యాక్సెస్ కంట్రోల్, ఇంటిగ్రేటెడ్ సెక్యూరిటీ మేనేజ్‌మెంట్, కమాండ్ అండ్ కంట్రోల్ వ్యవస్థలు, అత్యవసర పరిస్థితుల నిర్వహణ, ఫైర్ సేఫ్టీ తదితర ఆధునిక వ్యవస్థలను సమగ్రంగా ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని సమావేశంలో వివరించారు.అమరావతిని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దే లక్ష్యంలో భాగంగా, శాసనసభ భవనం కేవలం పరిపాలనా నిర్మాణంగా కాకుండా రాష్ట్ర ప్రజాస్వామ్య స్ఫూర్తికి, తెలుగు సంస్కృతి-వారసత్వానికి, ఆధునిక ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ఆకాంక్షలకు చిరస్థాయి ప్రతీకగా నిలిచేలా నిర్మాణ ప్రణాళికను ముందుకు తీసుకెళ్లాలని సమావేశంలో దృష్టి సారించారు.ప్రజాస్వామ్యానికి ప్రతీకగా... తెలుగు సంస్కృతికి అద్దంగా... ఆధునిక ఆంధ్రప్రదేశ్ ప్రగతికి చిరునామాగా... అమరావతి శాసనసభ భవనం రూపుదిద్దుకునేలా సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని సమావేశంలో పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు.

## 31వ రోజూ విజయవంతంగా కొనసాగిన 'ఇంటింటికీ తెలుగుదేశం-2026'

- 86.24 లక్షల ఇళ్లకు చేరుకున్న 'ఇంటింటికీ తెలుగుదేశం'
- 2,31,918 ఇళ్లను సందర్శించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు
- ప్రజా భాగస్వామ్యంతో మరింత విస్తృతంగా కొనసాగుతున్న 'ఇంటింటికీ తెలుగుదేశం'

ప్రజాభూమి ప్రతినిధి-అమరావతి

కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు... ప్రభుత్వ పనితీరుపై ప్రజల స్పందనను నేరుగా తెలుసుకునేందుకు తెలుగు దేశం పార్టీ నిర్వహిస్తున్న "ఇంటింటికీ తెలుగు దేశం- 2 ఏళ్ల నమ్మకం- అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమం 31వ రోజూ రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగింది. నేడు రాష్ట్రవ్యాప్తంగా 2,31,918 ఇళ్లను టీడీపీ నాయకులు, కార్యకర్తలు సందర్శించారు. దీంతో కార్యక్రమం ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటి వరకు మొత్తం 86.24 లక్షల ఇళ్లను పార్టీ శ్రేణులు సందర్శించాయి. ప్రతి గడపకు వెళ్లి ప్రతి కుటుంబాన్ని ప్రత్యక్షంగా కలిసి... వారికి అందుతున్న ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను వివరిస్తూ రైతులు, మహిళలు, యువత, పేదలు, మధ్యతరగతి వర్గాలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఆయా కుటుంబాలకు తెలియజేస్తున్నారు. అదే సమయంలో ప్రజల సమస్యలు, అభిప్రాయాలను నేరుగా తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుండటంతో 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం మరింత ఉత్సాహంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజలు కూడా పెద్ద ఎత్తున భాగస్వామ్యమవుతున్నారు.

## 11 విమానాశ్రయాల అభివృద్ధికి పీపీపీ

ప్రజాభూమి ప్రతినిధి-న్యూఢిల్లీ

దేశంలో విమాన ప్రయాణికుల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతున్న సంగతి తెలిసిందే. అందుబాటు ధరల్లో ప్రయాణాలు చేసే అవకాశం కల్పించడం, పెరుగుతున్న ఆదాయం, బిజీ షెడ్యూల్స్ ఏదైనా కారణం కావొచ్చు కాలం గడుస్తున్న కొద్దీ విమానాశ్రయాల్లో రద్దీ ఎక్కువగా ఉంటోంది. ఈ నేపథ్యంలోనే పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా విమానాశ్రయాల్లో మౌలిక వసతుల్ని మరింత అభివృద్ధి చేయడంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా తిరుపతి, వారణాసి సహా మొత్తం 11 విమానాశ్రయాల్ని ప్రభుత్వ- ప్రైవేట్ భాగస్వామ్య విధానంలో ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు ప్రతిపాదన సిద్ధమైంది. ఆగస్ట్ 4న జరిగిన పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ అప్రైజల్ కమిటీ సమావేశంలో ఈ ప్రతిపాదనకు సూత్రప్రాయంగా ఆమోదం లభించింది. సుమారు 50 ఏళ్ల రాయితీ కాలానికి ప్రైవేట్ ఆపరేటర్లకు ఈ ఎయిర్‌పోర్టుల్ని అప్పగించాలని కేంద్రం యోచిస్తోంది.ప్రభుత్వ అంచనాల ప్రకారం ఈ 11 విమానాశ్రయాల అభివృద్ధి, విస్తరణ కోసం ప్రైవేట్ సంస్థలు దాదాపు రూ. 8622 కోట్ల మేర పెట్టుబడుల్ని పెట్టాల్సి ఉంటుందని తెలుస్తోంది. ఈ విమానాశ్రయాల్ని మొత్తం 5 బండిల్స్‌గా విభజించి, ప్రతి బండిల్‌ను ఒక ప్రైవేట్ సంస్థకు అప్పగించనున్నారు. దీంట్లో భువనేశ్వర్- హుబ్బళ్లి బండిల్‌కు అన్నింటికంటే ఎక్కువగా రూ. 2725 కోట్ల పెట్టుబడి అవసరమవుతుందని అంచనా. వారణాసి- గయా- కుషీనగర్ బండిల్‌కు రూ. 2467 కోట్లు, రాయ్‌పూర్-ఔరంగాబాద్‌కు రూ. 1496 కోట్ల పెట్టుబడి పడుతుందని తెలుస్తోంది. ఇక తిరుపతి-తిరుచిరాపల్లి ఒక బండిల్‌లో ఉండగా వీటి విస్తరణకు రూ. 1411 కోట్లు పడుతుందని అంచనా వేస్తున్నారు. చివరగా అమృత్‌సర్-కాంగ్రా బండిల్‌కు రూ. 523 కోట్ల పెట్టుబడి అవసరమవుతుంది.

# కోనసీమ మత్స్యకారుల ఆచూకీ లభ్యతపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం

- స్వస్థలాలకు చేరేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం
- మత్స్యకారుల ఆచూకీ కోసం నిరంతరం శ్రమించిన అధికార యంత్రాంగానికి సీఎం అభినందనలు

ప్రజాభూమి ప్రతినిధి-అమరావతి




కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఓడలరేవు నుంచి సముద్రంలో చేపల వేటకు వెళ్లి ఆచూకీ కోల్పోయిన ఏడుగురు మత్స్యకారులు పశ్చిమ బెంగాల్ తీరంలో సురక్షితంగా బయటపడ్డారు. పడవతో పాటు ఆచూకీ కోల్పోయిన ఏడుగురిలో అంతా సురక్షితంగా ఉండడంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. మత్స్యకారుల ఆచూకీ తెలుసుకునేందుకు నిరంతరం శ్రమించిన గాలింపు బృందాలకు, అధికార యంత్రాంగానికి ఆయన ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ఈ నెల 3వ తేదీన ఓడలరేవు ఫిష్ ల్యాండింగ్ సెంటర్ నుంచి ఏడుగురు మత్స్యకారులతో సముద్రంలోకి వెళ్లిన బోటు సాంకేతిక లోపంతో పనిచేయక, గాలులకు వేరే ప్రాంతానికి కొట్టుకుపోయింది. నిర్ణీత గడువు దాటినా తిరిగి రాలేదనే విషయం తెలిసిన వెంటనే సీఎం చంద్రబాబు... దీన్ని అత్యంత ప్రాధాన్య అంశంగా పరిగణించాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. స్వయంగా మంత్రులను పంపి గాలింపును పర్యవేక్షించారు. గల్లంతైన మత్స్యకారుల ఆచూకీ కోసం ఏమాత్రం ఆలస్యం చేయకుండా అన్ని మార్గాల ద్వారా గాలింపు చర్యలు చేపట్టాలని మత్స్యశాఖ అధికారులను ఆదేశించారు. ఘటనపై సిఎం మూడు సార్లు సమీక్షించి రెస్క్యూ ఆపరేషన్‌కు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకున్నారు. ఏ మాత్రం నిరాశ చెందకుండా సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాలని సూచించారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు నేవీ, కోస్ట్ గార్డ్, సెంట్రల్ మెరైన్ విభాగాలతో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం సంప్రదింపులు జరిపింది. కోనసీమ తీరం నుంచి పశ్చిమ బెంగాల్ తీరం వైపు వెళ్లి ఉండొచ్చనే అంచనాతో పశ్చిమ బెంగాల్ కోస్ట్ గార్డ్ విభాగాలను, అక్కడ స్థానికంగా ఉన్న శంకర్‌పూర్ ఫిషింగ్ హార్బర్ మత్స్యకారులను అప్రమత్తం చేశారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ విభాగాల సహకారాన్ని కూడా తీసుకున్నారు. అన్ని ప్రయత్నాలు ఫలించి శంకర్‌పూర్ సమీపంలో బోటును, అందులోని ఏడుగురు మత్స్యకారులను రక్షించగలిగారు. అలాగే మత్స్యకారుల ఆచూకీ లభ్యమైన వెంటనే ఆ వివరాలను వారి కుటుంబ సభ్యులకు తెలిపారు. సురక్షితంగా ఒడ్డుకు చేరిన మత్స్యకారులను స్వస్థలాలకు తీసుకువచ్చేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను సిఎం ఆదేశించారు.